పోలవరం నిర్వాసితులను ముంచేశారు!
- గ్రామాల నుండి బలవంతంగా తరలించారు
- పార్లమెంటు స్టాండింగ్ కమిటీ నివేదిక
- బాధితుల్లో అత్యధికులు గిరిజనులే అని వెల్లడి
2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 136 | విజయవాడ, శనివారం 20 డిసెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 20 December 2025 | Rs



తిలక్ వర్మ, పాండ్యా విధ్వంసం
- చివరి మ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- టి20 సిరీస్ టీమిండియా కైవసం
8

'ఉపాధి' నిర్వీర్యం సహించం

రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

- పలు జిల్లాల్లో మౌనదీక్షలు
- కళ్లకు గంతలు, నోటికి నల్ల రిబ్బన్లతో నిరసనలు
- గాంధీ విగ్రహాలకు వినతులు
- 'ఉపాధి' ఊపిరి తీయొద్దు : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- యంత్రాంగం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ విజి - జిఆర్ఎఎం జి'గా పేరు మార్చడంపైనా, కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలపైనా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. మౌనదీక్షలు, వివిధ రూపాల్లో నిరసన తెలిపారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఉపాధి హక్కును రద్దు చేసేందుకు కేంద్రం చేస్తోన్న కుట్రలను ఉపాధి కార్మికులు తీవ్రంగా ఖండించారు. సిపిఎం ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమాల్లో సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన ఆర్ఎస్ఎస్ గాడ్సే వారసులైన నేటి పాలకులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి ఆ చట్టం ఊపిరిని తీశారని తెలిపారు. రామ్ జి పేరుతో పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ఎందుకు పెట్టలేకపోతున్నారని కేంద్రాన్ని నిలదీశారు. 2005లో యుపిఎ ప్రభుత్వ హయాంలో వామపక్ష ఎంపీల ఒత్తిడితోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని, గ్రామీణ పేదలకు పని దినాలు గ్యారెంటీ కల్పించబడ్డాయని గుర్తుచేశారు. 18 ఏళ్లుగా ఈ చట్టం అమలులో ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీకి నిధులు కేటాయింపు తగ్గించడంతోపాటు పని దినాలను గ్యారెంటీ లేకుండా చేసిందన్నారు. విజి – జిఆర్ఎఎం జి'గా పేరు మార్చి 125 రోజులు పని దినాలు పెంచుతున్నామని, ఇది గొప్ప పథకమని బిజెపి అవాస్తవాలు చెబుతోందని తెలిపారు. కేంద్రం వాటాగా 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉండగా, దానిని 60 శాతానికి కుదించి మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలే భరించాలని చెప్పడమంటే ప్రస్తుత చట్టానికి తూట్లు పొడవడమేనని వివరించారు. గ్రామీణ పేదలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దీనికి నిధులు కేంద్రమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి, కె.ప్రభాకరరెడ్డి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి, బి పద్మ పాల్గొన్నారు.

అనకాపల్లిలో మున్సిపల్ కార్యాలయం వద్దగల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మిగతా 7లో



విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న వి.శ్రీనివాసరావు తదితరులు

జిల్లాకు 200 కొత్త పింఛన్లు

- ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్లకు ఎంపిక చేసేందుకు అనుమతి
- 2 రోజుల్లో ఉత్తర్వులు!

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారికి నూతనంగా ఫించన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. పింఛన్ల మంజూరు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు అత్యధికంగా అందుతున్నట్లు జిల్లాల కలెక్టర్ల సమీక్షా సమావేశంలో సిఎం దృష్టికి పలువురు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రతి జిల్లాలో పింఛను అత్యవసరం అని భావించే వారిని గుర్తించి ఒక్కో జిల్లాకు 200 పింఛన్లు మంజూరు చేయాలని కలెక్టర్లకు సిఎం సూచించినట్లు తెలిసింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు, కలెక్టర్లు కలిసి దరఖాస్తులపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని సిఎం సూచించినట్లు సమాచారం. నూతన పింఛన్ల మంజూరులో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కేన్సర్ రోగులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టంగా పేర్కొన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. నూతన పింఛన్లు ఉగాది నుంచి అమల్లోకి వచ్చేలా అభ్యర్థుల ఎంపిక చేసేందుకు కలెక్టర్లు కార్యాచరణ సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం.

అప్రకటిత ఎమర్జెన్సీ కంటే ప్రమాదం
- బిజెపి పాలనపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
2

ఆర్థిక సాయం చేయండి

- నల్లమల సాగర్‌కు చేయూత నివ్వండి
- కేంద్ర మంత్రులకు సిఎం విజ్ఞప్తి



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలని, పెండింగ్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమైనారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన చంద్రబాబు కరవు పీడిత ప్రాంతాల దాహార్తిని తీర్చేందుకు, సాగునీటి అవసరాల కోసం గోదావరి వరద జలాల మళ్లింపు కోసం చేపట్టే పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. పూర్వోదయతో గ్రోత్ ఇంజన్‌గా ఏపి మారనుందని, విద్య, నైపుణ్యాకల్పన, వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, హౌసింగ్, రహదారులు, సాగునీటి ప్రాజెక్టుల లాంటి కీలకమైన రంగాల్లో పూర్వోదయ నిధులు అందించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. సాస్కీ కింద మంజూరైన వివిధ ప్రాజెక్టులను సత్వరం చేపట్టాలని కోరారు. విశాఖలో యూనిటీమాల్ నిర్మాణం, అఖండ గోదావరి కింద చేపట్టిన హేవ్ లాక్ బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు, గండికోట పర్యాటక ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో మూడు వర్కింగ్ విమెన్ హాస్టళ్ల నిర్మాణాల పూర్తికి నిధులివ్వాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్ల ఆర్థిక సహకారం అవసరమని అన్నారు..కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించా లని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు.

పోలవరం ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి పెండింగులో ఉన్న అనుమతులు వెంటనే వచ్చేలా చూడాలని కోరారు.వంశధార నది వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుల అమలు ఇంకా పూర్తిగా జరగడం లేదని తెలిపారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం శ్రీకాకుళం జిల్లాలోని కరువు ప్రాంతాల నీటి అవసరాలకు అత్యవసరమని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచాలని భావిస్తోందని, దీనికి సంబంధించి భూసేకరణకు కూడా సిద్ధమైందని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం దీనిపై ముందుకు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం నిలువరించాలని చంద్రబాబు కోరారు.కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు విశాఖ, విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులను ఆమోదించాలని కోరారు. కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్‌ను నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు, ఎపిలో సహజ వాయువు, ఎల్ఎన్‌జి రంగంలోని కంపెనీలు పెట్టుబడులు మిగతా 7లో



పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్ల జాతీయ సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

సమానత్వ లక్ష్యాన్ని సాధించాలి

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల సదస్సులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అవకాశాల్లో సమానత్వం అనే ఆదర్శ భావాన్ని అనుసరించడమే కాకుండా, ఫలితాల్లోనూ సమానత్వమనే లక్ష్యాన్ని సాధించేందుకు శాయశక్తులా కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రాజ్యాంగంలో సేవలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల విధి నిర్వహణ గురించే ప్రత్యేకంగా ప్రస్తావించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలంలోని రామోజీ ఫిల్మిం సిటీలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పబ్లిక్ సర్వీస్ చైర్‌పర్సన్ల 26వ జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాష్ట్రపతి ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంతోపాటు, హోదాల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని సాధించేందుకు రాజ్యాంగ ఆదర్శాలను అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులను, వారికి కల్పించే అవకాశాలను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా పేర్కొన్నారని, ప్రజా సంక్షేమాన్ని పెంపొందించేందుకు ఆదేశిక సూత్రాల్లో సామాజిక వ్యవస్థ ప్రాధాన్యత గురించే నొక్కి చెప్పారని గుర్తు చేశారు. ఈ సూత్రం పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు మార్గదర్శకంగా నిలుస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, టిజిపిఎస్‌సి చైర్‌పర్సన్ బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.

సమైక్య ప్రతిఘటనతోనే కార్మిక హక్కుల పరిరక్షణ

లేబర్ కోడ్‌లపై జాతీయ సదస్సులో ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపు

తిరువనంతపురం : కార్మిక హక్కులకు తూట్లు పొడుస్తున్న లేబర్ కోడ్‌లను రైతులు, కార్మికులు సంఘటితంగా ప్రజాస్వామ్య రీతిలో ప్రతిఘటించాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపునిచ్చారు. ఈ పోరాటం భవిష్యత్ తరాల కోసమని, భారతదేశాన్ని ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా నిలబెట్టడానికని ఆయన నొక్కిచెప్పారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఏర్పాటు చేసిన కార్మిక సదస్సులో విజయన్ ప్రసంగించారు. కొత్త లేబర్ కోడ్‌లు కార్మిక వ్యతిరేకమైనవని, భారతదేశంలో ఇప్పటివరకు వున్న కార్మిక అనుకూల వాతావరణానికి ముప్పు అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, కార్మికుల హక్కులను వ్యవస్థాగతంగా బలహీనపరుస్తున్నాయని అన్నారు. సాంకేతికత, ఉత్పత్తిలో వేగంగా వస్తున్న మార్పులను అభివృద్ధిగా చూపిస్తున్నారని, కానీ ఈ మార్పుల వల్ల నిజంగా ఎవరు లబ్ధి పొందుతున్నారనేదే ఇక్కడ నిజమైన ప్రశ్న అని ఆయన అన్నారు. విధానాల వల్ల సామాన్యుల జీవితాలు మెరుగవుతున్నాయా లేక కేవలం కార్పొరేట్ లాభాలు మాత్రమే పెరుగుతున్నాయా అన్న అంశాన్ని బట్టి వాటిని నిర్ణయించాల్సి వుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న వైఖరితో కార్మిక హక్కులు నెమ్మదిగా తుడిచిపెట్టుకుపోవడానికి, అలాగే సామాజిక సంక్షేమం, ఉపాధి భద్రత నుంచి దృష్టి మళ్లడానికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా హేతుబద్ధమైన, సంఘటితమైన రీతిలో అసమ్మతిని వ్యక్తం చేయడం ప్రజాస్వామిక సమాజం బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. ఉపాధి భద్రతను, సామాజిక రక్షణను నిర్లక్ష్యం చేసే అభివృద్ధి నమూనాలు స్థిరంగా కొనసాగలేవని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధిని జీవిత ప్రమాణాల్లో మెరుగుదల ద్వారా లెక్కించాలని, ఉత్పత్తి మిగతా 7లో



లేబర్ కోడ్‌లపై సదస్సులో మాట్లాడుతున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

'ఉపాధి' విధ్వంసం చారిత్రక తప్పిదం
- చట్టాన్ని కొనసాగించాలి
- రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపొద్దు
- అంతర్జాతీయ ప్రముఖుల బహిరంగ లేఖ
7

ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు


ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల షెడ్యూల్‌లో 2026 మార్చి 3వ తేదీన నిర్వహించాల్సిన మ్యాథ్స్ పేపర్-2, సివిక్స్ పేపర్-2 పరీక్షలను మార్చి 4వ తేదీన నిర్వహించనున్నట్లు పి రంజిత్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష షెడ్యూల్‌లో 2026 మార్చి 20న నిర్వహించాల్సిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలను మార్చి 21వ తేదీన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షల షెడ్యూల్‌లో మార్పులను గమనించాలని కోరారు.

జనవరిలో జాబ్ కేలండర్
- మంత్రి లోకేష్
2

ఇదేం తీరు?

- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానమివ్వని ప్రధాని
- అర్ధాంతరంగా ముగిసిన పార్లమెంట్ సమావేశాలు
- రవీంద్రుడిపై సెటైర్లు.. నెహ్రూపై అక్కసు
- యథాప్రకారం విదేశీ టూర్లకు మోడీ



శుక్రవారం లోక్‌సభలో ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష సభ్యులు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు అర్ధాంతరంగా ముగిసాయి. ఈనెల 1 నుంచి 19వ తేదీ వరకు జరిగిన ఈ సమావేశాల్లో కేంద్రప్రభుత్వం ప్రతిపక్షాల ఆందోళనల్ని పట్టించుకోకుండా తాను అనుకున్నది... కోరుకున్నది చేసుకొని సభను వాయిదా వేసుకొని వెళ్లిపోయింది. ఈ దఫా లోక్‌సభ సమావేశాల్లో పక్కా ఆర్ఎస్ఎస్ అజెండా అమల్లోకి తెస్తున్నట్టు స్పష్టమైంది. దీనికి 'వందేమాతరం' గీతం 150 ఏళ్ల పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని, పార్లమెంటులో దీనిపై ప్రత్యేక చర్చను ప్రభుత్వం చేపట్టింది. ఆ గీత రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్‌ను అవమానపరిచేలా బిజెపి సభ్యులు సభలో వ్యాఖ్యలు చేశారు. స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ 'బాబు రవీంద్ర' అని వ్యాఖ్యలు చేసి, ఆ తర్వాత మరో సభ్యుడు అభ్యంతరం చెప్పడంతో 'తప్పు'ను సరిదిద్దుకుంటున్నానని చెప్పుకొచ్చారు. వందేమాతరంపై చర్చ సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధాని మోడీ నేతృత్వంలో బిజెపి సభ్యులు తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాల ప్రదర్శన ఆయా సభ్యుల వ్యాఖ్యల్లో స్పష్టంగా కనిపించింది. అదే సమయంలో లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన పలు బిల్లులపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు, అభ్యంతరాలు వ్యక్తంచేశాయి. దీన్ని అధికార బిజెపి పట్టించుకోలేదు. తామనుకున్న ఎజెండాను పార్లమెంటులో ముగించుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారు. యథాప్రకారం ప్రధాని మోడీ పార్లమెంటు సమావేశాలు జరిగే సమయంలో విదేశీ పర్యటనలకు వెళ్లారు. బీమారంగంలో వందశాతం విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పిస్తూ కేంద్రప్రభుత్వం తెచ్చిన బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. సభలో నిరసనల మధ్యే ఈ బిల్లును కేంద్రం ఆమోదించుకుంది. దేశవ్యాప్తంగా బీమా ఉద్యోగులు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నా, కేంద్రం పట్టించుకోలేదు. విద్యుత్ సవరణ చట్టం-2025ను పార్లమెంటు ఎజెండా జాబితాలో పెట్టినా, విద్యుత్ ఉద్యోగుల అల్టిమేటంతో ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. దేశ భద్రతకు సంబంధించిన అణుశక్తి రంగానికి సంబంధించిన సవరణ బిల్లుకు కూడా మోడీ ప్రభుత్వం ఆమోదం తెలుపుకుంది. ఈ బిల్లు ద్వారా దేశ రక్షణరంగంలోకి ప్రయివేటు పెట్టుబడుల్ని ఆహ్వానించేందుకు మార్గం సుగమం అయ్యింది.

గ్రామీణ పేదలపై కక్షసాధింపు

అన్నింటికీ మించి గ్రామీణ పేదలపై కేంద్రం కక్షకట్టింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, ప్రభుత్వ స్పాన్సర్డ్ స్కీంగా మారుస్తూ చట్ట సవరణ చేశారు. ఈ నిర్ణయం మిగతా 7లో

ప్రాంతీయ భాషలను దెబ్బతీస్తే ఉపేక్షించం

- ప్రకాష్‌రాజ్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో



ప్రాంతీయ భాషలపై దాడులు జరుగుతున్నాయని, దక్షిణాది భాషలను దెబ్బతీసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కళల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'దక్షిణ భారత భాషలు-గుర్తింపు, రాజకీయాలు' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశంలో అనేక భాషలు, విభిన్న ప్రాంతాలు, భిన్న మతాలు ఉన్నప్పటికీ గొప్ప ఐక్యత ఉందన్నారు. అయితే, కొందరు తమదే పురాతన భాష, తమదే గొప్పదన్న భావనతో ఇతర భాషలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ ధోరణిని ఐక్యంగా ఖండించాలని పిలుపునిచ్చారు.

డిజిటల్ అరెస్ట్ కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లాలో రిటైర్డు ప్రధాన ఉపాధ్యాయురాలిని డిజిటల్ అరెస్టు పేరుతో మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్‌పి వకుల్ జిందాల్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరానికి పాల్పడిన సింహదాడి సాయి శ్రీనివాస్ (పార్వతీపురం జిల్లా), మోహిత్ శిఖర్వార్ (ఆగ్రా, ఉత్తరప్రదేశ్), కారే స్టీవెన్ (అనకాపల్లి జిల్లా), పొదల మోహన్ (నెల్లూరు టౌన్)ను అరెస్టు చేశామని తెలిపారు. కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మూరు గ్రామానికి చెందిన మోపర్తి మేరీ మంజుల వాణి ప్రభుత్వ పాఠశాలలో హెడ్ మాస్టర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. పెన్షన్ మొత్తాన్ని ఆమె తన బ్యాంక్ ఖాతాలో ఉంచారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న సైబర్ నేరగాళ్లు అక్టోబరు 23న ఫోన్ చేసి సిఐడి అధికారులమని చెబుతూ మానవ అక్రమ రవాణా కేసులో మీ పేరు ఉందని బెదిరించారు. రెండు దఫాల్లో రూ.42 లక్షలను ఆమె బ్యాంకు ఖాతా నుంచి వేర్వేరు ఖాతాలకు నిందితులు బదిలీ చేయించుకున్నారు. మోసపోయినట్టు గుర్తించిన మంజుల వాణి గత నెల 7న కాకుమాను పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నగదు విశాఖపట్నానికి చెందిన ఇంద్రప్రస్థ హాస్పిటల్ డైరెక్టర్ మరపు సురేష్ నాయుడు అకౌంట్‌కు బదిలీ అయినట్లు పోలీసులు గుర్తించారు. ఆ కోణంలో విచారణ చేయగా మరపు సురేష్ నాయుడు తన ఆర్థిక ఇబ్బందుల కారణంగా అక్రమంగా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇంటర్నెట్ ద్వారా కార్పొరేట్ అకౌంట్లను మ్యూల్ అకౌంట్లుగా ఉపయోగించి కమీషన్ తీసుకున్నట్లు వెల్లడైంది. హిందూపురానికి చెందిన లక్ష్మణ్ నెల్లూరుకు చెందిన మోహన్ ద్వారా కాకినాడకు చెందిన సింహదాడి సాయి శ్రీనివాస్, కారే స్టీవెన్‌లను పరిచయం చేసుకుని, వారి ద్వారా ఆగ్రాకు చెందిన మోహిత్ శిఖర్వార్ (టేకి) అనే వ్యక్తితో సంబంధాలు ఏర్పరుచుకొని ఈ అక్రమ లావాదేవీలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. మొత్తం ఈ కేసులో నలుగురు నిందితులను విజయవాడలో పోలీసులు అరెస్టు చేశారు. సమావేశంలో సౌత్ డిఎస్‌పి భానోదయ, సిఐ శ్రీనివాసరావు, నిస్సార్ బాషా పాల్గొన్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీ కంటే ప్రమాదం

బిజెపి పాలనపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశంలో ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి గెలవడం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, ఆ విజయగర్వంతో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, దాని స్థానంలో విబి-జిఆర్ఎఎం జి' బిల్లును తీసుకొచ్చిందని, మరోవైపు లేబర్ కోడ్స్‌తో కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ కంటే ప్రమాదకరంగా పాలన సాగిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విశాఖలో ఈ నెల 31 నుంచి జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు విశాఖ నగరానికి ఆయన శుక్రవారం విచ్చేశారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సిపిఎం విశాఖ జిల్లా ప్లీనంలో శ్రీనివాసరావు మాట్లాడారు. కొన్ని పుస్తకాలను బిజెపి ఇప్పటికే నిషేధించిందని, సాహిత్యం, కళలు, భావ ప్రకటనా స్వేచ్ఛపై సోషల్ మీడియా ద్వారా దాడులను పెంచిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్ ఎన్నికల్లో 69 లక్షల ఓటర్లను తొలగించి కొత్తగా 22 లక్షల మందిని చేర్పించడం ద్వారా బిజెపి లబ్ధిపొందిందన్నది దేశం అంతటికీ తెలుసన్నారు. ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోందని, ముఖ్యంగా అమెరికా డాలర్‌కు విలువ పడిపోతున్న దశలో ప్రపంచంలోని పలు దేశాల ఆర్థిక వ్యవస్థలపై ట్రంప్ టారిఫ్‌లతో తెగబడడం కనిపిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఆసియా, యూరప్‌లు కూడా అమెరికా నుంచి జారిపోయాయన్నారు. తాజాగా వెనిజులా ఆయిల్, ఖనిజాలపై ఆధిపత్యం కోసం అమెరికా కల్లోల వాతావరణం సృష్టిస్తోందని తెలిపారు. క్యూబా, వెనిజులా మాదిరిగా ఎన్ని కష్టాలెదురైనా తిప్పికొడుతోందన్నారు.

ఈ కాలంలో అమెరికా అంటే మధ్యతరగతి ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, ఐటి సంస్థల నుంచి వేల సంఖ్యలో ఉద్యోగులను ట్రంప్ తొలగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 'కూటమి' పాలన పెట్టుబడుల సదస్సుల హంగామాతో నడుస్తోందన్నారు. ఆకాశంలో మబ్బులను చూసి వర్షం పడిపోతుందనే భ్రమలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. దేశీయంగా ఆర్థిక మందగమనం నడుస్తుండగా ఐటి కంపెనీలు ఎలా వస్తాయని శ్రీనివాసరావు ప్రశ్నించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ సైతం కుదేలైపోయిందన్నారు. ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకూ విశాఖలో శ్రామిక ఉత్సవ్ జరుగుతుందని, సినీ ప్రముఖులు ప్రకాష్‌రాజ్ లాంటి వారు హాజరవుతున్నారని తెలిపారు. ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ విశాఖలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వేదికపై సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, డి.రమాదేవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు, ఎవి.నాగేశ్వరరావు, ఎం.జగ్గునాయుడు, డాక్టర్ బి.గంగారావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఉన్నారు.



విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

జనవరిలో జాబ్ కేలండర్ : మంత్రి లోకేష్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

జనవరిలో జాబ్ కేలండర్‌ను విడుదల చేస్తామని ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్ర వరంలో ఆయన శుక్రవారం పర్యటించారు. రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాల, నన్నయ యూనివర్సిటీల్లో నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలో 'హలో లోకేష్' పేరుతో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీ పనిచేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ సాధించాలంటే పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ప్రముఖ ఐటి సంస్థ కాగ్నిజెంట్‌కు ఇటీవల శంకుస్థాపన చేశామని, వారు 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌తో పాటూ త్వరలో రిలయన్స్ డేటా సెంటర్ కూడా వస్తుందన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. 150 కేసులు వేసినా 150 రోజుల్లో డిఎస్‌సిని పూర్తి చేసి 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఆరు వేల మందిని కానిస్టేబుళ్లుగా నియమించామని తెలిపారు. విద్యార్థుల కోసం నైపుణ్యం పోర్టల్‌ను రూపొందిస్తున్నామన్నారు. ఇంటర్వ్యూలకు ప్రిపరేషన్, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉపాధి అవకాశాలు వంటి సమాచారం ఇందులో ఉంటుందన్నారు. సమాజంలో మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి కార్యకర్తలతో లోకేష్ సమావేశమయ్యారు.

గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ

- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు 12 రోజులపాటు జరగనున్నాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు. గోదావరి పుష్కరాలపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్యదర్శుల కమిటీ సమావేశం సచివాలయంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. పుష్కరాల ఏర్పాట్ల పర్యవేక్షణకు వైద్యారోగ్యశాఖ కమిషనరు వీరపాండియన్‌ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. గోదావరి నది అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రవేశించి ఏలూరు, తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల మీదుగా ప్రవహిస్తుందన్నారు. ఈ ఆరు జిల్లాల్లో వివిధ స్నాన ఘట్టాల వద్ద యాత్రికులు స్నానాలు ఆచరించేందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. పుష్కరాల జన సమూహాల నిరంతర పర్యవేక్షణకు ఆర్‌టిజిఎస్, ఐటి శాఖల ద్వారా సాంకేతికతను సిద్ధం చేయాలన్నారు.

జిల్లాల్లో ఇన్‌ఛార్జిగా జెసి స్థాయి అధికారి

పుష్కరాల నేపథ్యంలో ఏర్పాట్లకు సంబంధించి ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారిగా జాయింట్ కలెక్టరు స్థాయి అధికారిని నియమించాలని, ప్రతి జిల్లాకో డిపిఆర్‌ను సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు హరి జవహర్‌లాల్, వీరపాండియన్, రామచంద్రమోహన్, ప్రఖర్‌జైన్, శేషుబాబు, ద్వారకా తిరుమలరావు, మధుసూదన్‌రెడ్డి, విశ్వనాథన్, ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులను ముంచేశారు!

- గ్రామాల నుండి బలవంతంగా తరలించారు
- పార్లమెంటు స్టాండింగ్ కమిటీ నివేదిక
- బాధితుల్లో అత్యధికులు గిరిజనులే అని వెల్లడి



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'పోలవరం నిర్వాసితులను ప్రభుత్వాలు ముంచేశాయి. ఉద్దేశపూర్వకంగా ప్రాజెక్టులో నీటిని నిల్వచేసి నిర్వాసితులను ముంపునకు గురిచేశాయి. సహజ న్యాయసూత్రాల ప్రకారం ఏదైనా ప్రాజెక్టు నిర్మించాలంటే దానికి భూములు ఇచ్చిన నిర్వాసితులకు తొలిప్రాధాన్యతగా పునరావాసం, పునర్నిర్మాణం చేపట్టి అనంతరం ప్రాజెక్టు నిర్మించాలి. కానీ పోలవరంలో ముందు ప్రాజెక్టు నిర్మించారు. పునరావాసాన్ని నిర్లక్ష్యం చేశారు' అని గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది. ఈ మేరకు రూపొందించిన నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. ఈ నివేదికలో దిగ్భ్రాంతి కలిగించే అనేక విషయాలు ఉన్నాయి. 'ఆర్‌అండ్‌ఆర్ చట్టం 37-38 ప్రకారం నిర్వాసితులకు అన్ని సదుపాయాలు కల్పించి తరలించాల్సి ఉంది. తాగునీరు, డ్రైనేజీ, పాఠశాలలు, ఆస్పత్రులు వంటి సౌకర్యాలు కల్పించకముందే నిర్వాసితులను బలవంతంగా భయపెట్టి తరలించారు' అని తెలిపింది. అలాగే అన్ని సదుపాయాలు లేకుండా భూములు తీసుకోకూడదని ఉన్నా భూములు లాగేసుకున్నారని వెల్లడించింది, ఇప్పటికైనా వివరాలను ఆన్‌లైన్లో పెట్టాలని సిఫార్సు చేసింది. మొత్తం నిర్వాసితుల సంఖ్య 1,06,660 ఉంటే అందులో 56,504 కుటుంబాలు గిరిజనులవేనని కమిటీ ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఈ నివేదికలో అనేక విస్తుగొలిపే విషయాలు ఉన్నాయి. పునరావాసం అమల్లో తీవ్రలోపాలు ఉన్నాయని, 2024 నవంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు మొత్తంగా 53.47 శాతం, అందులో హెడ్‌వర్క్సు 74.27 శాతం, ప్రధాన డ్యామ్ పనులు 75.60 శాతం పూర్తయ్యాయని పేర్కొంది. అయితే భూసేకరణ, పునవారసం పనులు 22.66 శాతమే పూర్తయ్యాయని ప్రాజెక్టు నిర్మాణం చివరిదశకు చేరుకుంటున్న సమయంలో నిర్వాసితులకు న్యాయం చేయడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రాజెక్టు పరిధిలోని ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 371 ఆవాసాలు, 222 రెవెన్యూ గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, 1,06,660 కుటుంబాల్లో సగానికిపైగా 56,504 కుటుంబాలు గిరిజనులవేనని పేర్కొంది. 2013 భూ సేకరణ చట్టం 41-42 ప్రకారం గిరిజనులు భూమి కోల్పోతే వారికి సాగుభూమి ఇవ్వాలని ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు చేయలేదని పేర్కొంది. భూమి దొరకలేదనే పేరుతో బలవంతంగా నగదు అండగడుతున్నారని, స్వచ్ఛందంగా జరుగుతున్నట్లు కనిపించడం లేదని తెలిపింది.

నిర్వాసితుల గుర్తింపులోనూ అన్యాయం

వ్యక్తిగత సామూహిక హక్కులను గుర్తించకుండానే గ్రామసభలు నిర్వహించారని పేర్కొంది. ముఖ్యంగా పోడు భూములు సాగుచేసుకునేవారిని, భూమిలేని కూలీలను, మత్స్యకారులను నిర్వాసితుల జాబితాలో చేర్చడంలో అధికారులు విఫలమయ్యారని పేర్కొంది. భూముల ధరలను నిర్ధారించే సమయంలో పాత ధరలను పరిగణనలోకి తీసుకోవడంతో నిర్వాసితులకు అన్యాయం జరిగిందనీ నివేదిక తెలిపింది. దీనిలో సెక్షన్ 26-30 వరకూ ఉన్న నిబంధనలను ఏ మాత్రమూ పట్టించుకోలేదని తెలిపింది. భూమితోపాటు అందులో ఉన్న ఆస్తుల విలువనూ లెక్కగట్టలేదని తెలిపింది.

అర్జున్‌రెడ్డిని విచారించిన పోలీసులు

- అసభ్యకరమైన పోస్టులు పెట్టిన కేసులో నిందితుడు

ప్రజాశక్తి- గుడివాడ

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, వారి కుటుంబ సభ్యుల చిత్రాలను అసభ్యంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసిన కేసులో నిందితుడుగా ఉన్న వైఎస్ జగన్‌మోహనరెడ్డి బంధువు అర్జున్‌రెడ్డి శుక్రవారం విచారణ నిమిత్తం కృష్ణా జిల్లా గుడివాడ టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు హాజరయ్యారు. జగన్‌కు బాబాయి వరసయ్యే వైఎస్ ప్రకాష్‌రెడ్డి మనవడే ఈ అర్జున్‌రెడ్డి. గుడివాడ టూ టౌన్ సిఐ హనీష్ మాట్లాడుతూ గతేడాది అర్జున్‌రెడ్డిపై గుడివాడలో కేసు నమోదైందని తెలిపారు. ఆ కేసులో సోమవారం రాత్రి పోలీసుల నుండి నోటీసులు అందుకున్న అర్జున్‌రెడ్డి విచారణ నిమిత్తం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు హాజరైనట్లు చెప్పారు. ఇటీవల ఆయనకు 41 'ఎ' నోటీసులిచ్చామని, ఈ కేసు విషయమై ఆయనను విచారించామని తెలిపారు. తదుపరి విచారణ కొనసాగుతోందని సిఐ చెప్పారు. ఉమ్మడి కడప, పలు జిల్లాల్లో అర్జున్‌రెడ్డిపై కేసులు నమోదైనట్లు సమాచారం. గతంలో అర్జున్‌రెడ్డిని అరెస్ట్ చేసేందుకు గుడివాడ పోలీసులు ప్రయత్నించగా విదేశాలకు పరారు కావడంతో ఆయనపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ నెల ఎనిమిది తేదీ రాత్రి విదేశాల నుండి అర్జున్‌రెడ్డి తిరిగి రావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. మన రాష్ట్ర పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని సిఆర్‌పిసి సెక్షన్ కింద 41 'ఎ' నోటీసులు ఇచ్చాయి.

భవన నిర్మాణ ప్లాను ముసాయిదాకు తుది సవరణలు

- రూల్స్ విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ ప్లాన్‌లకు సవరణ చేసిన ప్రభుత్వం శుక్రవారం విధి విధానాలు ఖరారు చేసింది. ఈ ఏడాది అక్టోబరు 13న టౌన్‌ప్లానింగ్ భవన నిర్మాణాలకు సంబంధించిన ముసాయిదా విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై అభిప్రాయాలు, అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం తుది నిబంధనలు విడుదల చేసింది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ జిఓ విడుదల చేశారు. భవన నిర్మాణ ప్లాను 2017లో సెక్షన్ 2లోని సబ్‌సెక్షన్ 17 క్లాస్ హెచ్‌లో 24 మీటర్ల కంటే ఎత్తయిన భవనాలకు ఎనర్జీ కన్జర్వేషన్ అండ్ సస్టెయినబుల్ బిల్డింగ్ కోడ్ (ఇసిఎస్‌బిసి) నిబంధనలు వర్తింపజేయాలని పేర్కొన్నారు. నివాస భవనాలను ఎకోనివాస్ సంహిత (ఇఎన్ఎస్)కు అనుగుణంగా కోడ్‌లో చేర్చనున్నారని వివరించారు. అలాగే 24 మీటర్ల కంటే ఎత్తయిన భవనాలను కచ్చితంగా అగ్నిమాపకశాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. అనంతరమే అదనపు అంతస్తులకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తొమ్మిది మీటర్ల కంటే తక్కువ వెడల్పు ఉన్న రోడ్డులో 10 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో నిర్మాణాలకు అనుమతి ఇవ్వొచ్చని, అయితే అందులో ప్రభావిత స్థలాన్ని స్థానిక సంస్థకు గిఫ్ట్‌డీడ్ రూపంలో ఇవ్వాలని పేర్కొన్నారు. తొమ్మిది మీటర్ల కంటే ఎక్కువ వెడల్పు ఉన్న రోడ్లలో 15 మీటర్ల ఎత్తు వరకూ అనుమతులు ఇవ్వొచ్చని కొత్త నిబంధనల్లో తెలిపారు. టవర్‌లైన్లు ఉన్న స్థలాన్ని గ్రీన్‌బెల్టుగా మార్చాలన్నారు. 4 వేల చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న భవనాలు ఎపిఇఎన్ఎస్ నిబంధనలు వర్తింపజేయాలని పేర్కొన్నారు. ఆక్యుపెన్సీ ధ్రువపత్రం తీసుకోవాలంటే ఎపిఇఎన్ఎస్ నిర్ధారణ అనుమతి తీసుకోవాలని సూచించారు. కొత్తగా పేర్కొన్న నిబంధనలో అభివృద్ధి చేసిన నిర్మాణంలో బహిరంగ ప్రదేశాలను నివాస సంక్షేమ సంఘం తరపున బదిలీ చేసేలా అఫిడవిట్ సమర్పించాలని సూచించారు. భారీ అంతస్తుల భవనాల్లో స్కైవాక్, స్కైపార్కు, స్కై బ్రిడ్జికి అనుమతినివ్వాలని నిర్ణయించారు. నిబంధనలు అమలు చేసే భవనాలకు 20 శాతం ఫీజులపై రాయితీ ఇవ్వొచ్చని తెలిపారు.

ఇండికేటర్ల కోసం కమిటీ

- 2047 లక్ష్యంగా వ్యూహం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

2047 విజన్ లక్ష్యంగా కీ పర్‌ఫార్మెన్స్ ఇండికేటర్లపై ఉన్నతస్థాయి కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులుగా ఆర్థిక-ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శి, ప్రణాళిక శాఖ సంయుక్త కార్యదర్శి, సంబంధిత శాఖ కార్యదర్శి సభ్యులుగా కమిటీ పనిచేస్తుంది. అన్ని శాఖల కెపిఐలపై ఈ కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. నిర్దేశించిన కెపిఐ లక్ష్యాలను ఆయా శాఖలు సాధించేలా కమిటీ చూసుకోవాల్సి ఉంటుంది. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి సాధించడం, ప్రతియేటా 15 శాతం వృద్ధిని సాధించడం లక్ష్యాలుగా నిర్దేశించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో 2047 నాటికి రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపాలని కూడా నిర్దేశించుకున్నారు. ఈ అన్ని లక్ష్యాలు సాధించేందుకుగానూ శాఖల వారీ కెపిఐ లక్ష్యాలను కూడా నిర్దేశించారు. వీటిని సక్రమంగా సాధించేందుకుగానూ ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు సిఎస్ విజయానంద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పోలీసులకు ఎబిసిడి అవార్డులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నేర పరిశోధనా రంగంలో కేసులు త్వరితగతిన పరిష్కారానికి అధునాతన విధానాలను పాటించిన పోలీస్ అధికారులకు ఎబిసిడి అవార్డులు ఇవ్వడంతోపాటు వారిని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా శుక్రవారం సన్మానించారు. మొదటి మూడు నెలల్లో ఎన్‌టిఆర్ కమిషనరేట్ సిపి రాజశేఖర్‌బాబు, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి, సిఐడి సైబర్ క్రైమ్ పిఎస్ ఐపిఎస్ అధికారి కృష్ణప్రసన్న టీమ్, కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్‌పాటిల్, రెండవ త్రైమాసికంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్‌పి నరసింహ కిశోర్, సిఐడి సైబర్ క్రైమ్ కృష్ణప్రసన్న, సత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న, ప్రకాశం జిల్లా ఎస్‌పి దామోదర్, మూడో త్రైమాసికంలో బాపట్ల జిల్లా ఎస్‌పి ఉమామహేశ్వర్, అనంతపురం ఎస్‌పి పి జగదీష్, విశాఖపట్నం సిటీ సిపి శంఖబ్రతబాగ్చీ, అనకాపల్లి ఎస్‌పి తుహిన్ సిన్హా, పల్నాడు జిల్లా ఎస్‌పి బి కృష్ణారావు.. అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరారెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

విజయవాడలో దారుణం

- పది రూపాయల కోసం వ్యక్తి హత్య

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

మద్యం తాగేందుకు కేవలం పది రూపాయలు ఇవ్వలేదన్న కారణంతో ఓ యువకుడు ఒక వ్యక్తిని కత్తితో దాడిచేసి హత్యచేసిన ఘటన విజయవాడలో కలకలం రేపింది. ఈ ఘటన ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పలకా తాతాజీ తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం నులకపేట కాగా, ఉపాధి కోసం విజయవాడలో ఉంటూ పని చేసుకుంటున్నారు. చిట్టినగర్ లొక్యా బార్ సమీపంలో మద్యం కొనేందుకు డబ్బులు సరిపోకపోవడంతో తెన్నేరు దుర్గా ప్రసాద్ అనే యువకుడు అక్కడే ఉన్న తాతాజీ (48) అలియాస్ బుల్‌రాజును పది రూపాయలు ఇవ్వాలని అడిగాడు. ఆ వ్యక్తి డబ్బులు ఇవ్వకపోవడంతో ఆగ్రహానికి గురైన యువకుడు మద్యం మత్తులో తాతాజీపై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తాతాజీ రక్తపు మడుగులో కుప్పకూలిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు అతడిని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటన అనంతరం నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు సిసి కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేయగా, అదే సమయంలో యువకుడు స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌టిసికి ఎనర్జీ అవార్డులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్-2025కు నిర్వహించిన అవార్డులను ఎపిఎస్‌ఆర్‌టిసి సొంతం చేసుకుంది. గోల్డ్ కేటగిరిలో సత్తెనపల్లి డిపో, సిల్వర్ కేటగిరిలో రాజోలు బస్టేషన్‌లు ఈ అవార్డులు గెలుచుకున్నాయి. ఈ నెల 20న విజయవాడలోని వివంతా హోటల్‌లో అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేయనున్నట్లు ఆర్‌టిసి అధికారులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎపిఎస్‌ఆర్‌టిసి ఒక ప్రకటన విడుదల చేసింది.



అభివాదం చేస్తున్న నాయకులు

హోదాతోనే రాష్ట్రాభివృద్ధి

- ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర సమగ్ర, సత్వర అభివృద్ధికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన ఏకైక మార్గమని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ అన్నారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర సంపదను ఇతర రాష్ట్రాల, విదేశీ కార్పొరేట్ సంస్థలకు రాయితీల రూపంలో దోచిపెట్టడాన్ని తప్పుబట్టారు. ప్రత్యేక హోదా సాధిస్తే 10 లక్షల మంది యువత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉండేదన్నారు. రాష్ట్రంలో భూములన్నీ ఉద్యోగాల కల్పన పేరుతో గుజరాత్ వ్యాపారులకు రాసి ఇవ్వడం తగదన్నారు. కోనసీమలో వెలికితీసిన గ్యాస్‌ను రాష్ట్ర, తెలంగాణ మహిళలకు రూ.100కు ఇచ్చిన అనంతరం మిగిలితే గుజరాత్ రాష్ట్రానికి తరలించవచ్చన్నారు. దీనిపై వచ్చే రాయల్టీలో చట్టపరంగా రాష్ట్రం వాటా 50 శాతాన్ని తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రాయితీలు అన్నింటిని గుజరాత్‌కు తరలించుకుపోతుంటే ఆంధ్రులు చూస్తూ ఊరుకోరన్నారు. పాలకుల చర్యల వల్ల రాష్ట్రంలో నిరుద్యోగం 15 శాతానికి చేరుకుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని బిజెపి చెబుతోందని, ప్రభుత్వాలు మారినా, ఏళ్లు గడిచినా హోదా ఆంధ్రుల హక్కేనని పేర్కొన్నారు. ఇది మోడీ దయా దాక్షిణ్యం కాదన్నారు. వీటిని సాధించుకునేంత వరకూ ప్రజలు పోరాడుతూనే ఉంటారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలయ్యిందని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని హోదా, విభజన హామీల సాధనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే హోదా, విభజన హామీలు ఈ రెండు ఇంజన్లు తప్పనిసరన్నారు. రాష్ట్రానికి జరగాల్సిన న్యాయం కోసం అన్ని పక్షాలు, ప్రజా సంఘాలతో కలిసి వచ్చే నెలలో ఒక విస్తృత సమావేశం నిర్వహించి మరో దశ ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. పోర్టులు, విమానాశ్రయాలు, సిమెంట్ పరిశ్రమలు అయిపోయి తాజాగా విద్యుత్ రంగంలోకి వచ్చారన్నారు. బొగ్గు మొదలుకొని సోలార్ విద్యుత్ వరకూ, స్మార్ట్ మీటర్లు మొదలుకుని రవాణా వరకూ అన్ని అదానికి అప్పగించి రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో అదానీని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, అదానీ ప్రదేశ్‌గా మారకుండా రాష్ట్ర ప్రజలందరూ పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మన సహజ వనరులపై కేంద్ర, అంబానీలు, కార్పొరేట్లు పెత్తనం చేయడాన్ని తప్పుబట్టారు. ఈ అంశాలపై ప్రజలను చైతన్య వంతుల్ని చేస్తామన్నారు. భజనచేస్తే రాష్ట్రం బాగుపడదని, నిలదీస్తేనే మేలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిగా ఈ పార్లమెంట్ సమావేశాల్లో చట్టం చేయలేదని, ఎంపిలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి తమిళనాడు కర్ణాటక వెళ్లి సనాతన ధర్మం గురించి మాట్లాడం కాదు.. ఢిల్లీ వెళ్లి మాట్లాడాలని సూచించారు.



బద్వేలులో నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు

లాఠీఛార్జి చేయడం అత్యంత దుర్మార్గం

- నెల్లూరు మూన్సిపల్ కార్మికులపై పోలీసుల తీరుకు నిరసనగా ఆందోళనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నెల్లూరులో శాంతియుతంగా పోరాటం చేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఆందోళనలు వెల్లువెత్తాయి. పోలీసుల తీరును ఖండిస్తూ పలు చోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని కోరితే న్యాయం చేయకపోగా తిరిగి వారిపై దాడికి పాల్పడడం శోచనీయమని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల లాఠీచార్జిని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు ఖండించారు. గుంటూరు జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం గేటు వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులను నైట్ డ్యూటీలో కొనసాగించాలని, ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. పార్వతీపురంమన్యంజిల్లా పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపాలిటీల్లోనూ, ఉమ్మడి అనంతపురం జిల్లా పుట్టపర్తి, ధర్మవరం, అనంతపురం, గుత్తి, తాడిపత్రి, రాయదుర్గం, బొమ్మనహాల్, కల్యాణదుర్గంలో, ప్రకాశం జిల్లాలో, కడప జిల్లా బద్వేలులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మున్సిపల్ కార్యాలయం ఎదురు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యాన తాడేపల్లిగూడెం పురపాలక సంఘం వద్ద, అనకాపల్లిలోని గవరపాలెం వాటర్ ట్యాంకు, టౌన్ గర్ల్స్ హై స్కూల్ ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు.

ఆర్థికంపై 'ఆంక్షలు' బిల్లులపై అనధికార ఫ్రీజింగ్

- అత్యవసరం అయితేనే చెల్లింపులు
- గగ్గోలు పెడుతున్న చిరు కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఖజానాను ఆర్థిక కష్టాలు వేధిస్తున్నాయి. సమకూరుతున్న ఆదాయం చాలకపోవడంతో వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించలేని పరిస్థితికి చేరుకుంటున్నాయి. బిల్లుల చెల్లింపులపై అనధికార ఫ్రీజింగ్ అమలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఏ బిల్లులు చెల్లించాలి, వేటిని నిలిపివేయాలన్నదానిపె ఒకటికి రెండుసార్లు ఆలోచించి చెల్లిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల ఎప్పటి నుంచో పనులు చేసి బిల్లుల కోసం వేచి చూస్తున్న చిన్న చిన్న కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. గత కొన్నేళ్లుగా వస్తున్న ఆదాయానికి, చేస్తున్న ఖర్చులకు మధ్య భారీ అంతరం ఏర్పడడంతో ఖజానా లోటు దిశగా సాగుతోంది. దీంతో ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులతోపాటు, ఇతర కీలక బిల్లులను కూడా నిలిపివేస్తున్నట్లు తెలిసింది. వాస్తవానికి ఆర్థిక ఇబ్బందులు నెలకొన్న సమయంలో బిల్లులను నిలిపివేయడం, వాటిపై ఫ్రీజింగ్ అమలు చేయడం గతంలో కూడా జరిగింది. ఒక సందర్భంలో అయితే నేరుగా ఫ్రీజింగ్ అమలు చేయడం కూడా విశేషం తాజాగా అదే పరిస్థితి మళ్లీ వచ్చినట్లు చెబుతన్నారు. అయితే అధికారిక ఫ్రీజింగ్‌ను ప్రకటిస్తే ప్రభుత్వంపై విమర్శలు వస్తాయన్న కారణంగా అనధికారిక అంక్షలు అమలు చేస్తున్నట్లు ఒక అధికారి వ్యాఖ్యానించారు.

గత బకాయిల భారం కూడా

ప్రస్తుత రాష్ట్ర ఖజానాపై 50 వేల కోట్ల వరకు పెండింగ్ భారం ఉన్నట్లు ఒక అధికారి చెప్పారు. ఇందులో సగం వరకు ఉద్యోగులకు సంబంధించిన బిల్లులు ఉండగా, మిగిలిన సగం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన వివిధ నిర్మాణ పనుల బిల్లులు ఉన్నట్లు చెప్పారు. ఇవి కాకుండా జిల్లా స్థాయిలో మరికొన్ని వేల కోట్ల బిల్లులు ఉన్నాయని సమాచారం. ప్రతి యేటా చివరిలో చెల్లించాల్సిన బిల్లులను వచ్చే ఏడాదికి బదలాయించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ సారి మాత్రం 2024-25 సంవత్సరానికి చెందిన పెండింగ్ బిల్లులను అలాగే వదిలేసారు తప్ప 2025-26 సంవత్సరానికి బదలాయించలేదని తెలిసింది. ఇవి కూడా కలుపుకుంటే మొత్తం బిల్లుల బకాయిలు లక్ష నుంచి 1.20 లక్షల కోట్లకు చేరుకుంటాయని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. ఇలా మొత్తం బిల్లుల భారం గణనీయంగా పెరిగిపోవడం వల్లనే అనధికార ఆంక్షలు విధించాల్సి వస్తోందని చెబుతున్నారు.

స్నేహపు దారుల్లో ...



ఒక అడవిలో మామిడి చెట్టు పైన ఓ రామచిలుక, ఒక ఉడుత ఎంతో స్నేహంగా ఉండేవి. పగలు పండ్లని సేకరించడం, సాయంత్రం మామిడి చెట్టు దగ్గర తన కోసం ఎదురుచూస్తున్న ఉడుతతో ముచ్చట్లు పెట్టుకోవడం చిలుకకి అలవాటు. వస్తూ వస్తూ మిత్రుడి కోసం కొన్ని పండ్లని కూడా తెచ్చేది.

ఇదంతా రోజూ చూస్తూ ఉన్న ఆ చుట్టు పక్కల చెట్లలోని పక్షులకి ఈర్ష్య కలిగింది. ఎలాగైనా వాటి స్నేహం విడగొట్టాలని పన్నాగం పన్నాయి. ఇంతలో వానలు మొదలవ్వడంతో పక్షులకి ఆహారం దొరకడం కష్టమైపోయింది. చిలుక కూడా దూరాన ఉన్న చెట్ల దగ్గరకి వెళ్లలేకపోయింది. గడ్డి గింజలు తింటూ కాలక్షేపం చేస్తోంది. ఉడుత పరిస్థితి కూడా అంతే. తిండి సరిగ్గా అందక పోయినా అవి రెండు చాలా స్నేహంగా ఉండేవి.

ఒకరోజు కొన్ని పక్షులకి ఒక జామపండు దొరికింది. దాంతో ఉడుత, చిలుక స్నేహం చెడగొట్టాలని అవి ఎత్తు వేశాయి. చిలుక లేని సమయం చూసి ఉడుత తొర్ర ముందు జామపండు వేశాయి. తొర్ర నుండి బయటకు వచ్చిన ఉడుత తనకోసం చిలుక పండు తెచ్చిందని దాన్ని తినబోయింది. అప్పుడే తిరిగి తిరిగి అక్కడికి వచ్చిన చిలుక, 'తన మిత్రుడు తనకి పెట్టకుండా తనకి ఎంతో ఇష్టమైన జామపండుని తింటున్నాడ'ని అపోహపడి కోపంతో అక్కడి నుండి వెళ్లిపోయింది.

ఆ తరువాత చిలుక, ఉడుతతో మాట్లాడడం మానేసింది. చిలుక, ఉడత విడిపోయినందుకు పక్షులన్నీ బోలెడు సంతోషించాయి. కొన్నాళ్ళకు చిలుకకి పిల్లలు పుట్టాయి. ఒక రోజు రామ చిలుక పిల్లలకు ఆహారం తేవడానికి బయటకు వెళ్ళింది. అప్పుడు ఒక చిన్న చిలుక పిల్ల ఆడుకుంటూ గూట్లో నుండి జారి కిందకు పడబోయింది. తొర్రలో నుండి బయటకు వస్తున్న ఉడుత అది చూసి చెంగుమని ఎగిరి చిలుక పిల్లను పట్టుకున్నది. భద్రంగా తీసుకెళ్ళి గూట్లో వదిలింది.

ఇదంతా దూరం నుండి చూసిన రామచిలుకకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఉడత చేయి పట్టుకుని క్షమాపణ కోరింది. అప్పటి నుండి ఉడుత, చిలుక మళ్ళీ నేస్తాలయ్యాయి. వాటి స్నేహం చూసి చుట్టూ ఉన్న పక్షులకి కూడా కనువిప్పు కలిగింది. ఎన్ని అపోహలు వచ్చినా నిజమైన స్నేహం తిరిగి వస్తుందని వాటికి అర్థమైంది. ఆనాటి నుండి వాటితో పాటు అవి కూడా స్నేహపు దారుల్లోనే నడవడం మొదలెట్టాయి.

- శాంతి కృష్ణ , 95022 36670



రంగుల పువ్వులు

మల్లె పువ్వు నేనంట
తెలుపు రంగు నాదంట

చామంతి పువ్వు నేనంట
పసుపు రంగు నాదంట

గులాబి పువ్వు నేనంట
ఎరుపు రంగు నాదంట

కనకాంబర పువ్వు నేనంట
నారింజ రంగు నాదంట


శంఖు పువ్వు నేనంట
నీలం రంగు నాదంట

- కయ్యూరు బాల సుబ్రహ్మణ్యం, 77802 77240.

నేను గీసిన బొమ్మ



వై.సుసిత,
7వ తరగతి,
ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల,
గోస్పాడు,
నంద్యాల జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అడవి సంరక్షణకు అందరు ఒకటై ...

తమ చుట్టూ ఉన్న ప్రతికూల పరిస్థితులని అనుకూలంగా మార్చాలంటే చాలా శక్తి కావాలి. అంతకుమించిన నేర్పు ఉండాలి. 'ఆ శక్తి, నేర్పు.. మాకు ఉన్నాయంటూ' మధ్యప్రదేశ్‌లోని బంధవ్‌గఢ్ జాతీయ పార్కులోని స్కూలు విద్యార్థులు నిరూపిస్తున్నారు. టైగర్ రిజర్వ్ ప్రాంతమైన అక్కడ పులుల దాడులు సర్వసాధారణం. అడవిని తగలబెడుతున్న ఘటనలు కోకొల్లలు. ఎన్నో మరణాలు, మరెన్నో భయాలు ఆ పిల్లల చుట్టూ గుమిగూడి ఉంటాయి. ఆ భయాలని వెనక్కినెట్టి ఇప్పుడు ఆ పిల్లలు విద్యతో పాటు ఎన్నాళ్ల నుండో తమని, తమ వాళ్లని పట్టిపీడిస్తున్న సమస్యలని తామే పరిష్కరించుకోవాలని లక్ష్యం పెట్టుకున్నారు. అడవికి - వన్యమృగాలకి - సాధారణ జనజీవనానికి మధ్య ఉన్న దూరాన్ని, అపోహలని, ఆటంకాలని తొలగించేందుకు కృషి చేస్తున్న ఈ పిల్లల్లో ఎందరో బాధితులు ఉన్నారు.



బంధవ్‌గఢ్ జాతీయపార్కు సమీపాన ఫ్రింజ్ గ్రామంలో 16 ఏళ్ల రాజకుమారి నివసిస్తోంది. పాఠశాలకి వెళ్లి తిరిగివచ్చేసరికి ఇంటి దగ్గర పులి దాడిలో తల్లి శరీరం రక్తం మడుగులో ముక్కలు ముక్కలుగా పడి ఉంది. ఆ భయానక దృశ్యం చూసిన రాజకుమారిని, తన సోదరుడు రామ్‌దీన్‌ని ఓదార్చడం అక్కడున్న వాళ్ల తరం కాలేదు. ఈ సంఘటన జరిగి చాలా కాలం అయ్యింది. కానీ ఇప్పటికీ ఆ పిల్లల కళ్లల్లో నుండి ఆ దృశ్యం పోలేదు. ఆ పిల్లలిద్దరూ స్కూల్లో చాలా చురుకుగా ఉంటారు.

అవగాహనా కార్యక్రమాలు

ప్రకృతిని ఆరాధించడం అడవిని ప్రేమించడం తెలిసిన ఆ గ్రామాల్లో ఇలాంటి విషాద సంఘటనలు ఎన్నో ఉన్నాయి. 2001-2011 మధ్య పులుల దాడిలో మరణించిన వారి సంఖ్య 194 ఉంది. 1960 పైచిలుకు పశుసంపద పులులకి బలైంది. ఇది వాళ్లకి కోలుకోలేని దెబ్బ. పూడ్చుకోలేని నష్టం. ఈ సమయంలోనే దశాబ్దకాలంగా వన్యప్రాణి సంరక్షణ కోసం పనిచేస్తున్న భావన మీనన్ 2024 నుండి ఆ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. 'ప్రకృతి పాఠశాల' పేరుతో స్కూలు పిల్లలతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జాతీయ పార్కు చుట్టుపక్కల గ్రామాల్లో కార్చిచ్చుపై అవగాహన కల్పించేందుకు పాఠశాల వారు 'జూనియర్ ఫైర్ వాచర్స్' స్క్వాడ్‌ని ఏర్పాటుచేశారు. 2024 నుండే ఇది ప్రారంభమైంది.



ఇంటింటి ప్రచారం

జాతీయ పార్కు చుట్టూ ఉన్న ప్రతి గ్రామంలో పిల్లలతో ఇంటింటి ప్రచారం చేయిస్తున్నారు. మానవులు-వన్యమృగాల సంరక్షణ, అడవి పరిరక్షణకై విద్యార్థులు పడుతున్న శ్రమ ఇప్పుడు ఆ గ్రామాలని ఆలోచించేలా చేస్తోంది. పులుల దాడిలో బిడ్డలని, ఇంటి యజమానులని కోల్పోయిన కుటుంబాలు 'నష్టం జరిగిందని మేము అడవిని ద్వేషించలేం. ఎందుకంటే అడవి మాకు ఎన్నో ఇచ్చింది' అని ముక్త కంఠంతో చెప్పడం గ్రామాలు సందర్శిస్తున్న భావనకి ఎదురైన అనుభవాల్లో ఒకటి.

మొక్కల పెంపకంలో ...

స్కూలుకి వచ్చే పిల్లల్లో కొంతమంది పులి దాడిలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ నాగేంద్ర చెబుతారు. వరుస దాడులతో పిల్లలు భయభ్రాంతులకి గురై ఎక్కడ అడవిని ద్వేషిస్తారో అని నాగేంద్ర ఎంతో తల్లడిల్లేవారు. అందుకే వారితో మొక్కల పెంపకాన్ని విధిగా చేయించేవారు. రెండేళ్ల క్రితం నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినా మొదట పిల్లలు పెద్దగా ఆసక్తి చూపించలేదని ఆయన గుర్తుచేసుకున్నారు. 'భావనా చేసిన కృషి వల్ల పిల్లల్లో క్రమంగా మార్పు వచ్చింది. మొక్కలు నాటుతున్నారు. శ్రద్ధగా వాటిని సంరక్షిస్తున్నారు' అని ఆయన సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రకృతి పాఠశాల పేరుతో ...

సుమారు 600 మంది విద్యార్థులు 'ప్రకృతి పాఠశాల' ప్రాజెక్టులో భాగమయ్యారు. ఇందులో భాగంగా గ్రామాల్లో ర్యాలీ చేస్తూ పులుల సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తున్నారు. మహువా పువ్వుల సేకరణలో భాగంగా అడవిని తగులబెట్టకుండా గ్రామస్తులని చైతన్యం చేస్తున్నారు. 2021లో ఈ జాతీయపార్కులో దాదాపు 77 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 28 వేల చోట్ల అడవిలో మంటలు చెలరేగినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అయితే 'విద్యార్థుల వరుస ర్యాలీలు, స్వచ్ఛంద సంస్థల అవగాహన కార్యక్రమాల వల్ల ఇప్పుడు 99 శాతం ఘటనలు తగ్గిన'ట్లు బంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్ డిప్యూటి డైరెక్టర్ ప్రకాష్ వర్మ అంటున్నారు.

'జూనియర్ ఫైర్ వాచర్'గా ఉన్న 16 ఏళ్ల ప్రదీప్ దహియా తన అనుభవాన్ని ఇలా చెబుతున్నాడు. 'వేసవి ఎండల్లో మేము ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నాం. పువ్వుల సేకరణలో అనాదిగా వస్తున్న సాంప్రదాయ పద్ధతులకి స్వస్తి చెప్పమంటున్నాం. చెట్ల కింద మెత్తటి వస్త్రాలు పరిచి పువ్వులని సేకరించడం ద్వారా మండించడం ఆపాలని చెబుతున్నాం. ఇప్పుడు చాలామంది గ్రామస్తులు మేం చెప్పిన పద్ధతుల్లోనే పువ్వులని సేకరిస్తున్నారు' అని చెబుతున్నాడు.

ఈ ఏడాదిలో ...

ప్రకృతి పాఠశాలలో రెండో ప్రాజెక్టు ఈ ఏడాది ఏప్రిల్‌లో మొదలైంది. 25 గ్రామాల నుండి 326 మంది విద్యార్థులు బృందాలుగా తయారై 10 క్యాంపులు నిర్వహించారు. అడవిలో మంటలు పెట్టకుండా ప్రజలని చైతన్యం చేస్తున్న పిల్లలని చూసి వాళ్ల తల్లిదండ్రులు కూడా సంతోషిస్తున్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో ప్రతి విద్యార్థి చదువుతో పాటు అడవిని సంరక్షించే పనిలో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. లక్ష్యం ఎంత పెద్దది అయినా మొదటి అడుగు నుండే ప్రారంభమవుతుంది. ఈ విద్యార్థులు అది నిరూపించారు.



రంగవల్లులకు స్వాగతం!

సంక్రాంతి పండుగ హడావిడిలో ముగ్గులది ప్రత్యేక స్థానం. మరి ఇంకెందుకు ఆలస్యం? చకచకా ముగ్గులు వేసేయండి. 'జీవన' పాఠకులతో పంచుకోండి. తెల్ల కాగితంపై పెన్సిల్ లేదా బాల్‌పాయింట్ పెన్నుతో వేసిన ముగ్గులకు రంగులు నింపి పంపండి. అందరికీ అర్థమయ్యేలా నిలువు, అడ్డం చుక్కల వివరాలు కూడా పేర్కొనండి. మీ పేరు, చిరునామా, ఫొటో, ఫోన్ నెంబరు కచ్చితంగా పంపాలి. మెయిల్ ద్వారా పంపేవారు పూర్తి చిరునామా పంపాలి.

మా చిరునామా

రంగవల్లి

ప్రజాశక్తి దినపత్రిక, ప్రజాశక్తి భవనం, అరవింద హై స్కూలు దగ్గర, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా.

మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com, వాట్సాప్ : 83329 25496

ఆస్తుల వేలం కొరకు ప్రకటన
మెసర్స్ పాడియా టింబర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో)
కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు: ఏ-145 డబ్ల్యు హెచ్ఎస్ టింబర్ మార్కెట్ కిర్తీనగర్, న్యూ ఢిల్లీ-110015
లిక్విడేటర్ సంప్రదింపు చిరునామా: ఎఫ్-242బి 3వ అంతస్తు, మంగల్‌బజార్, ఎవిపి పబ్లిక్ స్కూల్, లక్ష్మినగర్, న్యూ ఢిల్లీ-110092; Email: liquidation.padia@gmail.com
మొబైల్ +91 8447138975

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(తేది.2 మే, 2019నాటి గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ఢిల్లీ బెంచ్ వారిచే జారీచేసిన ఉత్తర్వు)

ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు అందులోని రెగ్యులేషన్ ప్రకారం దిగువ ఇవ్వబడిన పట్టికలో పేర్కొన్న ఆస్తులు, ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ అయిన **ఇ-బిక్రే లిస్టింగ్ మరియు వేలం పోర్టల్:** https://ibbi.baanknet.com/eauction-ibbi వద్ద ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయని దిగువ సంతకందారుచే సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కార్పొరేట్ డెటార్‌యొక్క లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన ఆస్తులు "ఎక్కడ ఎలాఉన్నది మరియు అక్కడ అలాగే మరియు ఎటువంటి పరిహారం లేకుండా' ప్రాతిపదికన విక్రయించబడుతున్నాయి మరియు సదరు అమ్మకానికి ఎటువంటి వారెంటీలు మరియు నష్ట పరిహారాలు లేకుండా ఉంటుంది.

1.	1) వేలం తేది మరియు సమయం	22 జనవరి, 2026 ఉ.10.00గం.ల నుండి మ.3.30గం.ల మధ్య '5 నిమిషాల అపరిమిత పొడగింపుతో అనగా వేలం ముగియడానికి చివరి 5 నిమిషాల్లో బిడ్ వేయబడితే, ఇవేలం ముగింపు సయమం 5 నిమిషాల చొప్పున పొడగించబడుతుంది. వేలం సమయాల బ్రేక్-అప్ ఉ.10.00గం.ల నుండి మ.3.30గం.ల మధ్య వరకు ఇ-వేలం ఆస్తుల బ్లాక్-ఏ అనగా సంతోష్‌నగర్, వేపగుంట, విశాఖపట్నం, వెలిమెరక, ఆంధ్రప్రదేశ్-530047 వద్దగల వుడ్స్ లాగ్స్/ టింబర్ లాగ్స్‌ల ఇన్వెంటరీ		
2.	పత్రాలను సమర్పించడానికి చివరి తేది	20 జనవరి, 2026		
3.	ఈఎండి కోసం చివరి తేది	20 జనవరి, 2026		
4.	వేలం వేయబడే ఆస్తు వివరణ	రిజర్వు ధర (రూ.లలో)	ఈఎండి (రూ.లలో	బిడ్ పెంపుదల విలువ (రూ.లలో)
	ఆస్తుల బ్లాక్-ఏ సంతోష్‌నగర్, వేపగుంట, విశాఖపట్నం, వెలిమెరక, ఆంధ్రప్రదేశ్-530047 వద్దగల వుడ్స్ లాగ్స్/ టింబర్ లాగ్స్‌ల ఇన్వెంటరీ	1,75,04,038	17,50,403	రూ.5 లక్షలు (భారతీయ రూపాయలు ఐదులక్షలు మాత్రమే)
5.	ఈఎండి చెల్లింపు కోసం బ్యాంకు వివరాలు	నిర్ణీత బిడ్డరుదారులు తమ సొంత ఇ-వ్యాలెట్‌ఖాతా ద్వారా https://ibbi.baanknet.com/portal లో ధరావత్తు (ఈఎండి)ను డిపాజిట్ చేయాలి. వేలం విజయవంతంగా ముగిసిన తర్వాత, అత్యధిక బిడ్డరు యొక్క ఈఎండి మొత్తం పాడియా టింబర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అండర్ లిక్విడేషన్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది. దాని వివరాలు ఖాతా నెం: 12700200001025, బ్యాంక్‌పేరు: బ్యాంక్‌ఆఫ్ బరోడా బ్రాంచ్: లక్ష్మీనగర్, ఢిల్లీ IFSC: BARB0DBLAXM (ఐదవ అంకె సున్నా)		
6.	సైట్ సందర్శన మరియు తనిఖీ వివరాలు	సంబంధిత పత్రాలు https://ibbi.baanknet.com/eauction-ibbi లో అందుబాటులో ఉన్నాయి,		
7.	ప్రక్రియ మరియు కాలపరిమితుల వివరాలు ఇ-వేలం ప్రకియ పత్రంలో వివరించబడ్డాయి	రిఫర్‌చేయుటకు **పూర్తి ఇ-వేలం** ప్రక్రియ **మెమోరాండం** https://ibbi.baanknet.com/eauction-ibbi లో అందుబాటులో ఉంది లేదా లిక్విడేటర్ నుండి పొందవచ్చును.		

గమనిక:
1) ఇ-వేలం "ఉన్నది ఉన్నట్లుగా, ఎక్కడ ఉన్నది అక్కడ ఉన్నట్లుగా మరియు ఎటువంటి పరిహారం లేకుండా" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు అందువల్ల, ఈ అమ్మకం ఐబిబిఐ ఇ-వేలం పోర్టల్‌లో BAANKNET ద్వారా https://ibbi.baanknet.com/ వద్ద ఆమోదించబడిన ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఎటువంటి హామీలు మరియు నష్టపరిహారాలు లేకుండా జరుగుతుంది.
2) ధరావత్తు (ఈఎండి)ను BAANKNET వేలం ప్లాట్‌ఫారమ్: https://ibbi.baanknet.com/ ద్వారా డిపాజిట్ చేయాలి:
3) దయచేసి గమనించండి, ఈఎండి చెల్లింపును BAANKNET పోర్టల్ ద్వారా వాలెట్‌కు నిధులనుజోడించి, సంబంధిత వేలం కోసం "పార్టిసిపేట్"పై క్లిక్ చేయడం ద్వారా చేయాలి. అర్హతగల బిడ్డర్ల పేర్లను లిక్విడేటర్ గుర్తించి, www.baanknet.com పోర్టల్‌లో ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనడానికి తెలియజేస్తారు.
4) ఆసక్తిగల బిడ్డర్ వేలం పోర్టల్‌లో తమ యూజర్ ఐడిమరియు పాస్‌వర్డ్‌ను సృష్టించుకుని, తమ ఈఎండి మొత్తాన్ని పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో డిపాజిట్ చేయాలి. ఇ-వేలంపోర్టల్‌కు సంబంధించి ఏవైనా సందేహాల కోసం, BAANKNET ను సంప్రదించండి, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com, +918291220220.
5) ఒకవేళ అత్యధిక బిడ్డర్ అనర్హుడిగా తేలితే, లిక్విడేటర్, సంప్రదింపుల కమిటీతో సంప్రదించి, షెడ్యూల్ 1లోని లిక్విడేషన్ రెగ్యులేషన్ యొక్క క్లాజ్ (12ఏ) నుండి క్లాజ్ (12ఇ) వరకు అందించిన ప్రక్రియను అనుసరించి, తదుపరి అత్యధిక బిడ్డర్‌ను విజేతగా ప్రకటించవచ్చు.
6) ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనడానికి ముందు, తమ సొంత ఖర్చుతో, ఆస్తి యాజమాన్యం, టైటిల్ మరియు స్థానిక పన్నులు, విద్యుత్, నీటి ఛార్జీలు లేదా ఇతర బాధ్యతలతో సహా ఆస్తికి సంబంధించిన ఏవైనా బకాయిల గురించి స్వతంత్రంగా తగిన పరిశీలన జరపాలి మరియు తదనుగుణంగా సంతృప్తి చెందాలి.
7) విజయవంతమైనబిడ్డరుదారు వేలం వేయబడిన ఆస్తికి సంబంధించి వర్తించే స్టాంప్ డ్యూటీలు/ లీజు బదిలీ ఛార్జీలు, ఫీజులు, పన్నులు మొదలైనవి మరియు అన్ని స్థానిక పన్నులు, సుంకాలు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు, నిర్వహణ ఛార్జీలు మొదలైనవాటిని భరించాలి.
8) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియ పత్రంలో సూచించిన వాటితో సహా సంబంధిత నిబంధనలు మరియు షరతులను తప్పనిసరిగా చదివి, అంగీకరించిన తర్వాతే పాల్గొనాలి మరియు తదనుగుణంగా ఇ-వేలం ప్రక్రియ పత్రంలో సూచించిన పద్ధతిలో తమ ఆసక్తిని సమర్పించాలి.
9) ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంకరప్టెన్సీ కోడ్, 2016 (కోడ్)లోని సెక్షన్ 35లోని క్లాజ్ 1(ఎఫ్) యొక్క నిబంధన ప్రకారం, ఆసక్తిగల బిడ్డర్లు కోడ్‌లోని సెక్షన్ 29ఏలో నిర్దేశించిన అర్హత ప్రమాణాలను (సమయానుసారం సవరించిన విధంగా) పాటించడంలో విఫలమైతే, వారు బిడ్‌ను సమర్పించడానికి అర్హులు కారు.
10) నిర్ణీత బిడ్డరుదారులు, కోడ్‌లోని సెక్షన్ 29ఏ ప్రకారం వర్తించే మేరకు తమకు ఎలాంటి అనర్హత లేదని మరియు ఏ దశలోనైనా అనర్హులుగా తేలితే, డిపాజిట్ చేసిన ముందస్తు ధనం జప్తు చేయబడుతుందని ఒక అండర్‌టేకింగ్‌ను సమర్పించాలి.
11) విజయవంతమైన వేలం బిడ్డర్, లిక్విడేటర్ ద్వారా లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీచేసిన తేదీ నుండి 30 రోజులలోపు మిగిలిన అమ్మకపు మొత్తాలను అందించాలి. 30 రోజుల తర్వాత కానీ 90 రోజుల లోపు చేసిన చెల్లింపులకు 12% వడ్డీ వర్తిస్తుంది. లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేసిన తేదీ నుండి 90 రోజులలోపు చెల్లింపు అందకపోతే అమ్మకం రద్దు చేయబడుతుంది.

ప్రసన్ నవీన్ కుమార్ సిన్హా
పాడియా టింబర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్కలిక్విడేటర్
ఇమెయిల్: liquidation.padia@gmail.com
ఐపి రిజిస్ట్రేషన్ నెం.IBBI/IPA-002/IP-N01197/2021-2022/13971
తేది: 20/12/2025
ప్రదేశం: ఢిల్లీ

22న మన్యం బంద్

- జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం (ఏలూరు జిల్లా)

రంపచోడవరం, పోలవరం నియోజక వర్గాలు కలిపి ప్రత్యేక జిల్లా చేయాలని ఈ నెల 22న నిర్వహిస్తున్న మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ప్రచార ర్యాలీ నిర్వహించారు. పోలవరం ప్రత్యేక జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీ బుట్టాయగూడెం, కోట రామచంద్ర పురం, దొరమామిడి, రామారావుపేట సెంటర్, రెడ్డి గణపవరం గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజవర్గం లేకపోవడం సరి కాదన్నారు. ఈ నెల 22న జరిగే మన్యం బంద్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కుక్కునూరు సుందరయ్య భవనం ప్రజా సంఘాల కార్యాలయంలో కాక ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా కరపత్రాలు విడుదల చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

వివిధ రూపాల్లో సిఐటియు మహాసభ ప్రచారాలు

- పలుచోట్ల పోస్టర్ ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ విశాఖలో జరగనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలంటూ చేస్తున్న ప్రచారాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో జెండా ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార పోస్టర్ ఆవిష్కరణల ద్వారా ప్రచారం చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు మహాసభ వేదికగా పోరాటాలకు రూపకల్పన చేయనున్నామని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సీతారామ పేటలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యాన శ్రామిక్ ఉత్సవ్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పోరాటాలు చేయాలని, దీనికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా పిసిపల్లిలో సిఐటియు జెండాను అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీనియర్ నాయకులు శ్రీలక్ష్మి, విజయకుమారి, సఫల, ఆదిలక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు స్టీఫెన్ పాల్గొన్నారు.



పశ్చిమ గోదావరి జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

గ్రామీణ ఉపాధికి గండి

- రాష్ట్ర ఎంపిలు అడ్డుకుంటే చట్టసవరణ నిలిచేది
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - గుంటూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకంగా మార్చటం వల్ల కోట్లాది మంది గ్రామీణ పేదల ఉపాధికి గ్యారంటీ లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అన్నారు. ఉపాధి చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు యుటిఎఫ్ హాల్లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధి జీవించే హక్కులో భాగమని, వామపక్ష పార్టీల ఒత్తిడి మేరకు 2005లో యుపిఎ ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందని గుర్తు చేశారు. 20 ఏళ్లలో గ్రామీణ పేదలకు ఈ చట్టం ఎంతో భరోసా ఇచ్చిందని, మౌలిక వసతులు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.1.10 లక్షల కోట్ల నుండి రూ.80 వేల కోట్లకు క్రమంగా బడ్జెట్ కుదిస్తూ వచ్చారని, ఇప్పుడు పూర్తిగా నిర్వీర్యం చేయటానికి సవరణ చేశారని వివరించారు. ఇప్పటి వరకూ కేంద్రం 90 శాతం నిధులు ఇస్తుండగా, దానిని 60 శాతానికి కుదించిందని, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపిందని, దీనివల్ల రాష్ట్రాలు భరించలేక ఉపాధి కల్పన నీరుగారే ప్రమాదం ఉందని అన్నారు. జాతిపిత గాంధీజి పేరు తొలగించటం సరికాదన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటి వరకూ 365 రోజుల్లో ఎప్పుడైనా వంద రోజుల పని కల్పించాలని, ఇప్పుడు నోటిఫై చేసిన ప్రాంతాల్లో ఉపాధి పనులు ఉండవని అన్నారు. 22 లక్షల జాబ్ కార్డులకుగానూ పది లక్షల కార్డులు తొలగించారన్నారు. చట్ట సవరణలో రాష్ట్రంలోని ఎంపిలు కీలక భూమిక పోషించారని, వీరు అడ్డుకొని ఉంటే చట్ట సవరణ నిలిచేదని అన్నారు. పేదలు చట్ట సవరణపై ఎంపిలను నిలదీయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, బిఎంకెయు జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వి.నరసింహారావు, ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు పాల్గొన్నారు.

పరకామణిలో సంస్కరణలకు శ్రీకారం

- టిటిడికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి విధానంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలని హైకోర్టు అభిప్రాయపడింది. హుండీల్లో యాత్రికులు సమర్పించే కానుకల లెక్కింపు, రవాణా, సీలింగ్, డి-సీలింగ్, ఖాతాల నిర్వహణ వంటివి పాత విధానమేనని చెప్పింది. మారుతున్న పరిస్థితులు, అభివృద్ధిలోకి వచ్చిన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఆ విధానాన్ని అప్‌డేట్ చేయలేదని తప్పుపట్టింది. పరకామణి వ్యవస్థలో తక్షణ సంస్కరణల కోసం ప్లాన్-ఎను రెండు వారాల్లో, శాశ్వత ఆధునీకరణ కోసం ప్లాన్-బిని ఎనిమిది వారాల్లో సమర్పించాలని టిటిడిని ఆదేశించింది. ప్లాన్-ఎ అమలుకు అవసరమైన నిపుణుల కమిటీలను ఏర్పాటు చేయాలంది.

పాత విధానం వల్ల నిధుల దుర్వినియోగం, అవినీతి, పలు తప్పులు, మోసాలకు ఆస్కారం ఉందని పేర్కొంది. మానవ రహిత సాంకేతికతను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ను వినియోగంలోకి తేవాలని మరోసారి చెప్పింది. అవినీతికి, నిధుల దుర్వినియోగానికి అవకాశం లేకుండా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాల్సి వుందని అభిప్రాయపడింది.

శ్రీవారి పరకామణి చోరీ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడాన్ని తప్పుపడుతూ తిరుపతికి చెందిన ఎం శ్రీనివాసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సిఐడి దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. గతంలోనే సిఐడి దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు, నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు జరపాలని ఎసిబికి ఉత్తర్వులు జారీ చేసింది. సిఐడి డిజి, ఎసిబి డిజి వేర్వేరుగా దర్యాప్తు నివేదికలను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేశారు. సిఐడి నివేదికను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం మరోసారి కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పరకామణిలో మానవ జోక్యాన్ని తగ్గించాలంది. సంస్కరణలకు తీసుకునే చర్యలపై ఈ నెల 26న జరిగే విచారణ సమయంలో చెప్పాలని టిటిడి, ప్రభుత్వాన్ని ఆదేశించింది.

సంపాదకీయం

పాలన తీరుతెన్నులు

రాష్ట్ర ప్రభుత్వ పాలనా యంత్రాంగం పనితీరును సమీక్షించడమేగాక క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలావున్నాయన్నదీ పరిశీలించడానికి జిల్లా కలెక్టర్లు, ఎస్‌పి లతో జరిగే సమావేశం ఒక వేదిక. బుధ, గురువారాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన సమావేశంలో ఆరు జిల్లాల్లో అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్ మొదలు కొన్ని జిల్లాల్లో నేరాలు పెరిగాయన్న వరకూ అనేక అంశాలు చర్చకొచ్చాయి. వాటిని నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వ పాలన తీరుతెన్నులు బోధపడతాయి. పాలనకు కీలకమైనవి విధానం, విధాన నిర్ణేతల పని తీరు. ఆ రీత్యా చూస్తే ప్రజాస్వామ్యంలో విధాన నిర్ణేతలు ముఖ్యమంత్రి, మంత్రులే! వాటి అమలు మాత్రమే పాలనా యంత్రాంగానిది. కానీ ఈ సమావేశంలో బాధ్యతలను ఎక్కువగా కలెక్టర్లు, ఎస్‌పి లపై పెట్టడాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలో! ఉదాహరణకు పొలిటికల్ గవర్నెన్స్ అనేది కీలకమని, ప్రజాప్రతినిధుల సూచనలు అమలయ్యేలా చూడాలన్నారు. ఇంకోవైపున రాష్ట్రంలో 5.5శాతం మేర నేరాల రేటు తగ్గినా, జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందన్నారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పారిశ్రామిక ప్రాంతాల్లో కొన్ని భూ వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయంపై ఫిర్యాదులు వచ్చాయని, అందువల్ల అధికారులు కూడా ఏమీ మాట్లాడలేకపోతున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో ప్రస్తావించడం, ఆ వెంటనే స్పందించి భూ వివాదాల్లో రాజకీయ జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించొద్దని జిల్లా కలెక్టర్లు, ఎస్పిలను సిఎం చంద్రబాబు ఆదేశించడం చిత్రంగా వుంది. ఆ రాజకీయ నాయకులు టిడిపి, జనసేన, బిజెపి లకు చెందినవారే కదా! వారిని అదుపు చేయవలసిన రాష్ట్ర నాయకత్వం ఆ పనిని అధికారులకు చెప్పడం దాగుడుమూతల్లా అనిపిస్తోంది. అధికారంలో ఉండి కూడా ఏమీ చేయటం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనడం కూడా అలాంటిదే! కొందరు నిజాయతీపరులైన అధికారులు నిర్మొహమాటంగా వ్యవహరిస్తే వారికి పైనుండి 'సూచనలు' ఇచ్చిన ఘటనలనేకం.

ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్, సక్సెస్ స్టోరీలపై ఆయా జిల్లాల కలెక్టర్లు వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకొని, సక్రమంగా తల దువ్వుకుంటునే పాఠశాల లోపలికి అనుమతించేలా ఆదేశాలు ఇచ్చామని, దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయని, విద్యార్థులే కాకుండా వారి కుటుంబాల్లో వ్యక్తిగత పరిశుభ్రత స్థాయి మెరుగుపడిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించడం మంచిదే! 'మార్గదర్శి' పేరుతో కెరీర్ అభివృద్ధికి యాప్ ఆధారిత పరీక్షలను విద్యార్థులకు నిర్వహిస్తున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ తెలిపారు. 'మార్పు' పేరుతో ఏలూరు జిల్లాలో మద్యం అలవాటును దూరం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని. వారికి లైవ్లీ హుడ్ కార్యక్రమం కింద బ్యాంకు రుణాలు అందించామని చెప్పారు. అనంతపురం జిల్లాలో రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని ఆ జిల్లా కలెక్టర్ వివరించారు. నెల్లూరు జిల్లాలో 'ఛాంపియన్ ఫార్మర్' పేరుతో వినూత్న కార్యక్రమం చేపట్టామని ఆ జిల్లా కలెక్టర్ చెప్పారు. కడప జిల్లాలో 'స్మార్ట్ కిచెన్' కార్యక్రమాన్ని హబ్ అండ్ స్పోక్ విధానంలో అమలు చేస్తున్నారని. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సిఎం చంద్రబాబు అభినందించారు, ఈ స్మార్ట్ కిచెన్ మూలంగా అత్యల్ప గౌరవ వేతనంతో బతుకులు వెళ్లదీస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టగొట్టే విధానాన్ని ప్రశంసించడం ద్వారా పాలకుల కార్మిక వ్యతిరేక వైఖరి వెల్లడయింది. ఆదాయం పెంపు రాష్ట్ర బాధ్యత అని ఆలోచించకుండా జిల్లాల్లో కలెక్టర్లు ఆ బాధ్యతలు తీసుకోవాలంటూ జనాన్ని బాదే పని వారి నెత్తిన పెట్టారు. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్స్‌లను వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచాలని కలెక్టర్లకు సిఎం సూచించడం బాగానే వుంది. ప్రజల నుండి వచ్చే వినతుల పరిష్కారం పైనే జనవరి నుండి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని సిఎం చెప్పారు. సమస్యల పరిష్కారమేనా లేక పనిలో పనిగా అధికారులను, ఉద్యోగులను హడలెత్తిస్తారా! గతం పునరావృతమవుతుందా! కాలమే చెప్పాలి!

మంచి మాట



సమాజం లోని ఇతరుల వలెనే దళితులకూ హక్కులున్నాయి. పోరాడి సాధించుకోండి.

- బి.ఆర్.అంబేద్కర్,

భారత రాజ్యాంగ నిర్మాత.

రాజ్యాంగం, గ్రామీణ జీవనాధారంపై దాడి

విశ్లేషణ



బృందా కరత్

"నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలుగుదేశం, జనతాదళ్ (యునైటెడ్) పార్టీల వంత పాటతో ఉపాధి హామీ చట్టంలోని కీలకాంశాలను నీరుగార్చే విధంగా కొత్త బిల్లును రూపొందించింది. ఇకపై ఉపాధి కల్పన డిమాండ్ ఆధారంగా కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే 'ఆర్థిక కేటాయింపులకు' లోబడి ఉంటుంది. పరిమితిని మించి ఖర్చు చేస్తే అందుకు కేంద్రం బాధ్యత వహించదు. కేంద్రానికి ఒనగూడే పన్నుల ఆదాయంలో న్యాయమైన వాటాను చెల్లించకుండా ఇప్పటికే రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టేశారు. ప్రతిపాదిత బిల్లులో ఉపాధి హామీ పనులకుగాను రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాగా 40 శాతం ఖర్చు చెయ్యాలని నిర్దేశించడమంటే రాష్ట్రాల మీద మరింత ఆర్థిక భారం మోపడమే. ఈ బిల్లును పూర్తిగా కేంద్రీకరణ దృష్టితో రూపొందించారు. ప్రాజెక్టుల రూపకల్పన దగ్గర నుండి డిజిటల్ ఆడిట్ వరకూ సర్వం కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి వెళ్తుంది. ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్యతత్వం మీద దాడి మినహా మరొకటి కాదు."



కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో తనకు ఉన్న మెజార్టీని అడ్డం పెట్టుకుని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం బదులుగా కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ప్రతిపాదిత బిల్లు ఉపాధి హామీ చట్టం స్వభావాన్నే పూర్తిగా మార్చేస్తుంది. 'ఓట్ చోరీ' వలె ఇది 'హక్కుల చోరీ' మినహా మరొకటి కాదు. ఈ బిల్లు గ్రామీణ పేద కార్మికుల హక్కుల మీద ప్రత్యక్ష దాడిగా మాత్రమే పరిగణించరాదు. ఇది రాజ్యాంగ మౌలిక స్వభావం మీద మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడిగా చూడాలి. అందుకే ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ సంఘానికి (జె.పి.సి)పంపి తీరాలి.

'రాజ్యం తన ఆర్థికశక్తి, అభివృద్ధి లక్ష్యాల పరిమితుల్లో ఉపాధి హక్కును కల్పించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి' అని మన రాజ్యాంగంలోకి 41వ అధికరణం నిర్దేశిస్తుంది. ఉపాధి హక్కు కల్పించాలా లేదా అన్న అంశంపై రాజ్యాంగ సభలో తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. సోషలిస్టు భావజాల ప్రభావంతో కొందరు పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని పట్టు పడితే పెట్టుబడిదారీ లాబీ తీవ్రంగా వ్యతిరేకించింది. అంతిమంగా పని హక్కును ఆదేశిక సూత్రాల్లో పొందుపరిచారు. 'ఆదేశిక సూత్రాలను న్యాయపరంగా నిర్బంధంగా అమలు చెయ్యలేం. కాని చట్ట నిర్మాతలు ఆర్థిక ప్రజాస్వామ్యం నెలకొల్పడానికి తగిన సూచనాత్మక సాధనాలుగా వీటిని పరిగణనలోకి తీసుకోవాలి' అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అభివర్ణించారు. సోషలిస్టు భావజాల ప్రతినిధి అయిన కె.టి.షా వీటిని 'పవిత్ర ఆకాంక్షలు'గా పేర్కొన్నారు. పెట్టుబడిదారీ అభివృద్ధి పంథాను చేపట్టిన ఈ కాలమంతా నిరుద్యోగం, పనిచేసే హక్కుల నిరాకరణ నిత్యజీవితానుభవంగా మారిన నేపథ్యంలో కె.టి.షా పలుకులు మనకు స్ఫురణకు వస్తాయి.

వామపక్షాల కీలక పాత్ర

ఐదున్నర దశాబ్దాల నాడు కష్టజీవులు చేసిన పోరాటం, నాటకీయంగా మలుపు తిరిగి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ విధానాలను ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా, మరీ ముఖ్యంగా పని హక్కు విషయంలో మలుపు తీసుకున్నాయి. 2004 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ కూటమి అయిన యు.పి.ఎ బిజెపిని ఓటమి పాల్జేసింది. కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడానికి తగినంత మెజార్టీ సాధించలేకపోయింది. దాంతో భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా కమ్యూనిస్టు పార్టీల మద్దతు ఆధారంగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడింది. ఈ ఎన్నికలలో సిపియం నాయకత్వంలో వామపక్ష పార్టీలు ఒక కూటమిగా తమదైన స్వంత ఎన్నికల ప్రణాళికతో స్వతంత్రంగా పోటీ చేసిన గణనీయమైన విజయాలు సాధించాయి. ఈ రాజకీయ సమీకరణాల మూలంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆచరణ సాధ్యమయ్యింది. ఈ బిల్లుకు తది రూపం ఇచ్చి 2005లో పార్లమెంటులో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంలో వామపక్ష పార్టీలు కీలక పాత్ర పోషించాయి.

ఈ చట్టం, పనిహక్కును పాక్షికంగా ప్రాథమిక హక్కుగా గుర్తించడానికి నిదర్శనం. జాతీయ వనరులను ఏదో ఒక వంతున కనీస వేతనాలతో కూడిన పని కల్పించడం 'రాజ్యం బాధ్యత' అని ఆమోదించడానికి తార్కాణం. ఈ చట్టం గ్రామీణ ప్రాంత కుటుంబాల్లో శారీరక శ్రమ చెయ్యడానికి సిద్ధపడిన వయోజనులందరికీ ఏటా 100 పనిదినాలు గ్యారంటీగా కల్పిస్తుంది. అలాగే ఈ చట్టం ఆధారంగా పని కల్పించమని అడిగే హక్కు గ్రామీణ ప్రాంత ప్రజలకు దక్కింది. ఇది అత్యంత ప్రజాస్వామిక అంశం. ఇంతకన్నా మెరుగైన సంపాదన లభిస్తే ఆ పనికి వెళ్ళొచ్చు. లేదంటే తిరిగి ఉపాధి హామీ పథకంలో పనికి రావచ్చు. ఈ చట్టం స్త్రీ, పురుషులు ఇద్దరికీ సమాన వేతనాలు గ్యారంటీ చేసింది. ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలి.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు ఆర్థిక బాధ్యతగా 10 శాతం నిధులు కేటాయించాలి. ఉపాధి హామీ పనులను ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా రూపొందించుకోవచ్చు. పంచాయతీలు వాటి పాలనా పరిధి ప్రాంతాలకు తగిన ప్రాజెక్టులను రూపొందించుకునే హక్కు, బాధ్యతలను కలిగి ఉంటాయి. పెట్టుబడిదారీ ప్రపంచంలో పని కల్పించాలనే డిమాండు ఆధారంగా రూపొందించిన తొలి చట్టం ఇదే.

మౌలిక లక్షణాల రద్దు

నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలుగుదేశం, జనతాదళ్ (యునైటెడ్) పార్టీల వంత పాటతో ఉపాధి హామీ చట్టంలోని కీలకాంశాలను నీరుగార్చే విధంగా కొత్త బిల్లును రూపొందించింది. ఇకపై ఉపాధి కల్పన డిమాండ్ ఆధారంగా కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే 'ఆర్థిక కేటాయింపులకు' లోబడి ఉంటుంది. పరిమితిని మించి ఖర్చు చేస్తే అందుకు కేంద్రం బాధ్యత వహించదు. కేంద్రానికి ఒనగూడే పన్నుల ఆదాయంలో న్యాయమైన వాటాను చెల్లించకుండా ఇప్పటికే రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టేశారు. ప్రతిపాదిత బిల్లులో ఉపాధి హామీ పనులకుగాను రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాగా 40 శాతం ఖర్చు చెయ్యాలని నిర్దేశించడమంటే రాష్ట్రాల మీద మరింత ఆర్థిక భారం మోపడమే. ఈ బిల్లును పూర్తిగా కేంద్రీకరణ దృష్టితో రూపొందించారు. ప్రాజెక్టుల రూపకల్పన దగ్గర నుండి డిజిటల్ ఆడిట్ వరకూ సర్వం కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి వెళ్తుంది. ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్యతత్వం మీద దాడి మినహా మరొకటి కాదు.

వ్యవసాయ పనుల ఒత్తిడి ఉన్న సీజన్‌లో ఉపాధి హామీ పనులు చేపట్టకూడదన్న క్లాజు ఈ బిల్లులో చేర్చడం ద్వారా మోడీ ప్రభుత్వం భూస్వాముల పట్ల తమ పక్షపాతాన్ని చాటి చెప్పుకున్నది. అసలు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగిన మూలంగానే పని దినాల లభ్యత తగ్గిపోయింది. అందుకే ఉపాధి హామీ పనులు అవసరం. కానీ వ్యవసాయ సీజన్‌లో ఉపాధి హామీ పనులు కల్పించడానికి వీలు లేదని ప్రతిపాదిత బిల్లు నిర్దేశిస్తుంది. ఉపాధి హామీ చట్టం అమలయిన తీరును పరిశీలిస్తే వ్యవసాయ పనులు దొరకని పరిస్థితులలో, అలాగే ఉపాధి హామీ పథకం కింద లభించే వేతనాల కన్నా తక్కువ కూలీ గిట్టుబాటు అవుతున్న పరిస్థితులలో...గ్రామీణ ప్రాంత శ్రామికులు ఉపాధిహామీ చట్టం కింద పని కల్పించమని డిమాండ్ చేసినట్టు స్పష్టం అవుతున్నది.

ఇప్పుడు కొత్త బిల్లులో... సీజన్‌లో ఉపాధి హామీ పనులు చేపట్టడానికి వీల్లేదని నిషేధం విధించడం అంటే గ్రామీణ ప్రాంత కార్మికులు, భూస్వాములు ఎంత తక్కువ కూలీ ఇచ్చినా పనిచేయక తప్పని పరిస్థితిలోకి నెట్టబడటమే. ఒక విధంగా ఇది గ్రామీణ ప్రాంత కార్మికుల బేరసారాల శక్తిని దెబ్బతీయడమే. అలాగే వ్యవసాయ పనుల్లో ఎప్పుడూ మగవారికన్నా ఆడవాళ్లకు తక్కువ కూలి ముట్టచెబుతుంటారు కాబట్టి మహిళా శ్రామికుల సమాన వేతన ప్రయోజనాలను ఈ బిల్లు దెబ్బతీస్తుంది. ఉపాధి హామీ వేతనం పొందడానికి ఆధార్‌తో అనుసంధానం, డిజిటల్ హాజరు తప్పనిసరి చేయడం ఇప్పటికీ సరైన కనెక్టవిటీ లేని అనేక గ్రామీణ ప్రాంతాల ప్రజలను శిక్షించడం తప్ప మరొకటి కాదు.

కొత్త బిల్లుకు 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వి.బి జి రామ్ జి) అన్న పేరు పెట్టడం ద్వారా మత విశ్వాసాలను ప్రేరేపించాలని మోడీ ప్రభుత్వం భావిస్తున్నట్లుంది. కానీ రేపటి రోజున...కోట్లాది మంది గ్రామీణ ప్రాంత కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న ఈ బిల్లును వ్యతిరేకిస్తూ 'జి రామ్ జి ముర్దాబాద్, జి రామ్ జి నశించాలి' అని పెద్దపెట్టున నినదిస్తే ...ఇది మనోభావాలను దెబ్బతీయవచ్చు. ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగలవచ్చు.

తీవ్ర సంక్షోభానికి ప్రతిఫలం

గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఎంత కష్టమైనవో ఆ పథకంతో క్షేత్రస్థాయి పరిచయమున్న ఎవరికైనా తెలుస్తుంది. మహిళలు ఒక పనిదినం మొత్తంలో 3వేల కిలోల మట్టిని తల మీద పెట్టుకుని మోయాల్సి ఉంటుంది. అయినప్పటికీ అనేక రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంత శ్రామికుల్లో 50 శాతానికిపైగా ఉపాధి హామీ పనులకు వస్తున్నారంటే వ్యవసాయ రంగం ఎంత తీవ్రమైన సంక్షోభంలో ఉన్నదీ అర్థం చేసుకోవచ్చు.

మొత్తం జనాభాలో ఆదివాసీలు 8.6 శాతంగా ఉన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చిన వారిలో 18 శాతం మంది గిరిజనులు, 19 శాతం మంది షెడ్యూల్డు కులాల వారున్నారు. అంటే మూడింట రెండు వంతుల మంది కార్మికులు రాజ్యాంగబద్ధంగా రక్షిత సామాజిక వర్గానికి చెందిన వారే అన్న వాస్తవాన్ని మనం గుర్తించాలి. వీరి హక్కులను తృణీకరించడమంటే రాజ్యాంగం మీద దాడికి తెగబడటమే. ప్రస్తుత ప్రతిపాదిత బిల్లులో ఉపాధి హామీ చట్టంలో ఈ వర్గాల ప్రజానీకం సమస్యల పరిష్కారం కోసం నెలకొల్పిన కౌన్సిళ్ళను కూడా రద్దు చేయడం కానవస్తుంది.

2014లో మోడీ కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి ఏటికేడాది ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులో కోత పెడుతూ వచ్చారు. అదే సమయంలో కార్పొరేట్ వర్గాలకు పన్ను రాయితీలు, రుణ బకాయిల రద్దు పేరిట లక్షల కోట్ల రూపాయలు పందేరం చేశారు. ఉపాధి హామీ పథకం ప్రారంభించే నాటికి సుమారు 2 కోట్ల మందిగా వున్న లబ్ధిదారుల సంఖ్య ప్రస్తుతం 7.7 కోట్లకు చేరుకున్నది. 2024-25 సంవత్సరంలో 8.9 కోట్ల మందికి పని కల్పించారు. కోటి మందికి పని చూపలేదు. ఉపాధి హామీ పనుల వేతనాల బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలే 8,000 కోట్ల రూపాయలు ఉంటాయని అంచనా. చట్టంలో నిర్దేశించినట్లు 100 రోజుల ఉపాధి కల్పన 50 రోజులకే పరిమితం అయింది. కానీ కొత్త బిల్లులో 125 పనిదినాలు కల్పిస్తామని పేర్కొనడం పుండుమీద కారం చల్లడమే. ఇన్ని కోట్ల మంది ఉపాధి హామీ పనుల కోసం వస్తున్నారంటే దానికి కారణం గ్రామీణ ప్రాంతాల్లో వేరే పనులు దొరకకపోవడమే. మన దేశంలో గ్రామీణ ప్రాంత ప్రజానీకం ఎంతటి గత్యంతరంలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నారో దీనినిబట్టి అర్థంచేసుకోవచ్చు.

గ్రామీణ ప్రాంత ప్రజానీకం జీవనాడి వంటి ఈ పథకాన్ని బలోపేతం చెయ్యడానికి బదులు మోడీ ప్రభుత్వం ప్రతిపాదిత బిల్లు ద్వారా దాని ఉసురు తీస్తున్నది. నిస్సిగ్గుగా రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల మీద ఈ బిల్లును బుల్డోజర్‌లా ప్రయోగిస్తున్నది.

(వ్యాసకర్త సి.పి.యం సీనియర్ నేత)

/ హిందూ సౌజన్యంతో /

అసమానతల అగాధం బ్రిటిష్ పాలన కన్నా అధ్వానం

వ్యాఖ్య

"అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల కన్నా భారతదేశంలోనే అసమానతలు ఆకాశమంటుతున్నాయి. భారతీయ సంపన్నులకూ పేదలకూ మధ్య అంతరం ఎంత భారీగా వుందంటే ఒక విధంగా చూస్తే బ్రిటిష్ వలస పాలనలోనే ఈ సంపద పంపిణీ ఇప్పటికన్నా కొంత సమానతతో వుండేది. పికెట్టితో సహా ఈ అధ్యయనం రూపొందించిన ఆర్థికవేత్తల బృందం మాట ఇది."



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

అసమానతల అధ్యయన కృషిలో పేరుగాంచిన థామస్ పికెట్టి బ్రిటిష్ పాలన నాటికంటే ఇప్పుడే భారతదేశంలో అసమానతలు అధికంగా వున్నాయని వ్యాఖ్యానించారు. దాంతో పెద్ద దుమారం చెలరేగింది. అయితే ఇప్పుడు ఆయన పరిశీలనే వాస్తవమని మరింత స్పష్టంగా నిరూపించింది. అందరికీ అందుబాటులోకి వచ్చిన అంతర్జాతీయ అసమానతల నివేదిక 2026 వాటికి సంబంధించిన సమస్యలను తేటతెల్లం చేస్తున్నది.

చాలా విజ్ఞానవంతంగానూ విషయ సంపన్నంగానూ వున్న ఆ నివేదికనే ఇలా పేర్కొంటున్నది: "ప్రపంచ అసమానతల నివేదిక 2026 మూడవదిగా వెలువడుతున్నది. 2018, 2022 తర్వాత కీలకమైన సిరీస్‌గా ఇది వస్తున్నది. ప్రపంచవ్యాపితంగా 200 మందికి పైగా మేధావుల కృషి ఆధారంగా ఇది కూర్పు చేయబడింది. వారు ప్రపంచ అసమానతల అధ్యయన ప్రయోగశాలతో అనుబంధంగా వుంటున్నారు. ప్రపంచ అసమానతల చారిత్రిక పెరుగుదలకు సంబంధించిన అతి పెద్ద డేటా సేకరణకు వారు దోహదపడుతున్నారు. అసమానతలకు సంబంధించి ప్రపంచ వ్యాపిత చర్చలకు ఈ సమిష్టి కృషి గొప్పగా సహాయపడగలదు. విధాన నిర్ణేతలు, పౌరులు, అసమానతల తీవ్రతనూ, కారణాలనూ అర్థం చేసుకునే తీరును మార్పు చేయడానికి ఈ బృందం కృషి సహాయపడింది. ప్రపంచ సంపన్నులను వేరుగా వుంచే ప్రక్రియనూ పైన పెరిగే విధంగా పన్ను వ్యవస్థను మార్చవలసిన అవసరాన్ని అర్థమయ్యేలా చేశారు. అంతర్జాతీయంగా ద్రవ్య సంస్కరణలపై సంపద పన్ను, పున:పంపిణీ వేదికలపైన జాతీయ పార్లమెంటుల నుంచి జి20 వరకూ లేవనెత్తడానికి ఈ సమాచారం అందింది.'

కుబేరుల కులుకులు

ప్రస్తుత కాలం భారతీయ మహా కుబేరులకు స్వర్ణయుగంగా మారిందని తాజా నివేదిక చెబుతున్నది. దానివల్ల ప్రపంచంలోకెల్లా అత్యధిక అసమానతలను సృష్టించింది. అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల కన్నా భారతదేశంలోనే అసమానతలు ఆకాశమంటుతున్నాయి. భారతీయ సంపన్నులకూ పేదలకూ మధ్య అంతరం ఎంత భారీగా వుందంటే ఒక విధంగా చూస్తే బ్రిటిష్ వలస పాలనలోనే ఈ సంపద పంపిణీ ఇప్పటికన్నా కొంత సమానతతో వుండేది. పికెట్టితో సహా ఈ అధ్యయనం రూపొందించిన ఆర్థికవేత్తల బృందం మాట ఇది.

ప్రస్తుతం భారతదేశంలో మహా కుబేరుల సంఖ్య 271. 2023లోనే కొత్తగా 94 మంది ఈ జాబితాలో చేరారని 2024 హురున్ పరిశోధనా సంస్థ సంపన్నుల జాబితా చెబుతున్నది. అమెరికాను మినహాయిస్తే మరే దేశంలోనూ ఇంత సంఖ్యలో బిలియనీర్లు లేరు. వారి సంపద మొత్తం కలిపి చూస్తే లక్ష కోట్ల డాలర్లు. మరో విధంగా చూస్తే మొత్తం ప్రపంచ సంపదలో 7 శాతమన్నమాట. ప్రపంచంలోనే అతి సంపన్నులైన జెఫ్ బెజోస్, ఎలన్ మస్క్ వంటి వారి బృందంలో కలసిపోయే విధంగా వున్నారు ముఖేష్ అంబానీ, గౌతం అదానీ, సజ్జన్ జిందాల్ వంటి వారు. బిటిష్ కాలం నాటి వలస పాలనా శక్తుల కంటే భారతదేశ ఆధునిక బూర్జువా వర్గం నాయకత్వంలోని బిలియనీర్ రాజ్ ప్రస్తుతం అధిక అసమానతతో నడుస్తున్నది." అని రాశారా రచయితలు.

ఈ వ్యాఖ్యానం ప్రత్యేకించి చాలా కఠోరంగా కనిపిస్తుంది. ఎందుకంటే ఒకవైపున బార్క్‌లేస్ అధ్యయనాల అంచనా ప్రకారం 8 శాతం జిడిపి పెరుగుదలతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నట్టు చెప్పడం వింటున్నాం. మరికొందరైతే 2027 నాటికి ఇండియా, జపాన్‌నూ జర్మనీని దాటేసి ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందనే అంచనాలు ఇస్తున్నారు.

అన్నీ చూశాకే నివేదిక

కాని ప్రపంచ ఆర్థిక అసమానతల అధ్యయనశాల రచయితలు ఈ నిర్ణయానికి రావడానికి చాలా విషయాలు సేకరించారు. దేశపు మొత్తం రాబడి, అలాగే సంపదలో అగ్రభాగాన వున్న ఒక్క శాతం మంది చేతుల్లో ఎంత కేంద్రీకృతమైందో పరిశీలించారు. ఆదాయం అంటే ఆర్జనల మొత్తం కాగా పొదుపు, మదుపు ఇతర వనరులపై వడ్డీ కాగా, సంపద (లేదా నికర సంపద) అంటే ఆయా వ్యక్తుల లేదా గ్రూపుల స్వంత ఆస్తిగా పరిగణించారు. జాతీయాదాయ లెక్కలను సంపద మొత్తం వివరాలనూ పన్ను పట్టికలనూ సంపన్నుల జాబితాలనూ ఆదాయాలు వినిమయం, సంపదలపై సర్వేలనూ లెక్కకట్టి మరీ ఈ వివరాలు నిగ్గుతేల్చారు.

సంపదను లెక్క కట్టడం కోసం ఆ ఆర్థికవేత్తలు 1922లో బ్రిటిష్, ఇండియా ప్రభుత్వాలు విడుదల చేసిన పట్టికలను పరిశీలించారు. 1930లలో రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో అసమానతలు అత్యధికంగా నమోదైనాయి. ఆ కాలంతో సహా లెక్క తీసుకుని 1947లో దేశానికి స్వాతంత్ర్యం వరకూ లెక్కలు తీశారు. ఈ మొత్తం కాలంలో చూస్తే దేశంలో అత్యధిక సంపన్న శ్రేణిలో వున్న ఒక్క శాతం మంది చేతుల్లో 20 నుంచి 21 శాతం జాతీయ సంపద వుంది. ఈ రోజున ఇదే ఒక్క శాతం అత్యధిక సంపన్న శ్రేణి దేశ ఆదాయంలో 22.6 శాతం కలిగివున్నారు.

అదే విధంగా సంపద అసమానతలు కూడా ఈ ఆర్థికవేత్తలు అధ్యయనం చేశారు. 1961లో భారత ప్రభుత్వం సంపద, అప్పులు, ఆస్తులు వంటి వాటిపై మొదటి భారీ ఇంటింటి సర్వే నిర్వహించింది. అదే సమయంలో ఫోర్బ్స్ బిలియనీర్ సూచీ సమాచారం జోడించి పరిశోధించింది. వీటన్నిటి ద్వారా తేలిందేమంటే దేశంలో అతి సంపన్నులైన ఒక శాతం మంది చేతుల్లో జాతీయ సంపద 40.1 శాతం పోగుపడి వుంది.

దీనికి కారణమేమంటే భారతదేశ మహా కుబేరుల సంఖ్య 1991లో ఒకే ఒక్కరుగా వుంటే 2022 నాటికి 162కు పెరిగింది. ఈ వ్యక్తులందరి చేతుల్లో మొత్తం సంపద భారత దేశ మొత్తం సంపదతో పోల్చి చూస్తే 1991లో ఒక శాతం వుంటే 2022లో 25 శాతానికి చేరింది. అని ఆ రచయితలు పేర్కొన్నారు. 2014లో భారతీయ జనతా పార్టీ తొలిసారి అధికారం చేపట్టాక ఈ అసమానతలు మరీ వేగంగా పెరిగిపోతున్నట్టు కూడా ఆ నివేదిక గుర్తించింది. గత పదేళ్ల కాలంలో చేపట్టిన ప్రధానమైన రాజకీయ, ఆర్థిక సంస్కరణల గురించి ఆ నివేదిక ఇలా వ్యాఖ్యానించింది: 'నిర్ణయాధికారం కేంద్రీకరించుకున్న ఒక నిరంకుశ ప్రభుత్వం బడా వ్యాపార వరాలకూ ప్రభుత్వానికి మధ్య కుమ్మక్కు ఇందుకు దారితీసింది. దీనివల్ల సమాజంపైనా సర్కారుపైనా శ్రుతిమించిన పట్టు పెంచుకునే వీలు కలిగింద'ని నివేదిక తెల్పింది.

సర్కారు చెప్పినవే

ఆరోగ్యం, విద్య, పౌష్టికాహార రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం తప్పక జరగాల్సి వుందని కూడా నివేదిక అభిప్రాయపడింది. 2022-23 కాలంలో భారత దేశంలో అగ్రభాగాన వున్న 167 మంది వ్యక్తుల నికర సంపదపై కేవలం రెండు శాతం సూపర్ పన్ను విధిస్తే జాతీయ ఆదాయంలో 0.5 శాతం రాబడి పెరుగుతుందని అంచనా కట్టింది. తద్వారా ప్రభుత్వం ఈ అవసరమైన పెట్టుబడులు పెట్టడానికి సదుపాయం కల్పించే అమూల్యమైన ద్రవ్యపరమైన వెసులుబాటు దొరుకుతుందని ఆ రచయితలు అంటున్నారు.

ఏమైనా 2018-2022 మధ్య కాలంలో ప్రపంచ అసమానతల నివేదికల్లో భారత దేశానికి సంబంధించిన అధ్యాయాల్లో ఇలాంటి ధోరణుల గురించే పొందుపరిచారు. అవే ఇప్పుడు మరింత ప్రస్ఫుటమయ్యాయి. అయితే ఇది కేవలం పరిశోధన ఆధారంగా తీస్తున్న సైద్ధాంతిక సూత్రీకరణ మాత్రమే కాదు. ఈ ప్రభుత్వమే ఇస్తున్న వాస్తవాల్లోనూ ఇదే కనిపిస్తుంది.

2014-15 నుంచి 2023-24 మధ్య కాలంలో భారీ పరిశ్రమలు సర్వీసులకు సంబంధించి రూ.9,26,947 కోట్ల రుణాలను పారుబాకీలుగా (ఎన్‌పిఎ) ప్రకటించినట్టు ప్రభుత్వం పార్లమెంటు ప్రస్తుత సమావేశాలలోనే లోక్‌సభలో తెలియజేసింది (మూలాధారం: రిజర్వు బ్యాంకుగా పేర్కొంది). అదే విధంగా కార్పొరేట్ పన్నులకు సంబంధించి 2019-20 నుంచి 2023-24 మధ్య కాలంలో రూ.3,67,261 కోట్ల రాబడిని రద్దు చేసినట్టు ఇదే కాలానికి ఇచ్చిన రెవెన్యూ లెక్కలు చెబుతున్నాయి.

అంతులేని అగాథం, కింకర్తవ్యం?

మరోవైపున చూస్తే శ్రామిక ప్రజానీకం జీవనోపాధిని నిర్దాక్షిణ్యంగా హరించి వేయడం జరుగుతున్నది. కొత్త లేబర్ కోడ్‌లు, నిర్ణీత పని దినాలలో ఎన్‌ఆర్‌ఇజిఎ పని హక్కు ఎత్తివేత వంటివి జరుగుతున్నాయి.

2012 ఏప్రిల్4-9 తేదీలలో కేరళలోని కొజికోడ్‌లో జరిగిన సిపిఐఎం 20వ మహాసభ కొన్ని సిద్ధాంత సమస్యలపై ఆమోదించిన తీర్మానంలో మేము ఇలా చెప్పాము: ఏమైనా ప్రస్తుత నయా ఉదారవాద దాడిలో ముందుకొచ్చిన రెండు ధోరణులు దాన్ని నిలబడలేనిదిగా మారుస్తాయి. ఈ విషయం నొక్కి చెప్పడానికి ప్రపంచీకరణకు సంబంధించిన రెండు ముఖ్య లక్షణాలను మరోసారి పేర్కొనవలసి వుంటుంది? మొదటిది: ఈ ప్రక్రియ వల్ల దేశాలలో అంతర్గతంగా పేదలు సంపన్నుల మధ్య అలాగే సంపన్న దేశాలు వర్ధమాన దేశాల మధ్య ఆర్థిక అసమానతలో అది ముడిపడి వుంటుంది. రెండవది: ప్రపంచీకరణ ఉపాధిరహిత అభివృద్ధి అనేదాన్ని తీసుకొచ్చింది.' ఎందుకంటే లాభాలను అత్యధికంగా పిండుకునే పథకం వల్ల అనివార్యంగా మానవ శ్రమ బదులు మరింత సాంకేతికను పెంచడమే జరుగుతుంది గానీ మానవ వనరుల సమర్థతను పెంపొందించడం జరగదు".

కనుక ముందున్న మార్గం స్పష్టంగా కనిపిస్తూనే వుంది. అసమానతల తీవ్రతరం, ఉద్యోగాలు లేకుండా చేయడాన్ని ఎదుర్కొంటూ శక్తివంతంగా పోరాటాలు చేయవలసి వుంటుంది. ఈ అంశంపై అత్యధికంగా సమీకరించడం శ్రామిక ప్రజానీకానికి అవసరం. అలాంటి పోరాటం జరక్కపోతే భారతదేశం అత్యంత దారుణంగా కొద్దిమంది సంపన్నుల రాజ్యం (ప్లూటోక్రసీ)గా మారి సమాజమే అల్లకల్లోలమవుతుంది.

(డిసెంబర్17 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE LIMITED
కార్పొరేట్ కార్యాలయం : "167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600 015.

అనుబంధం-IV స్వాధీనత నోటీసు (స్థిరాస్తి)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద తనకు అందించిన అధికారాలను ఉపయోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీతలు/హామీదారులకు పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించాలని పిలువడమైనది. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అధీకృత అధికారి తనకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు దానిపై వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ చార్జీకి లోబడి ఉంటాయని తెలియజేస్తున్నారు.

రుణగ్రహీత/ సహ రుణగ్రహీత/ హామీదారు(లు) పేరు/ఎల్ఎఎన్ నం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1.శ్రీ.నారాయణ రావు గుంటూరు, రెసిడెంట్ ఆఫ్. డోర్.నం.1-65/2, 2 వ అంతస్తు, ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రి రోడ్డు, తాడిగడప, పెనమక్రు, విజయవాడ-521137... రుణగ్రహీత 2. శ్రీమతి.సుమ గుంటూరు, రెసిడెంట్ ఆఫ్. డోర్.నం.1-65/2, 2 వ అంతస్తు, ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రి రోడ్డు, తాడిగడప, పెనమక్రు, విజయవాడ-521137..... సహ రుణగ్రహీత లోన్ ఖాతా నంబు.: AP/VWD/BENZ/A000000486	రూ. 18,53,129/- (పద్దెనిమిది లక్షల యాభై మూడు వేల నూట ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) 18-09-2025 నాటికి	18-12-2025
[illegible] లోన్ ఖాతా నంబు.: AP/VWD/BENZ/A000000857	[illegible]	18-12-2025
[illegible] లోన్ ఖాతా నంబు.: AP/VWD/IBPT/A000000231	[illegible]	18-12-2025
[illegible] లోన్ ఖాతా నంబు.: AP/VWD/VJDA/A000001122	[illegible]	18-12-2025
[illegible] లోన్ ఖాతా నంబు.: AP/VWD/BENZ/A000000967	[illegible]	18-12-2025
[illegible] లోన్ ఖాతా నంబు.: AP/GNT/GNTR/A000000204	[illegible]	19-12-2025
[illegible] లోన్ ఖాతా నంబు.: AP/GNT/GNTR/A000000366	[illegible]	19-12-2025
[illegible] లోన్ ఖాతా నంబు.: AP/GNT/GNTR/ A00000 0714	[illegible]	19-12-2025

ప్రదేశం : విజయవాడ, తేది : 19.12.2025 సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

'ఉపాధి'ని దెబ్బతీయొద్దు

- ఎస్‌కెఎం కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని దెబ్బతీయొద్దు అని ఎపి సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..'ఉపాధి' చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకొచ్చిన విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామీణ ప్రజల తలసరి ఆదాయం రూ.2,886 కంటే తక్కువ అని ఆవేదన వ్యక్తం చేశారు. 2005లో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎలో గ్రామీణ పేదలకు 100 రోజుల పని కల్పించే విధంగా చట్టం చేశారన్నారు. ఉపాధి చట్టం స్థానంలో కొత్తగా కేంద్రం తెచ్చిన బిల్లును పార్లమెంటు నిపుణుల కమిటీకి పంపించాలని ప్రతిపక్షాలు కోరినా కేంద్ర ప్రభుత్వం సంఖ్యా బలంతో బిల్లును ఆమోదించిందన్నారు. కేంద్రం భరించాల్సిన నిధుల శాతాన్ని 90 నుంచి 60 శాతం తగ్గించడం, రాష్ట్రాల వాటాను 10 నుంచి 40 శాతం పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. ఫలితంగా పేదలకు ఉపాధి కరువవుతుందని తెలిపారు. దీంతో వేతనదారులకు పని దినాలు, వేతనాలు తగ్గుతాయన్నారు. ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ.. ఇప్పటికే వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను రైతాంగం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం, చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడాన్ని ఖండించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు కెవివి ప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధి పథకంపై కేంద్రం వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. ఈ సందర్భంగా విబి జి రామ్ జి బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు కూలీ సంఘం అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు డి హరినాథ్, కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య, ఎఐకెఎఫ్ నాయకులు వెంకటరెడ్డి, కిసాన్ సంఘటన్ కన్వీనర్ మరీదు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీని అవమానించిన కేంద్రం : కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పేరు మార్పు, సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపి, పార్లమెంట్ సాక్షిగా మహాత్మా గాంధీని అవమానించిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు.

విజయవాడలోని దాసరి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పేద ప్రజల ఉపాధిని దెబ్బ తీయడానికి, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈ నెల 22న దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు పెద్దయెత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ పాల్గొన్నారు.

అవినీతికి ఆస్కారమివ్వద్దు : మంత్రి అనగాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజల సంతృప్తి పరిచేలా పనిచేయాలని ఉద్యోగులకు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. విఆర్ఒ, విఆర్ఎ, సర్వేయర్లు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. అవినీతికి సంబంధించిన ఆరోపణలు పెద్దయెత్తున వస్తున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలన్నారు. సచివాలయంలో ఎపి విఆర్ఒ అసోసియేషన్, విఆర్ఎ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, ఎపి గ్రామ సర్వేయర్ల అసోసియేషన్ నేతలు మంత్రిని కలిశారు. తమకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. రోజూ గ్రామ సచివాలయాలకెళ్లి హాజరు వేయించుకోవడం సమస్యగా ఉందని, తాము ఎక్కడ పనిలో ఉంటే అక్కడ నుంచే హాజరు వేసే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు. గ్రామ సర్వేయర్లను టెక్నికల్ పోస్టులుగా గుర్తించాలని కోరారు.

విఆర్ఎలకు పే స్కేలు జీతాలివ్వాలని వినతి

తెలంగాణలో అమలు చేస్తున్న విధంగానే మన రాష్ట్రంలోనూ విఆర్ఎలకు పే స్కేల్ జీతాలు, ప్రమోషన్స్ కల్పించాలని మంత్రి సత్యప్రసాద్‌కు ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం వినతిని అందజేసింది. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. సచివాలయంలో శుక్రవారం మంత్రిని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బందగీ సాహెబ్, కె ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు షేక్ అబ్దుల్ మునాఫ్ ఉన్నారు.

सेन्ट बैंक होम फायनेन्स लिमिटेड
Cent Bank Home Finance Limited
सेन्ट्रल बैंक ऑफ इण्डिया की अनुषंगी Subsidiary of Central Bank of India

అనుబంధం 4 (రూల్ 8(1)) (స్వాధీనతా నోటీసు) స్థిరాస్తి కొరకు

ఏదైతే, దిగువసంతకందారు అయిన సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ శాఖ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్3, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ శాఖకు మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారులను పిలుస్తూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించంలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ శాఖకు మొత్తాన్ని దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.

రుణగ్రహీత, సహ రుణగ్రహీత, హామీదారు పేరు మరియు ఎల్ఎఎన్ నం.	ఆస్తి వివరణ	యొక్క తేది ఎన్‌పిఎ / డిమాండ్ నోటీసు / స్వాధీనత	డిమాండ్ నోటీసులో మొత్తం
శ్రీ.పరస శ్రీకాంత్, తండ్రి. శ్రీ.పరస మురళీ రాధాకృష్ణ, శ్రీమతి. ఎమెల సుజన, భర్త. శ్రీ.పరస శ్రీకాంత్ (సహ రుణగ్రహీత) ఎల్ఎఎన్ : 02504010001047	ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయతీ ఏరియా, గన్నవరం గ్రామం, గన్నవరం తాలూక యొక్క ఆర్ఎస్.నం.424/6, ట్యాక్స్ ప్రకారం మూల్యాంకనం నం.1665, డీడ్ ప్రకారం మూల్యాంకనం నం.3037, భవనం డో.నం.10-71 తో సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 232 చ.గ.లు. (193.97 చ.మీ.లు.) సరిహద్దులు : తూర్పు : నాగిరెడ్డి రాంబాబు, పోలుకొండ కొండలరావు ఆస్తి, పడమర : పంఆచయతీ బజారు, ఉత్తరం : పంచాయతీ బజారు, దక్షిణం : పంచాయతీ బజారు.	10.03.2025 / 01.04.2025 / 12.06.2025 (లాంఛనప్రాయం) 13.06.2025 (భౌతికం)	74,26,075/- + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.

ప్రదేశం : విజయవాడ, తేది : 19.12.2025 అధీకృత అధికారి, సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ
శాఖ : 59ఎ-21-6, బొబ్బ గ్రీన్ విల్లా, 1వ అంతస్తు, ఆర్ ఆర్ గార్డెన్, హై స్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010. ఫోన్ : 8142347626.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం17/2025-26/EE(AM)VJA/DEE/KKD/Dist. తేది.18.12.2025
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీలోని మార్కెట్ యార్డ్ యొక్క ఉత్తరం వైపు కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు కాకినాడ జిల్లాలోని తుని రైతు బజార్ యొక్క మిగిలిన పనికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 2 **పనుల విలువ:** రూ.51.00 లక్షలు. వివరాలను www.eprocurement.gov.in లో ది.19.12.2025, మ.1గం.నుండి చూడవచ్చును. ఫోన్.9182361199.
DIPRNo: 18461/CL/ADVT/1/1/2021-22
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగ్, విజయవాడ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అనకాపల్లి మెయిన్ బ్రాంచ్ (00805), నెహ్రూ చౌక్ జంక్షన్, అనకాపల్లి గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా - 531001. E-mail id: sbi.00805@sbi.co.in

ముందస్తు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత: **శ్రీ మున్నంగి సోమిరెడ్డి,** తండ్రి : శ్రీ తాటి రెడ్డి, డి.నెం.49-53-17/31, వేణు టవర్స్, ఫ్లాట్ నెం.405, బాలయ్యశాస్త్రి లే అవుట్, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: **శ్రీ మున్నంగి సోమిరెడ్డి,** తండ్రి : శ్రీ తాటి రెడ్డి, ఫ్లాట్ నెం.407, 3వ అంతస్తు, శ్రీనివాసం - 1, చోడపల్లి గ్రామం & పంచాయితీ, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా - 531011. వేరొక చిరునామా: **శ్రీ మున్నంగి సోమిరెడ్డి,** తండ్రి: శ్రీ తాటి రెడ్డి, డీలర్ సేల్స్ మేనేజర్, రామ్‌కోర్, ప్లాట్ నెం.200 ఎ, బి-ఆటో నగర్, విశాఖపట్నం - 530012. వేరొక చిరునామా: **శ్రీ మున్నంగి సోమిరెడ్డి,** తండ్రి : శ్రీ తాటి రెడ్డి, డి.నెం.26-146, యలమక్రు రోడ్డు, యలమక్రు, కృష్ణాజిల్లా - 521157 **(Housing Loan A/c No. 38855148160 & Suraksha Loan A/c No.38855161124 and Top - Up Loan A/c No.42651088154)**

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనకాపల్లి మెయిన్ బ్రాంచ్ (00805), నెహ్రూచౌక్ జంక్షన్, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా,** యొక్క అధీకృత అధికారి **తేది.11-08-2025**న జారీచేసిన డిమాండ్ నోటీసు **(తేది.26.08.2025న ప్రజాశక్తి & ది టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రికలలో ప్రచురించబడినది)**లో తెలిపిన విధంగా **తేది. 11-08-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.28,90,023/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంభై వేల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.12.08.2025** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది (ఏవైనా జమలు ఉన్నచో మినహాయించబడును).

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.28.10.2025**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 31-10-2025న (ప్రజాశక్తి (తెలుగు)** మరియు **ది టైమ్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది. మరియు స్వాధీనత నోటీసు జారీ చేసిన **తేది.28.10.2025 నాటికి ప్రస్తుతము ముగింపు హెచ్‌టిఎల్ లోన్ రూ.27,03,496/- + సురక్ష లోన్ రూ.72,045/- + టాప్ అప్ లోన్ రూ.1,96,506/- = మొత్తం రూ.29,72,047/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల నలభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు తేది.29.10.2025 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీ మరియు సర్ఫేసి సంబంధిత ఇతర ఛార్జీలు మొ॥ వాటితో సహా కలిపి చెల్లించవలసినదిగా కోరడమైనది.**

తేది.11-08-2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

ప్రస్తుత ముగింపు బ్యాలెన్స్ మొత్తం **తేది.16.12.2025 నాటికి హెచ్‌టిఎల్ నకు రూ.27,71,344/- + సురక్ష లోన్ నకు 72,835/- + ఇన్‌స్టా టాప్ అప్ లోన్ నకు 1,98,818/- = మొత్తం రూ.30,42,997/-** (అక్షరాల ముప్పై లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.17.12.2025** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర సంభవనీయ **SARFAESI** ఛార్జీలు మొ॥నవి.

షెడ్యూలు-"సి" - స్థిరాస్తి వివరములు

పార్ట్-2: (షెడ్యూలు బి) నందు చెప్పబడిన అన్ని తనఖా దస్తావేజులు/డీడ్(లు)లో గల అన్ని బ్యాంకు వారికి తనఖా ఉంచబడిన స్థిర ఆస్తి యొక్క పూర్తి వివరములు.

విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, యలమంచిలి సబ్ రిజిష్టర్, అచ్యుతాపురం మండలం, చోడపల్లి గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.155 పార్ట్ లోని ఎ.0.84 సెంట్లు లేదా 4065.6 చ॥గ॥లు లేదా 3399.37 చ॥మీ॥లు గల స్థలం, దీనిలో మొత్తం 4065.6 చ॥గ॥ల విస్తీర్ణంలో 59.00 చ॥గ॥లు లేదా 49.32 చ॥మీ॥ల అవిభాజ్యపు & అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "శ్రీనివాసం -1" అను పేరు గల అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు నందు 1240 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలు మొ॥వాటితో సహా) విస్తీర్ణం మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.407 ఆస్తి **శ్రీ మున్నంగి సోమిరెడ్డి, తండ్రి : శ్రీ తాటి రెడ్డి గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6447/2019, తేది.18.10.2019) మరియు డిపాజిట్ మెమొరాండం టైటిల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6456/2019, తేది.19.10.2019) ప్రకారం. స్థలమునకు హద్దులు: తూర్పు** : కాకి రాంబాబు @ అనుసూరి రమణ & ఇతరులుకు చెందిన భూమి, **దక్షిణం** : 40 అ॥ల రోడ్డు, **పడమర** : బుడ్డా జగదేశ్వరరావు గారికి చెందిన భూమి, **ఉత్తరం:** సూబినేని సురేష్ & అనసూరు తాతాలు గార్లకు చెందిన భూమి. **ఫ్లాట్ నెం.407కు హద్దులు: తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై & కామన్ కారిడార్, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది: 16-12-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: అనకాపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జనసేన ఎమ్మెల్యేలతో పవన్ 'వన్‌టు వన్'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పనితీరు మెరుగుపర్చుకుని ప్రజల్లో చిరస్థాయిగా నిలవాలని జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సూచించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలతో వన్‌టు వన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్తమాన, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి నియోజకవర్గం ఆర్థికంగా బలోపేతం కావాలని, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు పెంచాలని, మహిళలు, రైతుల సంక్షేమాన్ని విస్మరించకుండా ముందుకెళ్లాలన్నారు. నియోజక వర్గాల్లో పార్టీ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నియోజకవర్గ అభివృద్ధిపై పార్టీ కేడర్‌తో ఎప్పటికప్పుడు చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ తీరుపై రిఫరెండం : సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన సంతకాల సేకరణ ప్రభుత్వ పనితీరుకు రిఫరెండమని వైసిపి వైద్యుల విభాగం అధ్యక్షులు సీదిరి అప్పలరాజు తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 1.60 కోట్ల కుటుంబాలుంటే 1.04 కోట్ల సంతకాలు వచ్చాయని అన్నారు. హామీల అమల్లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్న భావన ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. 18 నెలల్లోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పులు చేశారని అన్నారు. రోజుకు రూ.550 కోట్లని, ఒక్కరోజు అప్పుతో ఒక మెడికల్ కళాశాల పూర్తవుతుందని వివరించారు. అయినా ప్రైవేటీకరణకే మొగ్గు చూపారని వివరించారు.

ప్రజలపై యూజర్ ఛార్జీలు

మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించి ప్రజల నుండి యూజర్ ఛార్జీల రూపంలో పెనుభారం వేస్తున్నారని మాజీ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. ఇకపై నాణ్యమైన ఉచిత వైద్యం అనే మాటే వినిపించదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
ఫారం నెం.VII

Ref: B1/97/2025 **ది.19-12-2025**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం **ఏలూరు** జిల్లా, **బుట్టాయిగూడెం** మండలం, **కురసకన్నప్పగూడెం** గ్రామములో అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2025-26నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు వరరామచంద్రపురం మండలం, చొక్కనపల్లి గ్రామం, చింతూరు డివిజన్, అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం, కురసకన్నప్పగూడెం గ్రామములో అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు మండలం: బుట్టాయిగూడెం గ్రామం: కురసకన్నప్పగూడెం

వ. సం.	ఎల్.పి. నెం.	సర్వే నెం.	వివరణ	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7				8
1	44	13	స.పుంజ	1.076	పాకనాటి రాజశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం.63	ఎల్.పి. నెం.45	ఎల్.పి. నెం.46	ఎల్.పి. నెం.43	కొబ్బరి-55, మామిడి-65, తాడి-21, డ్రిప్, పైపులైను
2	123	40	స.పుంజ	3.747	పాకనాటి చంద్రశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 121	కోట రామ చంద్ర పురం	ఎల్.పి. నెం. 124	ఎల్.పి. నెం. 118	పామాయిల్-248, కొబ్బరి 168, వేప-16, సీతాఫలం-6, బోరు-1, డ్రిప్, పనస-2, కుంకుడు-2, మామిడి-2, చింత-9, తాటి-12, టేకు-9, డ్రిప్, షెడ్-1
3	43	13	స.పుంజ	1.147	పాకనాటి చంద్రశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 63	ఎల్.పి. నెం. 45	ఎల్.పి. నెం. 44	ఎల్.పి. నెం.42, 187, 189, 188	మామిడి-58, కొబ్బరి-85, చింత-8, తాడి-9, టేకు-6, జీడిమామిడి-2, వేప-4, బోరు, డ్రిప్
4	122	15	స.పుంజ	1.055	పాకనాటి చంద్రశేఖర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 55	కోట రామ చంద్ర పురం	ఎల్.పి. నెం. 118	ఎల్.పి. నెం. 54, 53, 51	పామాయిల్-85, కొబ్బరి 75, చింత-23, టేకు-13, జామాయిల్-1, వేప-18, తాటి-8, సీతాఫలం-11, డ్రిప్
5	46	13	స.పుంజ	1.27	పాకనాటి విజయ భాస్కర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 63, 70	ఎల్.పి. నెం. 45	ఎల్.పి. నెం. 48	ఎల్.పి. నెం. 44	కొబ్బరి-62, మామిడి-28, జీడిమామిడి-6, తాడి-3, టేకు-5, పనస-6, నేరేడు-1, బోరు-1, సర్వీసు కనెక్షన్-1, షెడ్-1
6	69	20	స.పుంజ	3.354	పాకనాటి విజయ భాస్కర్ తండ్రి: ఆదినారాయణ	ఎల్.పి. నెం. 75, 74	ఎల్.పి. నెం. 65, 70	ఎల్.పి. నెం. 71, 72	ఎల్.పి. నెం. 66, 68	తాడి-26, వేప-8, టేకు-2, మునగ-13
7	127		స.పుంజ	1.22	కోటం సూర్యనారాయణ తండ్రి: పెంటయ్య	ఎల్.పి. నెం. 139, 140	ఎల్.పి. నెం. 126	ఎల్.పి. నెం. 128	ఎల్.పి. నెం. 121, 124	జీడిమామిడి-56
మొత్తం:				12.869						

ఈ భూముల ప్లాను శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. చట్టములో అంశములను అనుసరించి ఈ ప్రతిపాదిత భూసేకరణ జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామము నందు నూతన భూసేకరణ మరియు పునరావాస పున:స్థాపన న్యాయమైన, పారదర్శక నష్టపరిహారం పొందే హక్కు చట్టం, 2013 అనుసరించి ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపి ఇందు అర్హులైన నిర్వాశిత కుటుంబములు గాని, ప్రభావిత కుటుంబములు లేవని నివేదిక ఆధారంగా నిర్ధారించడమైనది.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **కె.సతీష్**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), ఆర్.ఎం.సి. యూనిట్-1, కొవ్వూరు

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
నమోదిత కార్యాలయం: నెం. 769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సాలై, చెన్నై-600002.
(సెక్షన్ రూల్ 8 (1) క్రింద-స్థిరాస్తి కొరకు) స్వాధీనతా నోటీసు

[illegible]

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తీసుకున్న తేది
1	శాఖ : గుడివాడ లోన్ నెం.: 700009665870 [illegible]	[illegible]	21.08.2025 & 748065	16.12.2025
2	శాఖ : గుడివాడ లోన్ నెం.700009644744 [illegible]	[illegible]	21.08.2025 & 732565	16.12.2025

తేది - 20.12.2025, ప్రదేశం - కృష్ణా అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఇ- వేలం నోటీసు
పేలుడు మరియు అగ్ని కారణంగా దెబ్బతిన్న సుమారు 76, 300 కిలోల ఎమ్ఎస్ ఏంజిల్స్/చానెల్స్ (ఇఓటిక్రేన్ మెటీరియల్ మొదలైన వాటితో సహా) ఎస్ఎస్, జిఐ షీట్స్, మోటార్స్, పంప్స్, కాంప్రెసర్స్ మొదలైనవి.

మెసెర్స్.ప్రీమియర్ ఎక్స్‌ప్లోసివ్స్ లిమిటెడ్‌కు చెందిన "సుమారు 76, 300 కిలోల ఎమ్ఎస్ ఏంజిల్స్/చానెల్స్ (ఇఓటి క్రేన్ మెటీరియల్ మొదలైన వాటితో సహా) ఎస్ఎస్, జిఐ షీట్స్, మోటార్స్, పంప్స్, కాంప్రెసర్స్ మొదలైనవి" "పర్ యుఓఎమ్" ఆధారంగా ఖచ్చితంగా "ఎక్కడ ఉంది", 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'కంప్లైయింట్ లేకుండా' తరలించడం కొరకు ఇ-వేలంలో పాల్గొనేందుకు ఆసక్తిగల కొనుగోలుదారులను ఆహ్వానించడమైనది. పై పదార్థాల నివృత్తిని ఎస్‌వై.నం.1490, కాటేపల్లి ((గ్రా), యాదాద్రి, భువనగిరి, హైదరాబాద్, తెలంగాణ వద్ద **20.12.2025 నుండి 05.01.2026,** ఉ.10 గం. నుండి సా.5 గం. మధ్య పని దినములలో మాత్రమే తనిఖీ నిర్వహించబడును. తనిఖీ కొరకు దయచేసి **శ్రీ.వై.పి.శర్మ, 9849652338** లేదా **వెంకటేశ్వరరావు, 9849645427**ను సంప్రదించగలరు.

06.01.2026న ఇ వేలం నిర్వహించబడును

ఇ వేలం షరతులు మరియు నిబంధనలను కలిగి ఉన్న ఫారం కొరకు దయచేసి శ్రీ.అతుల్ హలర్నాకర్-7738164069 ని సంప్రదించగలరు లేదా వెబ్‌సైట్ https:// www. sealthedeal.co.in/ నుండి డౌన్లోడ్ చేసుకోగలరు.

వేలం నిర్వహించేవారు : సీల్ ది డీల్, నమోదిత కార్యాలయం : నాలుగవ అంతస్తు, కార్యాలయం నం.2, కింగ్స్ మాల్, ప్లాట్ నం.1బి1, జిల్లా సెంటర్, రోహిణి సెక్టార్ 10, న్యూ ఢిల్లీ, ఢిల్లీ-110085.

ఫారం మరియు ఇఎమ్‌డి డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించడానికి చివరి తేది : 05.01.26

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: చోళా క్రెస్ట్, సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, టి.ఎన్.
ఇ-వేలం విక్రయ నోటీసు (ఇ-బిడ్డింగ్ అమ్మకం ద్వారా మాత్రమే)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద స్థిరాస్తి సెక్యూర్డ్ అసెట్స్ యొక్క విక్రయ నోటీసు

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) కాలమ్ (సి)లో దిగువ వివరించిన స్థిరాస్తు(లు) తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన కాలమ్ (ఎ)లో చూపించబడినవి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు వసూలు చేయబడింది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా కాలమ్ (డి)లో వివరించిన విధంగా [illegible]

క్ర. సం.	[A] లోన్ ఖాతా నం. రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేర్లు	[B] సమాచారం	[C] స్థిరాస్తి వివరణ	[D] స్వాధీనత విధానం	[E & F] రిజర్వ్ ధర / ధరావతు మొత్తం	[G] వేలం తేది మరియు సమయం
1.	లోన్ ఖాతా నం.: LAP1MIR000169326 1. శ్రీ/శ్రీమతి. కనమర్లపూడి ప్రదీప్ 2. శ్రీ/శ్రీమతి. కనమర్లపూడి ఆది పుల్లారావు 3. శ్రీ/శ్రీమతి. కనమర్లపూడి శిల్ప [illegible]	28.08.2025 నాటికి రూ.20,00,919/- [illegible]	[illegible]	[illegible]	రూ. 27,68,946/- [illegible] రూ. 2,76,894/- [illegible]	22.01.2026, ఉ.02.00గం.ల నుండి సా.04.00 గం.ల వరకు [illegible]

[illegible]

తేది : 19.12.2025 అధీకృత అధికారి,
ప్రదేశం: పెడ్డర, ఆంధ్రప్రదేశ్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, తరఫున

విబి - జి ఆర్ఎంఎ జి బిల్లు రాజ్యసభలో ఆమోదం

- ప్రతిపక్షాల వాకౌట్, పార్లమెంట్ ఆవరణలో బైఠాయింపు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్‌లో అర్థరాత్రి ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. గ్రామీణ పేదల జీవనోపాధికి కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విబి - జి రామ్ జి బిల్లును ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్‌లో బైఠాయించారు. గురువారం లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన వెంటనే, రాజ్యసభలో ఆమోదం కోసం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చర్చను ప్రారంభించారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. విస్తృత పరిశీలన అవసరమని, దీన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీ లేదా సెలెక్ట్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశాయి. కేంద్రం ఏకపక్ష ధోరణి ప్రదర్శించింది, ప్రతిపక్షాల అభ్యర్థనను తిరస్కరించింది. ప్రభుత్వం మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించుకుంటున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభను వాకౌట్ చేసి, ప్రవేశద్వారం వద్ద బైఠాయించారు. రాత్రంతా ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ ఆవరణలోనే ఆందోళన కొనసాగించారు. గాంధీ, ఠాగూర్ ఫొటోలు ఉన్న బ్యానర్లను ప్రదర్శించారు. ఉపాధి హామీ నుంచి మహాత్మాగాంధీ పేరు తొలగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన బిల్లును, పేరు మార్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. మోడీ సర్కారు బుల్డోజ్ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. పార్లమెంటరీ ప్రక్రియలను, ప్రజాస్వామ్య సంప్రదింపులను ఇలా నిర్లక్ష్యం చేయడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. కేంద్రం ఈ సమావేశాల్లో మహాత్మ గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ వారసత్వాలను అవమానించిందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌ను "అవమానించడం"తో సమావేశాలు ప్రారంభించి, జాతిపిత మహాత్మా గాంధీని "అవమానించడం"తో ముగించిందని అన్నారు. వాయు కాలుష్యంపై చర్చించకుండా కేంద్రం పారిపోయిందని అన్నారు. "14 బిల్లులు తీసుకువస్తామని మాకు చెప్పారు. వాటిలో రెండు మణిపూర్‌పై కేవలం లాంఛనప్రాయం, గ్రాంట్ కోసం అనుబంధ డిమాండ్ ఉన్నాయి. మొత్తం 12 బిల్లుల్లో ఐదు ప్రవేశపెట్టలేదు. వారు బిల్లులు తీసుకురావడానికి ఇష్టపడనప్పుడు వారు ఈ సమాచారం ఎందుకు ఇస్తారో నాకు తెలియదు" అని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తే జనం రోడ్లపై తిరగనివ్వరని రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే బిజెపి నాయకులను హెచ్చరించారు.



గ్రీన్‌కార్డ్ లాటరీ ప్రోగ్రామ్ నిలిపివేత

- యూనివర్సిటీల్లో కాల్పుల నేపథ్యంలో ట్రంప్ నిర్ణయం

వాషింగ్టన్ : అమెరికా గ్రీన్‌కార్డ్ లాటరీ ప్రోగ్రామ్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. ఈ విషయాన్ని హోంల్యాండ్ సెక్యూరిటీ చీఫ్ క్రిస్టి నోయెమ్ శుక్రవారం సోషల్ మీడియా ఎక్స్‌లో తెలిపారు. ఇటీవల ఎంఐటి, బ్రౌన్ విశ్వవిద్యాలయాల్లో దుండగుడు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మరణించిన సంగతి తెలిసిందే. అయితే ఈ దాడి చేసిన దుండగుడు పోర్చుగల్ దేశానికి చెందిన 48 ఏళ్ల వాలెంటే అని , అతను గ్రీన్ కార్డ్ లాటరీ ద్వారా అమెరికాలోకి ప్రవేశించాడని పోలీసులు తేల్చారు .. దీంతో ఈ విధానాన్ని నిలిపేస్తూ ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిందితుడు న్యూ హాంప్‌షైర్‌లో తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడని కూడా పోలీసులు తెలిపారు. 2017 నుండి అమెరికాలో నివసిస్తున్నాడని, ఎంఐటి ప్రొఫెసర్‌ను అతను హత్య చేశాడని ప్రావిడెన్స్ మేయర్ బ్రెట్ స్మైలీ ప్రకటించారు.

పోలీసు స్టేషన్‌లో లైంగిక దాడి

న్యూఢిల్లీ : నోయిడాలోని ఒక పోలీసు స్టేషన్‌లో అక్రమంగా 14 గంటలపాటు నిర్బంధించి, కస్టడీలోనే లైంగిక దాడికి పాల్పడ్డారని ఒక మహిళా న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాల్సిందిగా సుప్రీంకోర్టు శుక్రవారం కేంద్రానికి, యుపి ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జనవరి 7కల్లా వీటిపై స్పందించాల్సిందిగా కోరింది. దాడి జరిగిందని చెబుతున్న సమయంలో ఆ పోలీసు స్టేషన్‌లోని సిసిటివి కెమెరా ఫుటేజీని తొలగించకుండా లేదా ధ్వంసం చేయకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా గౌతమ్ బుద్ధ నగర్ పోలీసు కమిషనర్‌ను కూడా ఆదేశించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ఎన్.వి.అంజారియాలతో కూడిన బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

ఎస్ఐఆర్‌తో భారీగా ఓట్ల కోత

- తమిళనాడు 97 లక్షలు, గుజరాత్‌లో 73.7 లక్షలు
- ముసాయిదా విడుదల చేసిన ఇసిఐ
- బిజెపి ఓట్ చోరీ వల్లే అత్యధికంగా తొలగింపులు : ప్రతిపక్షాలు

చెన్నై : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో తమిళనాడులో 97 లక్షలు, గుజరాత్‌లో 73.7 లక్షల మంది ఓటర్లను తొలగించారు. వలసలు, మరణం, బోగస్ ఓట్లను భారీగా తొలగించినట్టు అధికారులు చెబుతున్నారు. సవరించిన జాబితాలో అర్హులైన ఓటర్లను చేర్చడానికి దావాలు, అభ్యంతరాల కోసం 2026 జనవరి 18 వరకు గడువు ఉంటుందని తమిళనాడు సిఇఒ కార్యాలయం శుక్రవారం తెలిపింది. తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారి విడుదల చేసిన వివరాల ప్రకారం, 66.4 లక్షల మందిని వలస వెళ్లినందున ముసాయిదా జాబితా నుంచి తొలగించారు. మరో 26.9 లక్షల మంది మరణించినట్టు గుర్తించారు. 3.98 లక్షల మంది ఓటర్లు బహుళ చోట్ల నమోదు చేసుకున్నట్టు కనుగొన్నట్టు ఇసి పేర్కొంది. 5.43 కోట్ల మంది ఓటర్ల నుంచి గణన పత్రాలు సేకరించినట్టు తెలిపింది. ఇది రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 84.81 శాతానికి సమానం. ఈ నెల 19 నాటికి, "6,41,14,587 మంది ఓటర్లలో, 5,43,76,755 మంది ఓటర్లు గణన పత్రాలను సమర్పించారు.

గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితా కూడా శుక్రవారం ఇసి విడుదల చేసింది, ఇందులో సుమారు 73.7 లక్షల పేర్లు తొలగించారు. గుజరాత్ ప్రధాన ఎన్నికల అధికారి అందించిన డేటా ప్రకారం, ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 18.07 లక్షల మంది ఓటర్లు మరణించినట్టు గుర్తించి.. వాటిని తొలగించారు. 51.86 లక్షల మంది ఓటర్లు "చిరునామా మారారు / గైర్హాజరు" అని గుర్తించి.. ఆ పేర్లను తీసివేశారు. 3.81 లక్షల మంది ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు చేసుకున్నట్టు గుర్తించారు.

18 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ గడువు

తమిళనాడు, గుజరాత్ సిఇఒ కార్యాలయాలు సవరించిన జాబితాలో అర్హులైన ఓటర్లను చేర్చడానికి అభ్యంతరాలు , ఫిర్యాదుల స్వీకరణ గడువు జనవరి 18, 2026 వరకు ఉంటుందని తెలిపాయి. "ఈ నెల 19 నుంచి వచ్చే నెల 18 వరకూ అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ గడువులోగా తొలగించిన వారు ఓటర్ల జాబితాలో తిరిగి చేర్చవచ్చు," అని అధికారులు పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గోవా, పుదుచ్చేరి , లక్షద్వీప్‌తో సహా మూడు రాష్ట్రాలు , రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించిన కొన్ని రోజుల తర్వాత శుక్రవారం తమిళనాడు, గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసింది. బిజెపియేతర ప్రభుత్వాలను దెబ్బతీయటానికే ఎస్ఐఆర్ ప్రక్రియను ఇసిఐ చేపట్టిందని పలువురు విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీ వర్గాల ఓట్లను తొలగించి, వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఓట్‌చోరీకి పాల్పడుతున్నారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

శరణార్థుల సంస్థ హై కమిషనర్‌గా బర్హామ్ సలీహ్

- ఐరాస జనరల్ అసెంబ్లీ నిర్ణయం
- ఇరాక్ మాజీ అధ్యక్షుడుగా పని చేసిన సలీహ్

జెనీవా: ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ గురువారం మాజీ ఇరాక్ అధ్యక్షుడు బర్హామ్ సలీహ్‌ను ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ హైకమిషనర్‌గా ఎన్నుకుంది.. యూఎన్ జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెర్రెస్ సలీహ్‌ను మాజీ శరణార్థుల చీఫ్ పదవికి సిఫారసు చేశారు. ఆయన "సీనియర్ దౌత్య, రాజకీయ, పరిపాలనా నాయకత్వ అనుభవాన్ని" పరిగణనలోకి తీసుకుని బాధ్యతలు అప్పగిస్తున్నామని వివరించారు. దీంతో 193 మంది సభ్యులు ఉన్న జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా సలీహ్‌ను అమోదించింది.. సలీహ్ ఎన్నిక అధికారికంగా ప్రకటించడంతో దౌత్యవేత్తలు చప్పట్లు కొట్టారు. "సానుభూతి, ఆచరణాత్మకత , అంతర్జాతీయ చట్టం పట్ల సూత్రప్రాయమైన నిబద్ధతపై ఆధారపడిన నాయకత్వ విధానాన్ని తెలియజేస్తుంది" అని సలీహ్ అన్నారు. 1970 సంవత్సరం తర్వాత మధ్యప్రాచ్యం నుండి ఎన్నిక కావటం ఇదే మొదటిసారి. 65 ఏళ్ల కుర్దిష్ శరణార్థుల కోసం యూఎన్ హైకమిషనర్‌గా జనవరి 1 నుండి భాధ్యతలు చేపట్టనున్నారు.

ఉక్రెయిన్‌కు రూ.87 వేల కోట్లు రుణం : ఇయు

బ్రస్సెల్స్ : ఉక్రెయిన్‌కు మద్దతుగా రూ.87 వేల కోట్లు రుణం యూరోపియన్ యూనియన్ (ఇయు) ఆమోదించింది. ఇయు కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా శుక్రవారం వెల్లడించారు. రష్యాతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్‌కు నిధులు సమకూరుస్తున్నామన్నారు. రూ.87 వేల కోట్లు రుణంను వడ్డీ లేకుండా ఇస్తున్నామని తెలిపారు. ఉక్రెయిన్ ఆర్థిక అవసరాలు తీర్చడంతో పాటు, వచ్చే రెండేళ్లలో సైనికపరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. అయితే రష్యా స్తంభింప చేసిన ఆస్తులను ఉపయోగించకుండా నిధులు సమకూరుస్తామని ప్రకటించారు. ఈ ఒప్పందంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమ దేశానికి ఈ రుణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇది కీవ్‌కు రక్షణగా నిలబెడుతుందని, ఇయుకు కృతజతలు తెలిపారు. అయితే దీన్ని రష్యా ఖండించింది. ఇయు అధ్యక్షురాలు ఉర్సులావాన్ డెర్ లేయన్ యుద్ధోన్మాదాన్ని పెంచుతున్నారని రష్యా ప్రత్యేక ప్రతినిధి కిరిల్ డిమిత్రివ్ విమర్శించారు. అయితే ఒప్పందంపై ఇయూలో ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తుంది. ముఖ్యంగా రష్యా ఆస్తులను స్తంభింపచేయాలనే ప్రతిపాధనను పలు దేశాలు వ్యతిరేకించాయి. నిబంధనలకు వ్యతిరేకంగా అలా చేస్తే కోర్టుల జోక్యం చేసుకుని నష్ట పరిహారం తిరిగి చెల్లించాల్సి వస్తుందని ఆ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మరోవైపు ఈ ఒప్పందంతో హంగేరీ, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా దేశాలు తమపై ఆర్థిక భారం పెరుగుతుందని దీన్ని వ్యతిరేకించాయి. అయితే ఉక్రెయిన్ యుద్ధం అనంతరం రష్యా నుండి నష్ట పరిహారం వసూలు చేసిన తరువాతే ఇచ్చిన రుణాన్ని తిరిగి చెల్లించేలా ఇయు ఒప్పందం చేయడం గమనార్హం.

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010. ఫోన్ నం.: 0866-2474644.

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 15.10.2025 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, **రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతలు : 1) మెసర్స్ సహస్ర సూపర్ మార్కెట్,** ప్రతినిధియైన దీని **యజమాని మల్లిపెద్ది వేంకటేశ్వర రావు, 2) శ్రీ మల్లిపెద్ది వేంకటేశ్వర రావు తండ్రి రంగారావు మల్లిపెద్ది, 3) శ్రీమతి మల్లిపెద్ది రోజా భర్త మల్లిపెద్ది వేంకటేశ్వర రావు, 4) శ్రీమతి మల్లిపెద్ది కావ్య తండ్రి మల్లిపెద్ది వేంకటేశ్వర రావు** అనువారిని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 14.10.2025 నాటికి **రూ.54,00,070/- (రూపాయలు యాభై నాలుగు లక్షల డెబ్బై మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సర్వజనులకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనిఇందు దిగువ వివరించిన ఆస్తిని **19 డిసెంబర్ 2025**న **స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐకెఎఫ్** కు 14.10.2025 నాటికి బకాయిగా **రూ.54,00,070/- (రూపాయలు యాభై నాలుగు లక్షల డెబ్బై మాత్రమే)**లను దానిపై తదుపరి వడ్డీ& చార్జీలతోసహా చెల్లించుటకులోబడిఉంటుంది.
"చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది, అమ్మకం లేదా ట్రాన్స్‌ఫర్ కొరకు నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయమునైనా అన్ని ఖర్చులు, చార్జీలు & వెచ్చించిన వ్యయాలుతోపాటు "ఐకెఎఫ్"కు గల బకాయిలను ఒకవేళ రుణగ్రహీత క్లియర్‌చేసినట్లైతే, "ఐకెఎఫ్" అనునది సెక్యూర్డ్ అసెట్స్‌ను విక్రయించదు లేదా బదిలీచేయదు మరియు సెక్యూర్డ్ అసెట్స్‌ల అమ్మకం మరియు బదిలీ కొరకు "ఐకెఎఫ్" ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోదు.
ఆస్తి యొక్క షెడ్యూలు: ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, పటమట వద్ద సబ్-రిజిస్ట్రార్ పటమట పరిధిలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధుల్లో ఆర్ఎస్ నం.68/1 మరియు 330.5చ.గ.ల ఖాళీ ల్యాండ్ ఇంటి డోర్ నం.64-6-10జి, అసెస్మెంట్ నం.1073217623 యొక్క ఆస్తి మొత్తం భాగం. దానికి సరిహద్దులు: **తూర్పు:** వడ్లమూడి ఆంజనేయులు ఆస్తి-38.6అ.లు, **దక్షిణం:** 30.0అ.ల వెడల్పు రోడ్డు & ఎగ్జిక్యూంట్ మిగతా ఆస్తి-75.0అ.లు, **పడమర:** చెన్నుపాటి సీతమ్మ ఆస్తి-41.0అ.లు, **ఉత్తరం:** పిఎస్ఆర్ ప్రసాద్ ఆస్తి-75.0అ.లు.

తేది: 19.12.2025, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలీ: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదిలలో ఆమోదించబడతాయి.

క్ర సం	లోను అకౌంట్ నెం.	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	98615342	హోమ్ లోన్	1. గ్రమ్ రమేష్ 2. గ్రమ్ సుజాత	04.12.2025	INR 5,81,994.13/-
	ఆస్తి చిరునామా : ఆంధ్రప్రదేశ్-522301, గుంటూరు జిల్లా, కొల్లూరు ఉపజిల్లా, కొల్లూరు మండలం, హెచ్/ఓ ఈపూరు, ఈపూరు లంక గ్రామ పంచాయతీ, ఈపూరు గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.498-4 పరిధి ఎ.లు. 0.05 3/4 సెంట్లు. బయట ఎ.లు. 0.23 సెంట్లు, డో.నం.499-2 పరిధి ఎ.లు. 0.34 1/4 సెంట్లు. మొత్తం ఎ.లు. 0.04 సెంట్లు, డో.నం.6-47 ఖాళీ సైట్ పరిధి 242 1/2 చ.గ.లు. లేదా 202.73 చ.మీ.లు. సైట్ బయట ఎ.లు. 0.40 సెంట్లు. పై 2 డో.నం.లు అందులో ధర్మం ద్వారా ఏర్పడినవి మరియు **హద్దులు :** తూర్పు : సొంటి వెంకయ్య సైట్, పడమర : పడమట మాణిక్యం సైట్, ఉత్తరం : పడమట మాణిక్యం సైట్, దక్షిణం : డొంక రోడ్డు.				
2	60614134	ఆస్తి పై లోను	1. కాటూరి సురేష్ 2. కాటూరి హెన సుజన్	31.10.2025	INR 3,83,469.77/-
	ఆస్తి చిరునామా : ఆంధ్రప్రదేశ్-522212, గుంటూరు జిల్లా, చేబ్రోలు ఉపజిల్లా, గొడవర్రు గ్రామ పంచాయతీ (ట్యాక్స్ రసీదు ప్రకారం డో.నం.3-578, మూల్యాంకనం నం.578) యొక్క సర్వే నం.195, గొడవర్రు గ్రామం, చేబ్రోలు మండలం, గొడవర్రు గ్రామంలో ఉన్న ఆర్‌సిసి భవనం ఇంటి డో.నం.3-578 ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 145.2 చ.గ.లు. లేదా 121.40 చ.మీ.లు. లతో పాటు 1120-00 చ.అ.లు. (డాక్.నం.1553/2021) క్రింది విధమైన **సరిహద్దులు :** తూర్పు : అరమళ్ల సుధారాణి సైట్, పడమర : రాయపాటి భారతి సైట్, ఉత్తరం : పంచాయతీ బజారు, దక్షిణం: కాకాని సుబ్బారావు సైట్.				
3	121627215	ఆస్తి పై లోను	1. మెరుగుమల బాలశౌరి 2. మెరుగుమల అపర్ణ	06.12.2025	INR 7,56,553.40/-
	ఆస్తి చిరునామా : ఎ.పి., కృష్ణ, కంచికచర్ల సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలో ఉన్న వీరులపాడు మండలం, జమ్మవరం గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.14-1సి లో ఉన్న మూల్యాంకనం నం.221, బేరింగ్ డో.నం.1-82 తో ఆర్‌సిసి భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 121 చ.గ.లు. మరియు ఉన్న **హద్దులు :** తూర్పు : ఉమ్మడి దారి, గుజ్జర్లపూడి ఏసు ఇల్లు, దక్షిణం : మెరుగుమల అబ్రహాం ఇల్లు, పడమర : కొండల నరసింహారావు ఇల్లు, ఉత్తరం : పంచాయతీ సిమెంటు రోడ్డు.				

మీకు తెలియజేయవలసినది ఏమనగా **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** కు బకాయిలను చెల్లించవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

తేది : 20.12.2025
ప్రదేశం : గుంటూరు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై- 400093.

డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి IV/470A (పాతది)W/638A (కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567 మా నమోదిత కార్యాలయం ఉంది మరియు వివిధ ప్రదేశాలలో దీని శాఖా కార్యాలయాలు ఉన్నాయి, కంపెనీల యాక్ట్ 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ఇకపై యాక్ట్ గా సూచించబడుతుంది) యొక్క సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1) యొక్క క్లాజ్ (ఎమ్) యొక్క సబ్ క్లాజ్ (4) అర్థం ఆర్థిక సంస్థ నం.ఎస్.ఓ.3466 (ఇ)తో చదువుతూ నిర్మాణం మరియు/లేదా నివాస యూనిట్ల కొనుగోలు కోసం అడ్వాన్సింగ్ లోన్‌ల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది మరియు దిగువ కాలమ్ నం.2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ నుండి రుణం పొందినట్లు పేర్కొన్న చార్ట్ తేది 18 డిసెంబర్, 2015న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ద్వారా జారీ చేయబడింది మరియు ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటార్ గా ఉన్న ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సర్ఫేసీ యాక్ట్ క్రింద, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 2తో చదువుతూ సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తంతో పాటు దానిపై తదుపరి వడ్డీతో చెల్లించమని రుణగ్రహీత/సహ రుణగ్రహీతలను పిలుస్తూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అయితే వివిధ కారణాల వల్ల కొందరికి నోటీసులు అందజేయలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కొరకు ఈ బహిరంగ నోటీసు ద్వారా పేర్కొన్న రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/ఎల్ఎఎన్/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	నోటీసు పంపిన తేది మరియు బకాయి మొత్తం
1	పాములపాటి దుర్గ, పాములపాటి పోలయ్య / MHL00310018406 / విజయవాడ	ఆర్ఎస్ నెం.141/2, డోర్ నెం.3-23, అసెస్ట్ నెం.423, విస్తీర్ణం 242 చ.గ.లు, జంగంగూడెం గ్రామ పంచాయతీ, జంగంగూడెం గ్రామం, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా., ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521201. తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: కోటపాటి రంగారావు ఇల్లు, దక్షిణం: తిరుమలశెట్టి రంగనాథం , కోటపాటి రంగారావు ఇల్లు, ఉత్తరం: రోడ్డు	16-11-2025	22-11-2025 & Rs.652824/-
2	కుర్నవెల్లి చిట్టెమ్మ, కుర్నవెల్లి వెంకయ్య, కుర్నవెల్లి నాగరాజు, కుర్నవెల్లి జోష్టి / NLAP0031021549/ విజయవాడ	ఆర్ఎస్ నెం.118/5ఏ, కొత్త డోర్ నెం.1-13, అసెస్ట్ నెం.84, పాత డోర్ నెం.1-121, విస్తీర్ణం 185. 4568 చ.గ.లు, నందలూరు గ్రామపంచాయతీ, వీరులపాడు మండలం, కృష్ణ, ఆంధ్ర ప్రదేశ్, పిన్.52118 తూర్పు: కత్తి రమేష్ ఆస్తి, పశ్చిమం: జూపూడి కోటేశ్వరరావు ఆస్తి, దక్షిణం: సిసి రోడ్డు, ఉత్తరం: జూపూడి గోపి ఆస్తి.	16-11-2025	22-11-2025 & Rs.613047/-
3	రిమ్మనపూడి కొండలమ్మ, రిమ్మనపూడి రామాంజనేయులు / MHL00310029951/ విజయవాడ	ఆర్ఎస్ నెం.51/1, డోర్ నెం.4-50, అసెస్ట్ నెం.680, విస్తీర్ణం 121చ.గ.లు, బిల్లపాడు గ్రామ పంచాయితీ ప్రాంతం, బిల్లపాడు గ్రామం, గుడివాడ మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్: 521301. తూర్పు: నెరుసు శ్రీను ఆస్తి, పశ్చిమం: సుంకర గోవిందు ఆస్తి, దక్షిణం: అంగన్‌వాడీ స్కూల్, ఉత్తరం: పంచాయతీ రోడ్డు.	16-11-2025	22-11-2025 & Rs.531091/-
4	గొల్లమండల రాజేశ్వరి, గొల్లమండల వేణు / MHL00310023770 / విజయవాడ	ఆర్ఎస్ నెం.276-1ఏ, డోర్ నెం.2-66, అసెస్ట్ నెం.551, విస్తీర్ణం 484 చ.గ.లు, కుడప గ్రామ పంచాయతీ ప్రాంతం, కుడప గ్రామం, రెడ్డిగూడెం మండలం, ఎన్‌టిఆర్, ఆంధ్రప్రదేశ్, పిన్: 521215. తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: గొల్లమండల కొండయ్య ఇల్లు, ఉత్తరం: జంగా భారతమ్మ ఇల్లు.	16-11-2025	24-11-2025 & Rs.512699/-
5	[illegible] / MHL00310021061/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.512116/-
6	[illegible] / NHL00310026681/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.500359/-
7	[illegible] / MHL00310028021/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.503975/-
8	[illegible] / MHL00310029655/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.522297/-
9	[illegible] / MLAP0031032733/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.559484/-
10	[illegible] / MHL00310032993/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.534970/-
11	[illegible] / MHL00310031783/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.677335/-
12	[illegible] / MHL00310031853/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.584513/-
13	[illegible] / MHL00310026159/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.720925/-
14	[illegible] / MHL00310034605/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.517037/-
15	[illegible] / MHL00310036107/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.570854/-
16	[illegible] / MHL00310036931/ విజయవాడ	[illegible]	16-11-2025	24-11-2025 & Rs.532714/-
17	[illegible] / MHL00310024677/ విజయవాడ	[illegible]	16-11-2025	25-11-2025 & Rs.494834/-
18	[illegible] / MHL00310032957/ విజయవాడ	[illegible]	16-11-2025	25-11-2025 & Rs.484319/-
19	[illegible] / MLAP0031036601/ విజయవాడ	[illegible]	16-11-2025	25-11-2025 & Rs.507860/-
20	[illegible] / MHL00310034935/ విజయవాడ	[illegible]	16-11-2025	25-11-2025 & Rs.501815/-
21	[illegible] / HL00310037911 / విజయవాడ	[illegible]	16-11-2025	25-11-2025 & Rs.513670/-
22	[illegible] / MHL00310038569 / విజయవాడ	[illegible]	16-11-2025	25-11-2025 & Rs.468965/-

గమనిక, [illegible]

తేది: 20.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179 యూనిట్ నం.301- 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై-400093.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఓఎఫ్ఐయన్") అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9 తో చదువుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము:

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/లోన్ ఖాతా నంబరు/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	భుక్య పార్వతి, భుక్య రాజా/ MA90COLONS000 005007468 /విజయవాడ	విస్తీర్ణత 484 చ.గ.ల సైట్ ఆర్‌సిసి రూఫ్డ్ భవనం అక్కడ వున్న ఆర్ ఎస్ నం.274/1బి, మూల్యాంకనం నం.985, డోర్.నం.3-97/సి, ఎ కొండూరు గ్రామ పంచాయతీ, ఎ కొండూరు మండలం, విసన్నపేట సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521226. తూర్పు-ఆర్ అండ్ బి రోడ్డు, పడమర-బనవత్ జమాలయ్య, దక్షిణం-ఉమ్మడి మార్గము, ఉత్తరం-బనవత్ సోమ్లు	18-09-2025 & Rs.241583/-	16-12-2025

తేది : 20-12-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి-మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179
యూనిట్ నం.301- 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై-400093.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఓఎఫ్ఐయన్") అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9 తో చదువుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము:

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/లోన్ ఖాతా నంబరు/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	ముల్లంగి రజని, ముల్లంగి రమేష్‌బాబు, /MHL00310028953/ విజయవాడ	ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, ఆగిరిపల్లి మండలం, నూగొండపల్లి గ్రామపంచాయతీ ఏరియా, మల్లిబోయినపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.100-9, డోర్ నెం.2-32/1, అసెస్ట్ నెం.462, విస్తీర్ణం 242 చ.గ.ల షీట్‌తో కూడిన నివాస స్థలం, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521211. తూర్పు: ముల్లంగి పంగిడయ్య వదిలిన 6 అ.ల వెడల్పు మార్గం, పడమర: ముల్లంగి జమలయ్య మొదలైన వారి స్థలం, దక్షిణం: ముల్లంగి పంగిడయ్య ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు.	15-09-2025 & Rs.513388/-	15-12-2025
2	అజ్మీరా విజయ, అజ్మీరా రాజా, / MHL00310026585 / విజయవాడ	ఎన్‌టిఆర్ జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రీ, మైలవరంమండలం, కీర్తి రాయుని గూడెం గ్రామ పంచాయతీ ప్రాంతం, కనిమోర్ల గ్రామం, ఆర్ఎస్ నెం.48-18, డోర్‌నెం.6-51,అసిస్ట్ నెం.940, విస్తీర్ణం 193.6చ.గ.లలో నివాస స్థలం, అందులోని ఆర్‌సిసి దాబాతో కూడినది, ఆంధ్రప్రదేశ్, పిన్-521230. తూర్పు: బనవతు వెంకటేశ్వరరావు ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: అజ్మీరా రమేష్ ఇల్లు.	15-09-2025 & Rs.528627/-	15-12-2025
3	దేశబత్తుల వెంకయ్య, దేశబత్తుల వెంకటరమణ, దేశబత్తుల కళ్యాణ్, దేశబత్తుల చిట్టి బాబు/ NHL01160014660/ కోరుకొండ రోడ్, రాజమండ్రి	ఆర్.సర్వే నెం.610/1, డోర్‌నెం.4-262, అసెస్‌మెంట్ నెం.1069, వార్డునెం.4, బ్లాక్ నెం.4, గ్రామం: పోలవరం, మండలం: పోలవరం, జిల్లా: ప్రస్తుతం ఏలూరు, రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్, పిన్: 534315. పూర్తి విస్తీర్ణం 133.83 చ.గ.లు: తూర్పు: ఉమ్మడి దారి 32 అ.లు, పడమర: ఉల్లూరి కొండవ్వ & ఇతరుల ఇల్లు 34 అ.లు, దక్షిణం: చిన్నచిట్టి అబ్బాయి ఇల్లు-36 అ.లు, ఉత్తరం: చిన్నచిట్టి అబ్బాయి ఇల్లు-37 అ.లు.	16-09-2025 & Rs.420658/-	15-12-2025
4	ములగపాటి అరుణ కుమారి, ములగపాటి బాబు, / MHL00310041225/ విజయవాడ	ఎన్టీఆర్ జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రీ, ఎ.కొండూరు మండలం, చీమలపాడు గ్రామపంచాయితీ ప్రాంతం, చీమల పాడు గ్రామం, ఆర్.ఎస్.నెం.565/1, డోర్ నెం.1-27, అసిస్ట్ నెం.892, విస్తీర్ణం 96.8 చ.గ.లు, ఆంధ్రప్రదేశ్ - 521227. తూర్పు: ములగపాటి రాజారావు ఇల్లు & స్థలం, పశ్చిమం: ములగపాటి ఆనందరావు ఆస్తి, దక్షిణం: మేకల పాలు ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు.	16-09-2025 & Rs.746498/-	15-12-2025
5	సరిహద్దు ప్రమీల రాణి, గోగులముడి సాంబశివ రావు/ చీనూ0031000 8944/ [illegible]	కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, గన్నవరం మండలం, చైనా అవుటపల్లి గ్రామం, ఆర్ఎస్ నెం.113/2, డోర్ నెం.1-113, అసిస్ట్ నెం.113, ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు డాబా కలిగిన నివాస సైట్ 338.8 చ.గ.ల విస్తీరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్-521101. తూర్పు: ఉమ్మడి బజార్, పశ్చిమం: [illegible]	18-09-2025 & Rs.491244/-	15-12-2025
6	[illegible] / MHL00310018334/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.498148/-	15-12-2025
7	[illegible] / MLAP0031034421/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.508166/-	15-12-2025
8	[illegible] / MHL00310029311/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.520759/-	15-12-2025
9	[illegible] / MHL00310025077 / విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.528912/-	15-12-2025
10	[illegible] / MHL00310027543/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.568066/-	15-12-2025
11	[illegible] / MHL00310036691/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.583360/-	15-12-2025
12	[illegible] / NHL00310028393 / విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.642859/-	15-12-2025
13	[illegible] / NLAP0031006302/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.714188/-	15-12-2025
14	[illegible] / NLAP0031034331/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.740453/-	15-12-2025
15	[illegible] / NHL00310039417/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.728858/-	15-12-2025
16	[illegible] / NHL00310036343/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.736964/-	15-12-2025
17	[illegible] / MHL00310030071/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.734405/-	15-12-2025
18	[illegible] / NHL00310033615/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.975220/-	15-12-2025
19	[illegible] / NHL00310027097 / విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.975908/-	15-12-2025
20	[illegible] / MO90LALONS00 0005011920/ విజయవాడ	[illegible]	18-09-2025 & Rs.1228661/-	15-12-2025

తేది : 20-12-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి-మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

కేరళ టాకింగ్ పెన్ ప్రాజెక్టుకు యునెస్కో ప్రశంస

- మలయాళం, గిరిజన భాషల అభ్యసనం కోసం చర్యలు

తిరువనంతపురం : "భాషా మ్యాటర్స్" నివేదికలో మాతృభాష అయిన మలయాళం, గిరిజన భాషలను వ్యాప్తి చేయడానికి కేరళ చేపట్టిన ప్రాజెక్టులను యునెస్కో ప్రశంసించింది. మలప్పురం జిల్లాలో జన శిక్షణ సంస్థాన్ (జెఎస్ఎస్) ఉపయోగించిన "టాకింగ్ పెన్" కూడా ఈ నివేదికలో చోటు సంపాదించుకుంది. భాషా మ్యాటర్స్, మాతృభాష, బహుభాషా విద్య కింద "స్టేట్ ఆఫ్ ది ఎడ్యుకేషన్ రిపోర్ట్ ఫర్ ఇండియా 2025"పై యునెస్కో రూపొందించిన తాజా నివేదికలో కేరళ విద్యా రంగం సాధించిన ప్రగతికి ప్రత్యేక స్థానం లభించింది. మలప్పురంలో విద్యా కార్యక్రమం కింద జెఎస్ఎస్ ఈ టాకింగ్ పెన్‌ను ప్రారంభించింది. మలప్పురం జెఎస్ఎస్ డైరెక్టర్ వి.ఉమ్మర్‌కోయ మాట్లాడుతూ: "టాకింగ్ పెన్ ప్రాజెక్టు 2015-17 మధ్య కాలంలో నిలంబూరు గిరిజన ప్రాంతంలో ఒక పైలట్ కార్యక్రమంగా అమలు చేశాం. దీని ద్వారా 370 మంది మహిళలతో సహా 410 మంది గిరిజనులు లబ్ది పొందారు. "ముద్రించిన మలయాళం పాఠాన్ని ధ్వనిగా మార్చి టాకింగ్ పెన్‌లు బిగ్గరగా చదివి వినిపిస్తాయి. దీనివల్ల అభ్యాసకులు అక్షరాలు, పదాలు వినడానికి, గుర్తించడానికి వీలవుతుంది. 2018 నుండి దీనిని ఒక సక్సెస్ అభివృద్ధి జీవనోపాధి ప్రాజెక్టుగా తీర్చిదిద్దారు. ఇది ఈ 410 మంది ప్రజలు దరఖాస్తు ఫారాలను పూర్తి చేయడంలో తాము పొందిన జ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి వీలు కల్పించింది." మలప్పురం కాకుండా, తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకులం, త్రిస్సూర్ , పాలక్కాడ్ జిల్లాల్లో జెఎస్ఎస్ ప్రారంభించారు.

'ఉపాధి' విధ్వంసం చారిత్రక తప్పిదం

- ఎంజిఎన్ఆర్ఇజిఎ కొనసాగించాలి
- రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపొద్దు
- అంతర్జాతీయ ప్రముఖులు, పౌర హక్కుల కార్యకర్తల బహిరంగ లేఖ



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంజిఎన్ఆర్ఇజిఎ) తక్షణమే రద్దు చేయడం చారిత్రాత్మక తప్పిదమని అంతర్జాతీయ ప్రముఖులు, న్యాయవాదులు, పౌర హక్కుల కార్యకర్తలు తదితరులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ వారు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఉపాధికి చట్టబద్ధమైన హక్కు కల్పిస్తూ, డిమాండ్ ప్రాతిపదికన అమలవుతూ ప్రపంచంలోనే అత్యంత కీలకమైన విధానంగా నిలిచిన, చారిత్రాత్మకమైన ఈ చట్టాన్ని కొనసాగించేందుకు పునరంకితం కావాల్సిందిగా వారు ఆ లేఖలో కోరారు.

ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో తీవ్రమైన పేదరికం, మానవ హక్కులపై ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ఆలివర్ డి షట్టర్, బెల్జియం లువెన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇసాబెల్లె ఫెర్రెరాస్, బ్రిటన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ జేమ్స్ గాల్‌బ్రెత్, అమెరికాలోని న్యూ స్కూల్ ఫర్ సోషల్ రీసెర్చ్ ప్రొఫెసర్ డారిక్ హామిల్టన్, పారిస్ ఎకనామిక్స్ స్కూల్ ప్రొఫెసర్ థామస్ పికెటి, కొలంబియా వర్శిటీ ప్రొఫెసర్, నోబెల్ గ్రహీత జోసెఫ్ స్టిగ్లిట్జ్, లండన్ వర్శిటీ పబ్లిక్ పర్పస్ అండ్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ మరియానా మజుకటో, లెవి ఎకనామిక్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు పావ్‌లినా చెర్నెవా, ఇదే సంస్థకు చెందిన సీనియర్ స్కాలర్ రాండాల్ వీరే, దక్షిణాఫ్రికాలోని వివాటర్స్‌రాండ్ వర్శిటీ ఎకనామిక్స్ ప్రొఫెసర్ ఇమ్రాన్ వలోదియా ప్రభృతులు ఉన్నారు.

లేఖలో వివరాలిలా ఉన్నాయి. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించిన ఉపాధి హామీ చట్టం రాజకీయ హద్దులు లేదా విభేదాలను కూడా అధిగమించింది. కేంద్రంలోని ప్రభుత్వం ఉపాధి భద్రతా వ్యవస్థకు తప్పనిసరిగా హామీ కల్పించాలన్నది ఈ చట్టం వ్యవస్థాపక సూత్రంగా వుంది. ఆర్థిక గౌరవాన్ని ప్రాథమిక హక్కుగా ధ్రువీకరించింది. పలువురి అనుభవాలు దీని ప్రభావాన్ని సాక్ష్యం చెప్తాయి. ఈ చట్టం క్రమం తప్పకుండా దాదాపు ఐదు కోట్ల కుటుంబాలకు ఏటా 200 కోట్లకు పైగా పని దినాలు కల్పిస్తూ, పరివర్తనాత్మకమైన సమానత్వాన్ని సాధించింది. వీటిలో సగానికి పైగా కార్మికులు మహిళలే, 40శాతం మంది ఎస్సీ, ఎస్టీలకు చెందినవారే, ఈ చట్టం అమల్లోకి వచ్చిన తొలినాళ్లలో గ్రామీణ వేతన వృద్ధి అనూహ్యంగా పెరిగింది. అనుత్పాదకత గురించి తలెత్తిన ఊహాగానాలన్నీ పటాపంచలు కాగా, ఆర్థిక ఉత్పత్తి, సామర్థ్యంపై ఈ కార్యక్రమం సానుకూల ప్రభావం చూపించిందని అధ్యయనాలు ధ్రువీకరించాయి. తీవ్రస్థాయిలో నిధుల లేమి, వేతనాల చెల్లింపుల్లో జాప్యం ఈ పథకం అమలుకు అంతరాయం కలిగిస్తూ వచ్చాయి. తాజాగా ఈ చట్టాన్ని పథకంగా మార్చు చేసి, రాష్ట్రాలను బదిలీ చేస్తూ, పైగా ఆర్థిక తోడ్పాటు గురించి ఎలాంటి హామీనివ్వకపోవడంతో దీని ప్రమాదంలో పడింది. కేంద్ర ప్రభుత్వానికి వున్నంత ఆర్థిక సామర్థ్యం రాష్ట్రాలకు లేదు. కొత్త నిధుల విధానం వినాశకరమైన పరిస్థితులను సృష్టిస్తుంది. ఉపాధికి హామీ కల్పించాల్సిన చట్టపరమైన బాధ్యత రాష్ట్రాలు వహించాలి. మరోవైపు కేంద్రం నుంచి అందే ఆర్థిక సాయం ఉపసంహరించబడుతుంది, గతంలో రాష్ట్రాలు కేవలం మెటీరియల్‌కు అయ్యే ఖర్చుల్లో 25శాతం భరించేవి, కానీ ఇప్పుడు రాష్ట్రాలు మొత్తం వ్యయంలో 40 నుంచి వంద శాతమూ భరించాల్సిందే, ఫలితంగా నిరుపేద రాష్ట్రాలు ప్రాజెక్టు ఆప్రూవల్స్‌ను అడ్డుకోవడంతోపాటు పని డిమాండ్‌ను తగ్గించే ప్రమాదముంది. వ్యవస్థాగతమైన ఈ విధ్వంసానికి తోడు డిజిటలీకరణ ప్రాతిపదికగా రీతిలో అధికారాల బదలాయింపు కూడా తోడవుతోంది. ఫలితంగా ఈ పథకం ఏకపక్షంగా నిలిచిపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇక ఉపాధికి హామీ అనే పరిస్థితి ఉండదు. గత మూడేళ్లుగా పశ్చిమ బెంగాల్‌లో ఈ పథకానికి కేంద్రం సరిగా నిధుల ఇవ్వకపోవడం రాజకీయ దుర్వినియోగానికి చక్కని ఉదాహరణగా నిలుస్తుందని ఆ లేఖ పేర్కొంది. కొత్తగా తీసుకొచ్చిన 'విబి-జిఆర్‌ఎఎం జి' బిల్లు ప్రభుత్వానికి లేదా యంత్రాంగం ఈ ముప్పును మరింత వ్యవస్థీకృతం చేస్తుంది. ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండానే, నిధులు కూడా అందజేయకుండానే రాష్ట్రాలపై తప్పనిసరి భారాన్ని రుద్దుతోంది.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం డిమాండ్ ప్రాతిపదికన అమలు చేయడం వల్ల వేతనాలకు హామీ కల్పించడమే కాకుండా గోడలు, రోడ్లు, చెరువులు వంటి కీలకమైన గ్రామీణ ఆస్తుల నిర్మాణానికి కూడా ఇతోధికంగా సాయపడుతుంది. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలను చైతన్యవంతం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాల ఆర్థికంగా బల్ల చేకూర్చేలా కాకుండా చేయడం వల్ల పలు అంచెల్లో వుండే ప్రభావాల్ని క్రమంగా కనుమరుగుతాయి. బృహత్తరమైన విజయాలను సాధించడం ద్వారా, వినూత్నమైన రీతిలో రూపకల్పన ద్వారా ఎంజిఎన్ఆర్ఇజిఎ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఇలాంటి ఈ చట్టాన్ని ఇప్పుడు విధ్వంసం చేస్తే అదొక చారిత్రక తప్పిదమే కాగలదని వారు ఆ లేఖలో హెచ్చరించారు. దారిద్ర్య నిర్మూలనకు, సామాజిక న్యాయానికి, పర్యావరణ పరిరక్షణకు ఒక సాధనంగా ఉపయోగపడిన దీన్ని విడనాడే పరిస్థితి ఎదురవుతుంది. కేంద్రప్రభుత్వం సక్రమంగా నిధులు అందిస్తామని, సకాలంలో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడం ద్వారా ఈ పథకాన్ని పునరుద్ధరించాలని, పని హక్కుకు ప్రాథమికంగా హామీనిచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

నేరం అదానీది.. శిక్ష న్యాయమూర్తికి!

- రాజస్థాన్‌లో న్యాయమూర్తి ఆకస్మిక బదిలీ



జైపూర్ : ఒప్పందాలను ఉల్లంఘించి, రాజస్థాన్ విద్యుదుత్పత్తి సంస్థ నుంచి అనుచిత లబ్ధిపొందడమే కాకుండా వడ్డీ చెల్లించాలంటూ అడ్డగోలుగా కోర్టుకెక్కిన అదానీ గ్రూప్ సంస్థ తీరును తప్పు ఎత్తిచూపుతూ తీర్పునివ్వడమే న్యాయమూర్తి చేసిన తప్పయింది. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ అంశానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే... రాజస్థాన్ ప్రభుత్వ కంపెనీకి ఆర్థికంగా నష్టం కలిగించే విధంగా అదానీ గ్రూప్ సంస్థ రవాణా ఛార్జీల రూపంలో రూ.1,400 కోట్లు వసూలు చేసిందని జైపూర్ వాణిజ్య కోర్టు జడ్జి దినేష్ కుమార్ గుప్తా ఈ ఏడాది జులై 5న తీర్పు చెప్పారు. అదానీ గ్రూప్ సంస్థపై రూ.50 లక్షల జరిమానా విధించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, అదానీ సంస్థకు మధ్య ఒప్పందాన్ని ఆడిట్ చేయాల్సిందిగా కాగ్‌ను కోరాలని రాజస్థాన్ సర్కారును ఆదేశించారు. అదే రోజు రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం ఆయనను పదవి నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. వాణిజ్య కోర్టుల జడ్జీలను హైకోర్ట్ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వాలు నియమిస్తాయి. రాజస్థాన్ హైకోర్టు అదే రోజు గుప్తాను రాజధానికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీవర్ జిల్లాకు బదిలీ చేసింది. రెండు వారాల తర్వాత గుప్తా ఇచ్చిన ఆదేశాలన్నింటిపై హైకోర్టు స్టే విధించింది. తన బదిలీపై వ్యాఖ్యానించేందుకు జడ్జి గుప్తా నిరాకరించారు.

వివాదం ఏమిటి?

2007లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఛత్తీస్‌గఢ్ అడవిలోని ఓ బొగ్గు గనిని రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్‌కు కేటాయించింది. ఇది రాజస్థాన్ ప్రభుత్వానికి చెందిన విద్యుదుత్పత్తి సంస్థ. ఒప్పందం ద్వారా... థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును తవ్వడానికి ఆ సంస్థకు అనుమతి లభించింది. రాజస్థాన్ ప్రభుత్వ కంపెనీ అదానీ గ్రూపుతో ఒప్పందం కుదుర్చుకుని బొగ్గు తవ్వకాలను దానికి ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చింది. ఈ ఉమ్మడి భాగస్వామ్యంలో అదానీ సంస్థకు 74 శాతం వాటాలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో తవ్విన బొగ్గును రైలు ద్వారా రాజస్థాన్‌కు రవాణా చేయాల్సిన బాధ్యత అదానీ సంస్థదే. ఈ తరుణంలో రాజస్థాన్ ప్రభుత్వ కంపెనీ, అదానీ గ్రూప్ సంస్థ కలిసి ఓ రవాణా ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. రైల్వే సైడింగ్స్ నిర్మాణం పూర్తయ్యే వరకూ బొగ్గును రోడ్డు మార్గం ద్వారా రైల్వే స్టేషన్లకు రవాణా చేసే పనిని ఆ ఏజెన్సీకి అప్పగించారు. ఒరిజనల్ ఒప్పందంలో రోడ్డు రవాణా ప్రస్తావనే లేదు. రోడ్డు మార్గం ద్వారా బొగ్గును రవాణా చేసినందుకు అదానీ నేతృత్వంలోని జాయింట్ వెంచర్ రాజస్థాన్ కంపెనీకి రూ.1,400 కోట్లకు పైగా బిల్లు పంపింది. ఆ బిల్లును రాజస్థాన్ ప్రభుత్వ కంపెనీ చెల్లించింది. చెల్లింపులు ఆలస్యమైనందున వడ్డీ కూడా ఇవ్వాల్సిందేనని అదానీ సంస్థ డిమాండ్ చేసింది. దీనిపై రాజస్తాన్ ప్రభుత్వ కంపెనీ జైపూర్ వాణిజ్య కోర్టును ఆశ్రయించింది. తొలుత చేసుకున్న ఒప్పందం ప్రకారం రైల్వే సైడింగ్స్ నిర్మించి రవాణా చేయకపోగా, రోడ్డు మార్గంలో రవాణా చేసినందుకు అడ్డగోలుగా డబ్బు వసూలు చేయడమే కాకుండా, వడ్డీ కూడా చెల్లించాలని అదానీ సంస్థ డిమాండ్ చేయడాన్ని పలువురు విమర్శిస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో హింస, అల్లర్లు

- పత్రికా కార్యాలయాలకు నిప్పు, ఆస్తులు ధ్వంసం, ప్రభుత్వ క్షమాపణ
- జన్ జెడ్ నేత మృతితో నిరసనల వెల్లువ

ఢాకా : బంగ్లాదేశ్‌లో గురువారం రాత్రి హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. గత సంవత్సరం మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతికి దారితీసిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించిన యువ నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణించిన కొద్ది గంటలకే దేశంలో నిరసనలు పెద్ద ఎత్తున వెల్లువెత్తాయి. ముసుగు ధరించి మోటారు సైకిలుపై వెనుక కూర్చున్న ఒక వ్యక్తి జరిపిన కాల్పుల్లో ఈ నెల 12న హాదీ తలకు గాయమైంది. అప్పటి నుంచి ఆయన సింగపూర్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హాదీ ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, ఆయన మరణించారని సింగపూర్ విదేశాంగ శాఖ గురువారం ప్రకటన విడుదల చేసింది. ఇంక్విలాబ్ మంచో సంస్థకు హాదీ కన్వీనర్‌గా వ్యవహరించారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరగబోయే బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయాలని కూడా ఆయన భావించారు.

ఢాకా చేరిన హాదీ మృతదేహం

చికిత్స పొందుతూ సింగపూర్‌లో మరణించిన షరీఫ్ ఉస్మాన్ హాదీ భౌతికకాయం శుక్రవారం రాత్రి ఢాకా చేరుకుంది. బంగ్లాదేశ్ ఎయిర్‌లైన్స్ విమానంలో మృతదేహాన్ని తీసుకువచ్చారు. బంగ్లాదేశ్‌లో అకస్మాత్తుగా తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

పత్రికా కార్యాలయాలపై దాడి

హాదీ మృతి వార్త తెలిసిన వెంటనే కొందరు నిరసనకారులు ఆగ్రహంతో బంగ్లాదేశ్‌లోని రెండు ప్రముఖ పత్రికా కార్యాలయాలు... బెంగాలీ పత్రిక ప్రోథమ్ అలో, ఆంగ్ల పత్రిక డెయిలీ స్టార్‌పై దాడి చేసి వాటికి నిప్పు పెట్టారు. కొందరు ఆందోళనకారులు డెయిలీ స్టార్ కార్యాలయంలోని సిపియులు, మానిటర్లు, కుర్చీలను ఎత్తుకెళ్లారు. హింస చెలరేగడంతో పత్రికా సిబ్బందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. నిరసనకారులు డెయిలీ స్టార్ పత్రిక కార్యాలయం వెలుపల న్యూ ఏజ్ సంపాదకుడు నూరుల్ కబీర్‌పై దాడికి పాల్పడ్డారు. ఆందోళనకారులతో మాట్లాడేం దుకు ఆయన అక్కడికి వెళ్లగా ఈ ఘటన జరిగింది. వారు ఆయనను అవామీలీగ్ ఏజెంట్ అంటూ నిందించారు. అల్లరి మూకలు రాజ్‌షాహీలోని అవామీలీగ్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేసినట్లు తెలిసింది. ఈ ఆందోళనల నేపథ్యంలో ప్రధాన పత్రికలు శుక్రవారం తమ కార్యకలాపాలను నిలుపుచేశాయి.

భారత్ రాయబార కార్యాలయం వెలుపల ఘర్షణలు

ఛట్‌గ్రామ్‌లోని భారత సహాయ రాయబార కార్యాలయం వెలుపల నిరసనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారని, ఈ ఘటనలో ఇద్దరు పోలీసులు సహా నలుగురు గాయపడ్డారని యునైటెడ్ న్యూస్ ఆఫ్ బంగ్లాదేశ్ వార్తా సంస్థ తెలిపింది. భారత్ సహాయ హై కమిషనర్ నివాసంపై రాళ్లు, ఇటుకలు విసిరారు. ఢాకాలోని ధన్‌మోండీ ప్రాంతంలో ఉన్న ఛాయానాట్ అనే సాంస్కృతిక సంస్థ భవనానికి శుక్రవారం ఉదయం నిరసనకారులు నిప్పు పెట్టారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం కొందరు వ్యక్తులు హెల్మెట్లు, ముసుగులు ధరించి భవనంలోకి ప్రవేశించారు. అక్కడ విలువైన వస్తువులను ధ్వంసం చేశారు. ప్రాంగణం లోపల, వెలుపల నిప్పు పెట్టారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపక నేత షేక్ ముజిబుర్ రహమాన్ ఇంటిని కూడా ఆందోళనకారులు ధ్వంసం చేశారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వెంటనే బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు. 12మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు.

ఖండించిన యూనస్

హాదీ మరణంపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ విచారం వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. ఢాకాలో హింసాత్మక పరిణామాలను యూనస్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలను సహించేది లేదని, అందుకు కారకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాదీ మృతికి సంతాపసూచకంగా ప్రభుత్వం ఒక రోజు సంతాప దినం ప్రకటించింది. బంగ్లాదేశ్ విద్యార్థి నేత హత్యపై తక్షణమే దర్యాప్తు చేపట్టాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ కోరారు. తక్షణమే నిష్పాక్షికమైన రీతిలో వేగంగా దర్యాప్తు జరగాలని కోరారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్థికసాయం చేయండి

(మొదటిపేజి తరువాయి)

పెట్టేలా సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని ఎల్ఎన్‌జి టెర్మినళ్లను మరింతగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్రం హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సిఎం చంద్ర బాబు భేటీ అయ్యారు. బిజెపి కార్యనిర్వాహక అధ్యక్షులు నితిన్ నబీన్‌ను కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. సిఎం వెంట రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎంపిలు ఉన్నారు.

'ఉపాధి'నిర్వీర్యం సహించం

(మొదటిపేజి తరువాయి)

సిపిఎం ఆధ్వర్యాన నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. అచ్యుతాపురం, చోడవరంలో ఆందోళన చేపట్టారు. బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్టలో సిఐటియు ఆధ్వర్యాన ఉపాధి కార్మికులు మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. పరవాడ మండలంలోని గౌతు లచ్చన్న నగర్‌లోని పని ప్రదేశంలో ఉపాధి కార్మికులు నిరసన తెలిపారు. అల్లూరి జిల్లా చింతపల్లి, పాడేరు, అరకులోయ, ముంచంగిపుట్టు, హుకుంపేట, జికె.వీధి, రంపచోడవరం ప్రాంతాల్లో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాకుళంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కొత్తూరు మండలం ఇరపాడులో గాంధీ విగ్రహం ఎదుట నోటికి నల్ల రిబ్బన్లు కట్టి మౌనదీక్ష చేశారు. విజయనగరం కలెక్టరేట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యాన, జిల్లాలోని గజపతినగరం, కొత్తవలస, మెంటాడ, నెల్లిమర్ల మండలాల్లో సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, కొమరాడ మండలాల్లో నిరసన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని శ్యామలా సెంటర్ వద్ద ధర్నా చేశారు. కాకినాడలో జిల్లా పరిషత్ ప్రాంగణంలోగల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేసి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలోని ఎన్‌టిఆర్ పార్కులోగల గాంధీ విగ్రహం వద్ద, తూరంగి డ్రైవర్స్ కాలనీలో ధర్నా చేశారు. యు.కొత్తపల్లి ఎంపిడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి గాంధీ విగ్రహానికి వినత పత్రాన్ని సమర్పించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో బాంబే స్వీట్ సెంటర్ సమీపంలోగల గాంధీజీ విగ్రహానికి సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఉపాధి కూలీలు నల్ల జెండాలతో నిరసన తెలిపారు. తణుకు బ్యాంక్ కాలనీ వద్దగల గాంధీ, స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆచంటలో నిరసన తెలిపారు. ఏలూరులోని పవర్‌పేట సుందరయ్య గ్రంథాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. విజయవాడ వన్‌టౌన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్దగల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి మౌన దీక్ష చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిరంకుశత్వ పోకడలు పోతోందన్నారు. మతోన్మాద శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారిన మోడీ సర్కార్ కుట్రలో భాగంగానే ఉపాధి చట్టంలో మహాత్ముని పేరు తొలగించిందని వివరించారు. గుంటూరులో కొరిటపాడులోని గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సిఐటియు, పలు ఉద్యోగ సంఘాల నాయకులు ప్రసంగించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో బాపూజీ మార్కెట్ వద్ద నోటికి నల్ల రిబ్బన్లు ధరించి ధర్నా చేశారు. నెల్లూరులో గాంధీబొమ్మ సెంటర్‌లో నల్లజెండాలు, నోటికి నల్ల రిబ్బర్లతో మౌనదీక్ష నిర్వహించారు. సిపిఎం, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. వైఎస్‌ఆర్ కడప జిల్లాలో కడప, పోరుమామిళ్ల, అన్నమయ్య జిల్లాలో రాయచోటి, మదనపల్లెల్లో గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. చిత్తూరులో గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్లరిబ్బన్ కట్టుకొని మౌన దీక్ష చేశారు. తిరుపతిలో గాంధీ విగ్రహం వద్ద కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. నంద్యాలలో గాంధీ చౌక్‌లో మౌనదీక్ష నిర్వహించారు. కర్నూలులో కలెక్టరేట్ ఎదుటగల గాంధీ విగ్రహం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతపురం జిల్లా తాడిపత్రి, గుత్తి, పుట్లూరు, నార్పల, బుక్కరాయసముద్రం తదితర ప్రాంతాల్లో నిరసనలు కార్యక్రమాలు నిర్వహించారు.

సమైక్య ప్రతిఘటనతోనే కార్మిక హక్కుల పరిరక్షణ

(మొదటిపేజి తరువాయి)

గణాంకాలు లేదా కార్పొరేట్ ఆదాయాల ద్వారా కాదని అన్నారు. సంక్షేమ ఆధారిత ఆర్థిక దార్శనికతలోనే కేరళ విధానపరమైన మూలాలు వున్నాయన్నారు. కార్మికుల హక్కులు ప్రభుత్వాల దయా దాక్షిణ్యాలతో వచ్చే బహుమతులు కావని, సుదీర్ఘకాలం పోరాడటం ద్వారా సాధించుకున్నవని, స్వాతంత్ర్య ఉద్యమంలో, వ్యవసాయ పోరాటాల్లో త్యాగాలు చేయడం ద్వారా వచ్చినవని స్పష్టం చేశారు. బాంబే, కోల్‌కతా, కాన్పూర్, అహ్మదాబాద్ వంటి నగరాల్లో, కేరళలో కార్మిక ఉద్యమాలు వలసవాద వ్యతిరేక పోరాటంలో కీలకపాత్ర పోషించాయన్నారు. రాజకీయ చైతన్యాలకు రూపునివ్వడంలో సాయపడ్డాయన్నారు. స్వాతంత్ర్యం అనంతరం రూపొందించిన కార్మిక చట్టాలు రాజ్యాంగం సోషలిస్టు విలువలు, సంక్షేమ దేశం ఆలోచనలను ప్రతిబింబించాయని అన్నారు. 8 గంటల పనిదినం, కనీస వేతనాలు, బోనస్, ఇఎస్‌ఐ, పిఎఫ్ వంటి నిబంధనలన్నీ సమిష్టి ఉద్యమాలు, చట్టపరమైన పోరాటాల ద్వారానే సాధించుకున్నామని గుర్తు చేశారు. పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం వంటి చట్టాలు కార్మికులను కేవలం ఉత్పత్తి సాధనాలుగా చూడకుండా, హక్కులు కలిగిన పౌరులుగా గుర్తించాయని తెలిపారు. 1990ల నాటి సరళీకరణ విధానాలు వ్యవస్థాగత మార్పులను ప్రవేశపెట్టాయని, కానీ అవి వ్యాపార వర్గాల ప్రయోజనాలకు అనుకూలంగా వున్నాయని విజయన్ పేర్కొన్నారు. కాలక్రమేణా, కార్మిక చట్టాలు కార్మికులకు రక్షణ కల్పించడం కన్నా పెట్టుబడి దారులకు సేవలందించేలా రూపు మార్చుకున్నాయని విమర్శించారు. ఇది, కార్మికుల జీవితాలను, వారి హక్కులను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణను, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ వంటివి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడమేనన్నారు. చివరకు లాభాలనార్జించే పిఎస్‌యులను కూడా అమ్మేస్తున్నారని విమర్శించారు. శాశ్వత ఉద్యోగాల స్థానే కాంట్రాక్ట్ ఉపాధిని తీసుకొచ్చారని, అందువల్ల కార్మికుల్లో తీవ్రమైన అభద్రతా భావం నెలకొందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సమాన పనికి సమాన వేతనం అనే సూత్రం నీరుగారింద న్నారు. దీనివల్ల వేతనాల్లో అసమా నతలు పెరిగాయన్నారు. ఈ ధోరణి చివరకు కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టడంతో ముగిసిందని విమర్శించారు. కొత్త లేబర్ కోడ్‌లు చట్టాలను సరళీకరించడానికి బదులుగా ప్రస్తుతమున్న రక్షణలను నీరు గారుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 29 కార్మికచట్టాలను సంఘటితం చేస్తున్నామన్న సాకుతో కార్మిక భద్రతను నాశనం చేసేశారని అన్నారు. సరైన రీతిలో చర్చ జరగకుండానే కోడ్‌లను పార్లమెంట్‌లో ఆమోదించేశారని విమర్శించారు. పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో.. కార్మికులను తొలగించడానికి లేదా సంస్థలను మూసివేయడానికి ప్రభుత్వం అనుమతించేందుకు అవసరమైన హద్దును 100 మంది నుండి 300 మందికి ఈ నిబంధనలు పెంచాయన్నారు. ఈ చర్య, పర్యవేక్షణ లేకుండా కార్మికులను తొలగించడానికి, సమర్థవంతంగా హైర్ అండ్ ఫైర్ వ్యవస్థను చట్టబద్ధం చేయడానికి మెజారిటీ ఫ్యాక్టరీలను అనుమతిస్తోందన్నారు. ప్రతిపాదిత వేతన యంత్రాంగాలు కనీస వేతన రక్షణలను దెబ్బతీయొచ్చని ముఖ్యమంత్రి విజయన్ హెచ్చరించారు. బ్రేక్ టైమ్‌ను మినహాయిస్తూ పని గంటలను పొడిగించే నిబంధనలను కూడా ఆయన విమర్శించారు. సామాజిక భద్రతా కోడ్ అసంఘటిత కార్మికులకు, గిగ్ వర్కర్లకు నిజమైన రక్షణ కల్పించడంలో విఫలమయ్యాయని అన్నారు.

ఇదేం తీరు?

(మొదటిపేజి తరువాయి)

సరైంది కాదనీ, గ్రామీణ ప్రజలు ఉపాధిని కోల్పోతారని ప్రతిపక్షాలు ఉభయ సభల్లో తీవ్ర నిరసనలు వ్యక్తం చేసినా, పార్లమెంటు ప్రాంగణంలో ఆందోళనలు నిర్వహించినా మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ చట్టానికి తాననుకున్నట్టే మహాత్మాగాంధీ పేరును తొలగించి సవరణలు చేసుకొని, సభను వాయిదా వేశారు. ఈ బిల్లులపై తొందరపాటు శాసన ప్రక్రియ వద్దని ప్రతిపక్షాలు ఎంత చెప్పినా మోడీ సర్కార్ లెక్కచేయలేదు. కనీసం బిల్లును జాయింట్ పార్లమెంటు కమిటీకి సిఫార్సు చేయాలని కోరినా కేంద్రం అంగీకరించలేదు. దీనిపై దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళనలు చెలరేగుతున్నాయి. చివరకు ఢిల్లీలో వాయుకాలుష్యంపై చర్చించేందుకు కూడా మోడీ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయలేదు. ఉన్నత చదువుల్ని పూర్తిగా ప్రయివేటుకు అప్పగిస్తూ ప్రతిపాదించిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు-2025ను ప్రతిపక్షాల ఒత్తిడి మేరకు సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపారు. మొత్తంగా కేంద్రం 8 బిల్లుల్ని ప్రతిపక్షాల తీవ్ర అభ్యంతరాలు, నిరసనల మధ్య ఆమోదించుకొని, నామ్‌కే వాస్తేగా రెండు బిల్లుల్ని జెపిసి, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలకు సిఫార్సు చేసింది. ఎజెండాలో పెట్టిన మరికొన్ని బిల్లుల్ని సభలో ప్రవేశపెట్టే ధైర్యాన్ని కేంద్రం చేయలేదు. అప్పటికే ప్రతిపక్షాలు పార్లమెంటును పూర్తిగా స్తంభింపచేస్తుండటంతో విధిలేక ఆ బిల్లుల్ని వాయిదా వేసుకుంది. జనవరిలో జరిగే రెండో విడత శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లుల్ని ఆమోదింపచేసుకుంటారని ప్రతిపక్షాలు హెచ్చరిస్తున్నాయి. ఆయా బిల్లుల వల్ల నష్టపోయే ప్రజానీకంతో క్షేత్రస్థాయిలో ఆందోళనలు నిర్వహించేందుకు కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి.

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra ONE FAMILY ONE BANK (A Government of India Undertaking)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీస్, విజయవాడ
1వ అంతస్థు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హై స్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆం.ప్ర.-520007. ఫోన్: 0866-2431225. ఈ-మెయిల్: zmvijayawada@mahabank.co.in

AX76/Vijayawada/SARFAESI/2025-26 16/12/2025

(రూల్ 8 (1)) స్వాధీనత ప్రకటన

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, చీఫ్ మేనేజర్, విజయవాడ జోన్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8 తో చదివే సదరు యాక్ట్‌లోని సబ్ సెక్షన్ (12) సెక్షన్ 13 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు & హామీదారులు : 1. మెస్సర్స్ శ్రీ కావ్య ట్రేడర్స్,** షాపు నెం.159, విష్ణుప్రియ కాంప్లెక్స్, బొంతపాడు రోడ్డు, గుంటూరు-522003. **2. శ్రీమతి కాసాని నీరజ (హామీదారు మరియు తనఖాదారు),** ఫ్లాటు నెం.:102, డా.ప్లాజా అపార్ట్‌మెంట్, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001. **3. కాసాని నిషాంత్ (హామీదారు),** ఫ్లాటు నెం.:102, డా.ప్లాజా అపార్ట్‌మెంట్, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001. వారి ఋణం **మొత్తం రూ.1,74,24,427/- (అక్షరాల ఒక కోటి డెబ్బై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** ప్లస్ **తేది.25.09.2025** నుండి వర్తించని వడ్డీ అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం భవిష్య వడ్డీ & ఇతర ఖర్చులతో సహా కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.24.09.2025న డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది. ఈ నోటీసు రిజిష్టర్డు అక్నాలెడ్జ్‌మెంట్ పోస్టు మరియు స్పీడ్ పోస్టు ద్వారా బట్వాడ చేయబడినది.

సదరు నోటీసు రిజిష్టర్డు పోస్టు మరియు స్పీడ్ పోస్టు ద్వారా బట్వాడ చేయబడినది. ఋణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు రూల్సు నందలి రూలు 8తో చదివే సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారము **తేది.16.12.2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని **లాంఛనాత్మకంగా / భౌతికంగా స్వాధీనం** చేసుకోవడమైనది.

ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, జరిపినయెడల ఋణం మొత్తం **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

తనఖా చేయబడిన ఆస్తుల వివరములు

పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సబ్-జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామం, డి.నెం.305 లోని 0.83 సెంట్లు లేదా 4017.20 చ.గ.లు లేదా 3358.37 చ.మీ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఆస్థి యావత్తు కాసాని నీరజ గారి యాజమాన్యంలో కలదు. **హద్దులు : ఉత్తరం :** కట్టెబోయిన కామయ్య గారికి చెందిన భూమి---406.60 అ.లు, **దక్షిణం :** పావులూరి సుబ్బారావు గారికి చెందిన భూమి---406.60 అ.లు, **తూర్పు :** రావూరి చంద్రమౌళి గారికి చెందిన భూమి---89 అ.లు, **పడమర :** 40 అ.లు వెడల్పు సర్కార్ వారి డొంక---89 అ.లు.

CERSAI ID: 200283040062

తేది : 16-12-2025 బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తరపున
ప్రదేశం : విజయవాడ సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, విజయవాడ జోన్.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచ్ చిరునామా: #4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర్ మహల్ థియేటర్ పక్కన, గుంటూరు-522007. ఫోన్.:0863-2333064, సెల్: 7625079146,
Email: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

ఉద్దేశించిన అమ్మకానికి సంబంధించిన నోటీసు
2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8(6) ప్రకారం

శ్రీమతి తుమ్మపూడి సరోజిని (ఋణగ్రహీత-1), డోర్ నెం.2-33-47/ఎ, లెన్నిన్ రోడ్, గాంధీ నగర్, నందులపేట, తెనాలి, పిన్ కోడ్: 522201. **శ్రీ తుమ్మపూడి వెంకట శివ సుబ్బారావు (ఋణగ్రహీత-2),** డోర్ నెం.2-33-47/ఎ, లెన్నిన్ రోడ్, గాంధీ నగర్, నందులపేట, తెనాలి, పిన్ కోడ్: 522201. మీలో నంబర్ 1&2 మీ నంబర్ 1&2 కు చెందిన ఈ క్రింది ఆస్తిని తనఖా భద్రతపై మా **గుంటూరు బ్రాంచ్** నుండి గృహ రుణం పొందారు. ఈ ఖాతాను **29-07-2023న ఎన్.పి.ఎ** గా వర్గీకరించారు మరియు ఆ తర్వాత 01-08-2023 నాటి డిమాండ్ నోటీసు ద్వారా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించమని మిమ్మల్ని కోరారు.

తనఖా పెట్టిన ఆస్తి వివరాలు:

ఆస్తి (1): గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ డివిజన్, డోర్ నం.501/1లో ఉన్న ఆ ఆస్తి మొత్తం లేదా పార్శిల్, **"శ్రీనివాసం హిల్స్"** ఫ్లాట్ నెం.303, బ్లాక్ నెం.02, ప్లాట్ నెం.10, 11 & 12, రెండవ అంతస్తు, బుర్రిపాలెం రోడ్, బి.సి.కాలనీ ఏరియా పేరుతో 4689-44 చదరపు గజాలు లేదా 3920-84 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న అపార్ట్‌మెంట్. దీని **సరిహద్దు: తూర్పు:** ప్లాట్ నెం.09 కొంత స్థలం & ప్లాట్ నెం.07 కొంత స్థలం, **దక్షిణం:** ఆస్తి వేమూరి శేషగిరి రావుకు చెందినది, **పశ్చిమం:** ప్లాట్ నెం.13, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు. **"శ్రీనివాసం హిల్స్"** ఫ్లాట్ నెం.303, రెండవ అంతస్తులో, బుర్రిపాలెం రోడ్, గాంధీ నగర్, తెనాలిలో 45-43 చదరపు గజాల విస్తీర్ణంలో, 37-93 చదరపు మీటర్ల అవిభక్త పేర్కొనబడని వాటాలో, 1112 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో పాటు అనుబంధాలు, సాధారణ సౌలభ్య హక్కులు మరియు కార్ పార్కింగ్‌తో పాటు క్రింది **సరిహద్దులు ఉన్నాయి: తూర్పు:** సాధారణ కారిడార్, **దక్షిణం:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
ఆస్తి (2): గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ డివిజన్, టి.ఎస్. నం.513, బ్లాక్ నం.06, వార్డ్ నం.10 లో ఉన్న ఆ ఆస్తి మొత్తం లేదా పార్శిల్ $70\frac{1}{2}$ చదరపు గజాల విస్తీర్ణంలో లేదా 58-95 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. గాంధీ నగర్‌లో, రామలింగేశ్వర్‌పేట దగ్గర, పాలాద్రి కలువ, నందులపేట, తెనాలి, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి డాబా ఇల్లు కొత్త తలుపు నెం.2-15-17 తో క్రింది **సరిహద్దులు: తూర్పు:** జాయింట్ బజార్, **దక్షిణం:** 15 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** స్థలం వెంకటేశ్వరరావుకు చెందినది, **ఉత్తరం:** పాలాద్రి కల్వకట్ట.

చట్టబద్ధమైన వ్యవధిలోపు డిమాండ్ నోటీసు ప్రకారం మీరు చెల్లింపు చేయడంలో విఫలమైనందున, దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి, ఆ చట్టంలోని సెక్షన్ 13 (4) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8లోని నిబంధన ప్రకారం స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్నారు. **01-08-2023 నాటికి** రుణ ఖాతాలోని మొత్తం బకాయిలు **రూ.33,25,279/-లను,** ఒప్పంద రేట్ల ప్రకారం అదనపు వడ్డీ మరియు ఛార్జీలతో సహా చెల్లించాలని మీరు ఇందుమూలంగా కోరుతున్నారు. దీనికి సంబంధించి మీ చివరిగా తెలిసిన చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసు పంపబడింది మరియు అది డెలివరీ చేయకుండా తిరిగి ఇవ్వబడింది. అందువల్ల ఈ ప్రచురణ. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోపు మీరు మొత్తం బాధ్యతను చెల్లించడానికి వీలు కల్పించే సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమం 8(6) ప్రకారం ఇది మీకు చివరి నోటీసు, ఇది విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క నిబంధనల ప్రకారం, కింద సంతకం చేసిన వ్యక్తి వేలం తేదీని నిర్ణయించడం, వేలం నోటీసును ప్రచురించడం మరియు స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం కొనసాగిస్తారు.

తేదీ: 19-12-2025, స్థలం: గుంటూరు **సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్.**

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ పరేల్, ముంబై- 400013. సిఐఎన్ నం. U67190MH2008PLC187552
సంప్రదించాల్సిన నెం.(022) 61827414, (002) 61827375

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, దిగువసంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.

క్ర సం.	లోన్ ఖాతా నం.	అబ్లిగర్స్/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	డిమాండ్ నోటీసు మొత్తం మరియు తేది	స్వాధీనతా తేది
1.	9992982, TCHIN045300 0100086305, TCHIN045300 0100271099 & TCHIN045300 0100145640	శ్రీ నకిరికంటి రోహిత్ కుమార్ రుణగ్రహీతగా మరియు శ్రీమతి పివివికెఎన్ దుర్గా (సహ-రుణగ్రహీత'లు)	01-10-2025 నాటికి రూ. 57,70,124/- (యాభై ఏడు లక్షల డెబ్బై వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది. 01-10-2025	16 డిసెంబర్, 2025

సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ : అంశం నం.1:- ఆంధ్రప్రదేశ్‌లోని గొల్లపూడి గ్రామం, గొల్లపూడి గ్రామ పంచాయతీ ప్రాంతము, ఇబ్రహింపట్నం సబ్ రిజిస్ట్రీ వద్ద వుంది. విభజింపబడిన వాటా ఆర్.ఎస్.నం.586/1, సబ్ డివిజన్ ఆర్.ఎస్.నం.586/1బిలో ఉన్న నివాస స్థలం యొక్క మొత్తం విస్తీర్ణత 338.75 చదరపు గజాలు లేదా 283.23 చదరపు మీటర్ల కు గానూ 42 చదరపు గజాల లేదా 35.11 చదరపు మీటర్లు. **సరిహద్దు:** తూర్పు:పంచాయతీ బజార్ 45-0; దక్షిణం: అట్లూరి విజయలక్ష్మి ఆస్తి 67-3; పడమర: ఆషా హాస్పిటల్ ఆస్తి 45-0; ఉత్తరం: చిగురుపాటి మధుసుధన రావు ఆస్తి 68-3; **అంశం నం.2:-** ఫ్లాట్ నం.జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్ "యు ఎమ్ ఆర్ రెసిడెన్సీ" అపార్టుమెంటు, ప్లింత్ ఏరియా 1200 చ.అ.గు.లతో, సాధారణ ప్రాంతము 140 చ.అ.గు.ల కార్ పార్కింగ్ ప్రాంతము, అంశం నం.1, శ్రీమతి. పివివికెఎన్ దుర్గా పేరు మీద వుంది. వైడ్ సెటిల్మెంట్ డీడ్ నం.7105/2017 మరియు సరిహద్దు ఈ విధంగా:-తూర్పు:కామన్ కారిడార్, పార్కింగ్; దక్షిణం: అట్లూరి విజయలక్ష్మి మరియు ఇతర ఆస్తి; పడమర: ఆషా హాస్పిటల్; ఉత్తరం: చిగురుపాటి మధుసుధన రావు ఆస్తి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేది : 20.12.2025 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

Bank of India Relationship beyond banking

బ్యాంక్ ఆఫ్ ఇండియా
కంకిపాడు బ్రాంచి, డోర్ నెం.13-28, గన్నవరం రోడ్డు, కంకిపాడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-521151.

SARFAESI నోటీసు ఉపసంహరణ/వెనక్కి తీసుకోవడం

టు,
1) **శ్రీ జొన్నలగడ్డ మహేష్‌బాబు (ఋణగ్రహీత/తనఖాదారు), తండ్రి: జె.మురళీకృష్ణ (లేటు),** 16-178, కోటిరెడ్డిపేట, పామర్రు మండలం, కృష్ణా జిల్లా-521157.
2) **శ్రీమతి జొన్నలగడ్డ రుక్మిణి నాగ సత్య స్వాతి (సహ-ఋణగ్రహీత/తనఖాదారు), భర్త: జె.మహేష్‌బాబు,** 16-178, కోటిరెడ్డిపేట, పామర్రు మండలం, కృష్ణా జిల్లా-521157.

సర్/మేడమ్,

శ్రీ జొన్నలగడ్డ మహేష్ బాబు గారి గృహ రుణ ఖాతా నం. 569375110000138 కు సంబంధించి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) మరియు 13(4) కింద జారీ చేసిన నోటీసు యొక్క ఉపసంహరణ / వెనక్కి తీసుకోవడం.

మీ అభ్యర్థన మేరకు, బ్యాంకు మీకు మొత్తం **రూ.1,25,00,000/- (అక్షరాలా ఒక కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)** విలువైన వివిధ రుణ సదుపాయాలను మంజూరు చేసినది. మేము మంజూరు చేసిన వివిధ రుణ సదుపాయాల వివరాలను మరియు ఈ నోటీసు తేదీ నాటికి వాటి కింద మీరుఉ చెల్లించాల్సిన బకాయిల వివరాలను ఈ దిగువన పేర్కొనబడినవి:

అకౌంట్ నెంబర్	సదుపాయం యొక్క స్వభావం	మంజూరైన పరిధి	బకాయిసొమ్ము
569375110000138	Housing Loan	రూ. 1,25,00,000/-	రూ.78,36,161.91 + 31-05-2025 తేదీ నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు & వ్యయాలు

2) బ్యాంకు మంజూరు చేసిన పైన పేర్కొన్న రుణ సదుపాయాలకు, ఈ క్రింది ఆస్తులు / సెక్యూరిటీలు హామీగా ఉన్నాయి (బ్యాంకుకు తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు):
ఆస్తి వివరములు: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రార్, గుడివాడ మునిసిపల్ 5వ వార్డు ఏరియా, గుడివాడ, డోర్ నెం.5/18, ఆర్.యస్.నెం.88/2A1A నందు 300 చ॥గ॥లలో **శ్రీ జె.మహేష్‌బాబు & శ్రీమతి జె. రుక్మిణి నాగ సత్య స్వాతి పేరునగల** 150 చ॥గ॥ లేదా 125.41 చ॥మీ॥ల స్థలములో 33.21 చ॥గ॥ల స్థలము రోడ్డు విస్తరణలో మినహాయించగా మిగిలిన నికర స్థలము 116.79 చ॥గ॥లకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** వెండార్ యొక్క మిగిలిన 150 చ॥గ॥ స్థలము; **దక్షిణం:** తూము రామశాస్త్రులు యొక్క ఆస్తి; **పడమర:** మునిసిపల్ బజారు; **ఉత్తరం:** బంటుమిల్లి రోడ్డు.
3) సదరు రుణ సదుపాయాల కింద బ్యాంకుకు మీరు చెల్లించాల్సిన బకాయిలను తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాలకు అనుగుణంగా, మీ ఖాతాను 29.06.2025 నుండి నిరర్థక ఆస్తి గా వర్గీకరించినాము.
4) పైన పేర్కొన్న కారణాల రీత్యా, మేము సెక్షన్ 13(2) కింద తేదీ 30-06-2025 న మరియు సెక్షన్ 13(4) కింద తేదీ 04.10.2025 న రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసులను జారీ చేశాము, కానీ అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. కావున, సదరు 13(2) మరియు 13(4) నోటీసులను వరుసగా 16.07.2025 మరియు 08.10.2025 తేదీలలో ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్, ప్రజాశక్తి వార్తాపత్రికలలో ప్రచురించాము.
5) 13(2) నోటీసు పత్రికా ప్రకటన మరియు 13(4) పత్రికా ప్రకటనలలో ఆస్తి వివరణలో **ఆర్.యస్.నెం.: 88/2A1A కు బదులుగా పొరపాటున ఆర్.యస్.నెం.: 82/2A1A అని పేర్కొనబడినట్లు ఇటీవల మా దృష్టికి వచ్చింది.**

పైన పేర్కొన్న అంశాల దృష్ట్యా, మేము పైన తెలిపిన 13(2) మరియు 13(4) నోటీసులను వెనక్కి తీసుకుంటున్నాము / ఉపసంహరించుకుంటున్నాము. అయితే, బ్యాంకు ప్రారంభించిన SARFAESI చర్య నిలిపివేయబడిందని లేదా రద్దు చేయబడిందని దీని అర్థం కాదు, ఎందుకంటే సెక్యూర్డ్ క్రెడిటర్‌గా బ్యాంకు త్వరలో కొత్త నోటీసును జారీ చేయనుంది.
దిగువ సంతకం చేసిన నేను, బ్యాంకు యొక్క అధీకృత అధికారిగా, ఈ నోటీసును జారీ చేయడానికి మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 కింద అధికారాలను వినియోగించుకోవడానికి తగిన అధికారాలను కలిగి ఉన్నాను.
ఇందులో పేర్కొన్న ఏ విషయాన్నీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని ఉద్యోగుల తరపున, బ్యాంకు ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం చూపగల అంగీకారంగా లేదా ఆమోదంగా పరిగణించబడదు.
బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా పంపబడిన ఈ సమాచారం, దేశంలో అమలులో ఉన్న చట్టాల ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్ హోదాలో బ్యాంకుకు ఉన్న హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా జారీ చేయబడిందని దయచేసి గమనించగలరు.

తేదీ: 11-12-2025, ప్రదేశం: కంకిపాడు సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

రెండవ ప్రపంచ యుద్ధానంతరం పోరాటాల వెల్లువ

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో భారత కార్మికవర్గం పెద్ద ఎత్తున పురోగతి సాధించింది. ఆ యుద్ధంలో ఫాసిస్టు శక్తులు ఓటమి పొందడంతో, కార్మికవర్గం మరింతగా సంఘటితమైంది. వర్గచైతన్యం పొందింది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగించే శక్తిగా ముందుకు వచ్చింది.


1946లో ముంబైలో జరిగిన నావీ సమ్మె

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో దేశంలో పారిశ్రామిక కార్మికుల సంఖ్య 50శాతానికి పైగా పెరిగింది. వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య 1939లో 17,51,137 వుండగా, 1945 నాటికి యీ సంఖ్య 26,42,977కు పెరిగింది. యుద్ధం ముగిసిన తరువాత యాజమాన్యాలు సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవడానికి, వేతనాల్లో కోత పెట్టడానికి ప్రయత్నంచాయి. వీటిని కార్మికలోకం ఎదుర్కోవాల్సివచ్చింది. ఫలితంగా కార్మిక ఆందోళనలు పెద్ద ఎత్తున పెరిగాయి. 1946లో 1629 సమ్మెలు జరిగాయి. బెంగాలు, బీహారు, ఒరిస్సా, పంజాబు, యునైటెడ్ ప్రావిన్సెస్, బొంబాయి, మద్రాసు తదితర రాష్ట్రాల్లోని పారిశ్రామిక కేంద్రాలలోని కార్మికులు సమ్మెలకు దిగారు. మరోవైపు ప్రజలను చీల్చే ఎత్తుగడలకు బ్రిటిష్ పాలకులు పాల్పడ్డారు. వీటిని క్రింది స్థాయిలో ప్రజలు అపూర్వమైన రీతిలో తిప్పికొట్టారు. హిందువులు, ముస్లింలు, అంటరానివారుగా పరిగణింపబడుతున్న ప్రజలు ఏకోన్ముఖంగా పాల్గొన్నారు. ఎర్రజెండాలు చేబూని వేలకొలది కార్మికులు, విద్యార్థులు, మధ్య తరగతి ప్రజలు దేశానికి స్వాతంత్ర్యం కోరుతూ కలకత్తా, బొంబాయి తదితర పారిశ్రామిక కేంద్రాలు, పట్టణాలలో సాగిన బ్రహ్మాండమైన ప్రదర్శనలలో పాల్గొన్నారు.

నావీ సమ్మెకు కార్మికవర్గం మద్దతు ...

సమస్యల పరిష్కారం కోసం రాయల్ ఇండియన్ నావికాదళంలోని సైనికులు తిరుగుబాటు ప్రకటించారు. 1946 ఫిబ్రవరి 18వ తేదీన బొంబాయి నావల్ బేస్‌లో యీ తిరుగుబాటు ప్రారంభమైంది. ఈ తిరుగుబాటుకు కాంగ్రెస్, ముస్లింలీగుల నుండి మద్దతు లభించలేదు. తిరుగుబాటు నాయకులు పదేపదే విజ్ఞప్తులు చేసినా ఆ పార్టీల నేతలు స్పందించలేదు. కానీ, కమూనిస్టు పార్టీ, ముంబాయిలోని ట్రేడ్ యూనియన్లు మద్దతు ప్రకటించారు. ఫిబ్రవరి 22న బొంబాయిలో నావీ సైనికులకు హర్తాళ్ నిర్వహించారు. దీనికి పెద్ద సంఖ్యలో కార్మికులు కదలివచ్చి అండగా నిలిచారు. అలా మద్దతుగా నిలిచిన వారిపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. అయినా, కార్మికులు వెనక్కి తగ్గలేదు. మూడు రోజుల పాటు సాగిన ఈ పోరాటంలో 250 మంది ప్రాణాలు కోల్పోయారు. అయినా, నావికాదళం పోరాటానికి కోల్‌కత్తా, చెన్నై తదితర ప్రాంతాల నుండి మద్దతు లభించింది. అయితే, పురోగమిస్తున్న ప్రజాపోరాటాలకు బూర్జువా వర్గం ఏదో సాకుతో కళ్లెం వేయడం ప్రారంభమై, అనంతర కాలంలోనూ కొనసాగింది. ఈ బలహీనతను బ్రిటిష్‌పాలకులు ఉపయోగించుకున్నారు.

పోస్టల్ సమ్మె

వేతనాల పెంపుతో పాటు, అనేక ఇతర సమస్యల పరిష్కారానికి తంతి, తపాల శాఖ (పోస్టల్) ఉద్యోగులు నిర్వహించిన సమ్మె చరిత్ర సృష్టించింది. 1946 జులై 11వ తేది ఈ సమ్మె ప్రారంభమైంది. అదే సమయంలో ఆలిండియా టెలిగ్రాఫ్ యూనియన్ కూడా యీ దేశవ్యాపిత సమ్మెలో పాల్గొనవలసిందిగా తంతి ఉద్యోగులను (టెలిగ్రాఫిస్టులను) కోరింది. అయితే, తపాల శాఖలోని కొన్ని సంఘాలు సమ్మెకు దూరంగా ఉన్నాయి. దీనిని అవకాశంగా తీసుకుని ప్రభుత్వం బెదిరింపులకు దిగింది. సమ్మెను వ్యతిరేకించిన సంఘాలలోని సభ్యులు ఆ సంఘాలకు రాజీనామా ఇచ్చి పోరాటంలో భాగమయ్యారు. దీంతో దేశ వ్యాప్తంగా సమ్మె విస్తరించింది. కార్మికవర్గంతోపాటు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న ప్రజానీకం ఈ సమ్మెకు , అండగా నిలిచింది. తపాల ఉద్యోగులకు మద్దతుగా ముంబాయిలోని కార్మికులు జులై 22వ తేదిన సమ్మె చేశారు. దేశ వ్యాప్తంగా సంఘీభావ పోరాటాలు జరిగాయి. జులై29వ తేది కోల్‌కత్తాలో భారీ బహిరంగ సభ జరిగింది. దేశంలోని శ్రామికవర్గం మొత్తం ఈ సమ్మెకు అండగా నిలిచినప్పటికీ భారత జాతీయ కాంగ్రెస్ మాత్రం మద్దతు ప్రకటించలేదు. పైగా నీరుగార్చడానికి ప్రయత్నించింది. చివరకు పోస్టల్ ఉద్యోగుల 16 డిమాండ్లలో పన్నెండింటిని ప్రభుత్వం అంగీకరించింది. ఒక పోరాటం విజయవంతంగా సాగాలంటే, దేశంలోని యావత్ కార్మిక వర్గం ఒక్కటిగా నిలవాలన్న పాఠాన్ని ఈ సమ్మె కష్టజీవులకు నేర్పింది.

చరిత్ర సృష్టించిన పున్నప్ర..వాయలార్ పోరాటం

కేరళలో ట్రావెన్ కోర్ దివాన్ సి.పి రామస్వామి అయ్యర్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, కనీస వేతనాల సాధనకు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో జరిగిన పోరాటం చరిత్ర సృష్టించింది. పున్నప్ర వాయలార్ పోరాటంగా ప్రసిద్ధి చెందిన ఈ పోరాటంలో కాయిర్ ఫ్యాక్టరీ కార్మికులు, మత్స్యకారులు, గ్రామీణ ప్రాంతాల్లో నావలు, ఆవిరితో నడిచే నావల మీద పనిచేసే కార్మికులు, ఆయిల్‌మిల్ కార్మికులు, చెట్లు ఎగబాకే పనులు చేసేవారు వంటి అన్ని తరగతుల శ్రమజీవులు భాగస్వాములయ్యారు. 1946 అక్టోబర్ 22 న జరిగిన ప్రదర్శన పై పోలీసులు కాల్పులు జరిపారు. అనంతరం జరిగిన పరిణామాల్లో వందలాది మంది చనిపోయారు. వేలాది మంది గాయపడ్డారు. ఈ సంఘటన కేరళ ప్రజాస్వామ్య, కార్మికవర్గ పోరాటాల్లో మైలురాయిగా నిలిచింది.

ఐఎన్‌టియుసి ఏర్పాటు

అయితే, పెరుగుతున్న సమ్మెలు, ప్రజా పోరాటాలు, స్వాతంత్రం కోసం జరుగుతున్న జాతీయ పోరాటంలో కార్మికవర్గం పాత్ర పెరుగుతుండటం కాంగ్రెస్ నాయకత్వానికి నచ్చలేదు. సమ్మెలు మానుకొనవలసిందిగా కార్మికులకు సలహాలివ్వడం ప్రారంభించారు. రాజీ, వర్గ సామరస్య సిద్ధాంతాలను ప్రచారం చేశారు. 1947 మే నెల 3,4 తేదీలలో ఢిల్లీలో కాంగ్రెస్ మజ్దూర్ సేవక్ సంఘ్ సమావేశాన్ని నిర్వహించారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి)ని ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

CITU
18th ALL INDIA CONFERENCE
2025 DEC 31 - 2026 JAN 4, VISAKHAPATNAM

లేబర్‌కోడ్‌లు
అసత్య ప్రచారాలు ...వాస్తవాలు

ప్రచారం	వాస్తవం
లబ్ధిదారుల అందరితోటి విస్తృతంగా చర్చించాం	• కేంద్ర కార్మిక సంఘాలు ఏకగ్రీవంగా కోడ్‌లను వ్యతిరేకించాయి. • ప్రతిపక్షాల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా పార్లమెంట్‌లో ఆమోదించారు • కోడ్‌లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగిన నాలుగు సమ్మెల్లో కోట్లాదిమంది పాల్గొన్నారు.

కార్మికోద్యమ యోధులు
అయితా రాములు



పశ్చిమ గోదావరి జిల్లా కొణితవాడలో జన్మించిన అయితా రాములు కుటుంబంతో సహా విజయవాడకు తరలివచ్చారు. విజయవాడలో కార్మిక సంఘాల అభివృద్ధికి కృషి చేశారు. 1974లో రైల్వే సమ్మెలో చురుకుగా పాల్గొన్నారు. అధిక ధరలకు వ్యతిరేకంగా 1967లో నిరాహార దీక్షలు చేశారు. కిలో బియ్యం రూపాయికే ఇవ్వాలన్న పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. 1970 నుండి 1980 వరకు సిఐటియు రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికయ్యారు. విజయవాడ నగరపాలక సంస్థలో 1981-86 మధ్య డిప్యూటీ మేయర్‌గా, మేయర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

నెల్లిమర్ల కార్మికోద్యమం

తొలినాళ్లలో రాష్ట్రంలో కార్మికోద్యమం (1936-42)

ఐక్య కార్మికోద్యమ ఆవశ్యకతకు రాష్ట్రంలోని నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికులు సాధించిన విజయం ఒక నిదర్శనం. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం నాటికే నెల్లిమర్ల జూట్ వర్కర్స్ యూనియన్ ప్రారంభమై కార్మికులలలో బలంగా పనిచేస్తోంది. దాదాపుగా కార్మికులందరూ యూనియన్‌లో సభ్యులుగా ఉన్నారు. ఈ బలంతోనే ఉద్యోగులను తొలగింపుకోసం జరిగిన కుట్రను యూనియన్ ఎదుర్కొంది. సమ్మె చేయాలని నిర్ణయించింది. దీంతో సమ్మె ప్రారంభం కాకుండానే యూనియన్ లేవనెత్తిన అన్ని డిమాండ్లను యాజమాన్యం అంగీకరించింది. ఉద్యోగులను తొలగించడానికి బదులుగా అప్పటికే రిట్రెంచి చేసి ఉన్న కార్మికులను సైతం ఉద్యోగాల్లోకి తీసుకుంది. సమ్మె ప్రారంభానికి ముందే దక్కిన ఈ విజయం రాష్ట్ర కార్మికోద్యమానికి ఎంతగానో స్ఫూర్తినిచ్చింది. 1932లో నెల్లిమర్లలో జూట్ కార్మిక సంఘం ఏర్పడింది. అప్పట్లో 500 మంది సభ్యులుండేవారు. 1936 ప్రారంభానికి వీరి సంఖ్య 1000కి చేరింది. మరోవైపు జూట్ మిల్లు యజమానులు కూడా దేశ వ్యాప్తంగా బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వివిధ కారణాలు చెబుతూ దేశ వ్యాప్తంగా 9,700 మగ్గాలను తీసివేయాలని నిర్ణయించుకున్నారు. అదే జరిగితే దేశంలోని వివిధ ప్రాంతాల్లో 40 వేల మంది జూట్ మిల్లు కార్మికులు ఉద్యోగాలు కోల్పోతారు. బెంగాల్‌లో కార్మికోద్యమం బలంగా ఉండటంతో అక్కడ మగ్గాలను తీసివేయాలన్న నిర్ణయాన్ని యజమానులు అమలు చేయలేదు. వారికి పని గంటలు తగ్గించడానికి యజమానులు సిద్ధమయ్యారు (పనిగంటలు తగ్గిన మేరకు జీతాలు తగ్గుతాయి). ఈ విషయం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.


అదే సమయంలో నెల్లిమర్ల జూట్‌మిల్లులోనూ 200 మంది కార్మికులను తొలగించడానికి యాజమాన్యం సిద్ధమైంది. ఈ విషయం తెలియడంతో 1939 ఆగస్టు 10వ తేదిన జూట్ మిల్లు కార్మిక సంఘ మహాసభ జరిగింది. ఆ సభలో అన్ని విషయలు చర్చించారు. కార్మికులను పనుల నుండి తొలగించరాదన్న నినాదంతో ప్రచార కార్యక్రమం నిర్వహించాలని, యాజమాన్యం స్పందించకపోతే ఆందోళనలను మరింతగా విస్తరించాలని కార్మిక సంఘం నిర్ణయించింది. కార్మికుల ఐక్యతను గుర్తించిన యాజమాన్యం దిగివచ్చింది. కార్మిక సంఘంతో చర్చించింది. ఒక ఒప్పందానికి వచ్చింది. ఆ ఒప్పందం ప్రకారం మిల్లులో పనిచేసే ఏ కార్మికున్ని తొలగించకూడదు. మగ్గాల డిపార్ట్‌మెంట్‌తో సహా ఏ ఇతర డిపార్ట్‌మెంట్లలోనూ పని గంటలు తగ్గించడం కానీ, జీతం తగ్గించడం కానీ చేయకూడదు. గతంలో రిట్రెంచ్ చేసిన 300 మందిని తిరిగి పనుల్లోకి తీసుకోవాలి. కార్మికులు ఎక్కువ ఉత్పత్తి చేయడానికి అవసరమైన ఏర్పాట్లను యాజమాన్యం చేయాలి. ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టకుండానే కార్మికులు సాధించిన ఈ విజయం రాష్ట్రంలో చర్చనీయాంశమైంది.


జూట్ మిల్లు లో విధుల్లో ఉన్నకార్మికుడు (ఫైల్)

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

ఒకే కులం

మేమంతా కార్మికులం
మాదంతా ఒకే కులం
దేశ ప్రగతికి, సౌభాగ్యానికి
మేమేగా కారకులం
యాంత్రిక శక్తి, విద్యుత్ శక్తులకు
మా శక్తే మూలాధారం
కడుపు కాలినా, కష్టమొచ్చినా
మా చేతులు ఆగవు ఒక్క క్షణం



కుట్రలు

భద్రత లేని
బతుకులు మావి
హక్కులు హరించు
కుట్రలు మీవి
కాలుష్యాలకు బలిగా మేము
కాలుకదపని ఘనులు మీరు




వారణాసిలో 'అఖండ 2' చిత్రయూనిట్ సందడి

'అఖండ 2 : తాండవం' చిత్ర యూనిట్ శుక్రవారంనాడు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో పర్యటించింది. కాశీలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసింది. నందమూరి బాలకృష్ణతోపాటుగా దర్శకుడు బోయపాటి శ్రీనివాస్, నిర్మాతలు రామ్ ఆచంట, గోపి ఆచంటతోపాటుగా చిత్ర యూనిట్ ప్రతినిధులు ఈ పర్యటనలో ఉన్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి ఈ సినిమాను నిర్మించిన విషయం తెలిసిందే. ఎస్ఎస్ థమన్ సంగీతం, సంయుక్త మీనన్, హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించారు. చిత్ర యూనిట్ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న అభిమానులు బాలకృష్ణను కలుసుకుని ఆయనతో సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అఖండ 2 సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.

'సిగ్మా' షూటింగ్ పూర్తిచేశారు



తమిళ నటుడు విజయ్ కొడుకు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న 'సిగ్మా' చిత్రం షూటింగ్ పూర్తయ్యింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ వీడియోని విడుదలచేసింది. సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్ర టీజర్ డిసెంబర్ 23న విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.




'భర్త మహాశయులకు విజ్ఞప్తి' టీజర్ విడుదల

రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. దర్శకుడు కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోతోన్న ఈ సినిమా నుండి శుక్రవారం టీజర్ విడుదలైంది. ఈ సినిమాలో డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వచ్చే సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది.

పోస్టు ప్రొడక్షన్‌లో సెకండ్ ఇన్నింగ్స్

ఉదయ్‌భాస్కర్, నక్షత్ర ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'సెకండ్ ఇన్నింగ్స్' చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఎడిటింగ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సౌండ్ డిజైన్ పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయ్యాక విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.





ధర్మేంద్ర చివరి చిత్రం 'ఇక్కీస్' ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర నటించిన ఆఖరి చిత్రం 'ఇక్కీస్' ట్రైలర్ తాజాగా విడుదలైంది. చిన్న వయసులోనే దేశ అత్యున్నత సైనిక పురస్కారం పరమవీర చక్రను అందుకున్న సెకండ్ లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ బయోపిక్‌లో అరుణ్ ఖేతర్‌పాల్ పాత్రలో అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నంద నటిస్తున్నారు.

ధర్మేంద్ర, పాతల్ లోక్ నటుడు జైదీప్ అహ్లావత్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీరామ్ రాఘవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం మొదట డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అవతార్, ధురంధర్ చిత్రాల వలన వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జనవరి 1 అని చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలర్‌ను విడుదల చేసింది.


చిత్రీకరణలో '7/జి బృందావన కాలనీ 2'



దక్షిణ భాషా చిత్రాల్లో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిన వాటిలో '7/జి బృందావన కాలనీ' చిత్రం ఒకటి. ఈ సినిమా విడుదలై రెండు దశాబ్దాలవుతున్నా, ఇప్పటికీ ఎందరికో అభిమాన చిత్రంగా ఉంది. ఈ సినిమాకు సీక్వెల్‌గా పార్ట్ 2 తెరకెక్కుతోంది. శ్రీ సూర్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సీక్వెల్ చిత్రీకరణ తుది దశకు చేరుకుందని నూతన సంవత్సరం సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. హత్తుకునే భావోద్వేగాలతో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించేలా అద్భుతంగా ఈ సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నట్లుగా పేర్కొంది. మొదటి భాగంలో ప్రేక్షకుల మనసు గెలిచిన రవికృష్ణ, మరోసారి తనదైన శైలిలో మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. ఆయన సరసన అనశ్వర రాజన్ నటిస్తున్నారు. జయరామ్, సుమన్ శెట్టి, సుధ వంటి నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా రెండో భాగానికి సంగీతాన్ని అందిస్తున్నారు. రామ్‌జీ సినిమాటోగ్రాఫర్. సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తున్నారు.

తిలక్ వర్మ, పాండ్యా విధ్వంసం

- చివరి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 30 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- టి20 సిరీస్ టీమిండియా కైవసం



టి20 సిరీస్ ట్రోఫీతో టీమిండియా ఆటగాళ్లు

అహ్మదాబాద్: దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదు టి20ల సిరీస్‌ను టీమిండియా 3-1తో చేజిక్కించుకుంది. శుక్రవారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదో, చివరి టి20లో భారతజట్టు 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 231 పరుగుల భారీ స్కోరు చేసింది. హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ(73), ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా (63) మెరుపు అర్ధ శతకాలతో జట్టుకు భారీ స్కోరు అందించారు. ఛేదనలో దక్షిణాఫ్రికా తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టానికి 118 పరుగులు చేసి గెలుపుపై ఆశలు రేపినా.. ఆ తర్వాత భారత బౌలర్లు వరుణ్ చక్రవర్తి(4/53), బుమ్రా(2/17) కట్టడిగా బౌలింగ్ చేసి సఫారీ జట్టు ఆశలపై నీళ్లు చల్లారు. దీంతో నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి దక్షిణాఫ్రికా జట్టు 8వికెట్లు కోల్పోయి 201 పరుగులే చేయగల్గింది.

టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టుకు ఓపెనర్లు అభిషేక్ శర్మ (34), సంజూ శాంసన్(37) అదిరే ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 5.4 ఓవర్లలోనే 63 పరుగులు జోడించారు. టాపార్డర్‌లో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్(5) విఫలమైనా.. హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యత తీసుకున్నాడు. మొదట ఆచితూచి ఆడినా, ఆ తర్వాత తన క్లాస్ బ్యాటింగ్‌తో అలరించాడు. కేవలం 42 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 73 పరుగులు చేశాడు. ఆ తర్వాత హార్దిక్ తనదైన శైలిలో విధ్వంసకర బ్యాటింగ్ ప్రదర్శించాడు. కేవలం 25 బంతుల్లో 5 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో 63 పరుగులు సాధించి సఫారీ బౌలర్లను హడలెత్తించాడు. వీరిద్దరి మధ్య నాలుగో వికెట్‌కు కేవలం 44 బంతుల్లోనే 105 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. ఈ క్రమంలో హార్దిక్ కేవలం 16బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తిచేసి ఈ సిరీస్‌లో వేగంగా అర్ధసెంచరీ కొట్టిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. చివర్లో శివమ్ దూబే (10నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 230 పరుగుల మార్కును దాటింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బాచ్ రెండు వికెట్లు తీసినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. బార్ట్‌మన్, లిగ్డే చెరో వికెట్ పడగొట్టారు.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా)...
ఇండియా ఇన్నింగ్స్: 231/5(20 ఓవర్లలో)
తిలక్ వర్మ 71, హార్దిక్ 63; బోచ్ 2/44
దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ : 201/8
డికాక్ 65, బ్రెవీస్ 31,
వరుణ్ చక్రవర్తి 4/53, బుమ్రా 2/17

ఫైనల్‌కు భారత్, పాకిస్తాన్

సెమీస్‌లో శ్రీలంకపై 8 వికెట్ల తేడాతో గెలుపు
అండర్-19 ఆసియాకప్ వన్డే టోర్నీ

దుబాయ్: అండర్-19 ఆసియాకప్ క్రికెట్ టోర్నీ ఫైనల్‌కు భారతజట్టు ప్రవేశించింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో భారత యువ జట్టు 8వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. శ్రీలంక అండర్-19 జట్టు నిర్దేశించిన 139 పరుగుల లక్ష్యాన్ని భారతజట్టు కేవలం 18 ఓవర్లలో 2వికెట్లు మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. మైదానంలో తడి కారణంగా 20ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను భారత బౌలర్లు కట్టడి చేశారు. విహాన్ మల్హోత్రా(4/45), ఆరోన్ జార్జి(4/29)కి తోడు వైభవ్ సూర్యవంశీ(2/9) బౌలింగ్‌లో మెరిసారు. లంక జట్టులో హీనతీగల(42), కెప్టెన్ దిన్సారా(32), సేనేవిరత్న(30) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారతజట్టు 25పరుగులకే ఓపెనర్లు ఇద్దరి వికెట్లను కోల్పోయింది. కెప్టెన్ ఆయుష్ మాత్రమే(7), వైభవ్ సూర్యవంశీ(9) స్వల్ప స్కోర్లకే పెవీలియన్‌కు చేరారు. ఆ తర్వాత ఆరోన్ జార్జి(58; 49బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్), విహాన్ మల్హోత్రా(61నాటౌట్; 45బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సర్లు) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. శ్రీలంక బౌలర్ నిమ్సారాకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆరోన్ జార్జి, విహాన్ మల్హోత్రాకు దక్కింది.



పాకిస్తాన్ సునాయాసంగా..

రెండో సెమీఫైనల్లో పాకిస్తాన్ అండర్-19 జట్టు సునాయాసంగా బంగ్లాదేశ్ అండర్-19 జట్టుపై విజయం సాధించింది. ఈ మ్యాచ్ కూడా మైదానంలో తడి కారణంగా 27ఓవర్లకు కుదించగా.. బంగ్లాదేశ్ నిర్దేశించిన 122 పరుగుల లక్ష్యాన్ని పాకిస్తాన్ 16.3ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి సాధించింది. పాకిస్తాన్ ఓపెనర్ సమీర్ నిన్హాస్(69నాటౌట్) అర్ధసెంచరీకి తోడు ఉస్మాన్ ఖాన్(27) బ్యాటింగ్‌లో రాణించారు. అంతకుముందు బంగ్లాదేశ్ బ్యాటర్లను పాకిస్తాన్ బౌలర్లు కట్టడి చేశారు. అబ్దుల్ సుభాన్(4/20), హుజైఫా(2/10) కట్టడి చేశారు. దీంతో బంగ్లా జట్టు 26.3ఓవర్లలో 121 పరుగులకే ఆలౌటైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అబ్దుల్ సుభాన్‌కు దక్కింది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత్, పాకిస్తాన్ జట్లు టైటిల్‌కై తలపడనున్నాయి.



సెమీస్‌కు సాత్విక్-చిరాగ్

- నిర్ణయాత్మక మ్యాచ్‌లో 2వ ర్యాంకర్స్‌పై గెలుపు
- బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్

హాంగ్జౌ: బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జంట అదరగొడుతున్నారు. గ్రూప్-బి లీగ్ మ్యాచ్‌లో వరుసగా మూడో మ్యాచ్‌లోనూ గెలిచి టాప్‌లో నిలిచి సెమీస్ బెర్త్ ఖాయం చేసుకున్నారు. శుక్రవారం జరిగిన మూడో, చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత జంట ఏకంగా 2వ ర్యాంకర్, మలేషియాకు చెందిన ఆరోన్ ఛియా, షో వుయ్-ఇక్‌లపై పోరాడి విజయం సాధించారు. తొలి సెట్‌ను చేజార్చుకున్నా.. ఏమాత్రం వెనుకంజ వేయకుండా మిగిలిన రెండు గేమ్‌లను గెలిచి సెమీస్‌కు చేరారు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ శెట్టి 17-21, 21-18, 21-15తో మలేషియా జంటపై విజయం సాధించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68